VISALAANDHRA Phone No [illegible] ఉ పి యం ★ ★ Regd No. 203

విశాలాంధ్ర
చందావివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44_00	రు. 58_00
6 నెలలకు	22_00	29_00
3 నెలలకు	11_25	14_50
నెలకు	3_75	5_00

దిన పత్రిక 12 పై; ఆదివారం సంచిక 15 పై.

విశాలాంధ్ర

703749

సంపుటి 20 సంచిక 187

15-10-1970 గురువారం విజయవాడ

6 పేజీలు 12 పై.

మీ కంఠ రక్షణకు, అందానికి
కమల్ కాటుక
వాడండి
అన్నిచోట్ల లభించును
పెద్ద సిటీలలో ఏజెంట్లు కావలెను.
తయారుచేయువారు : కమల్ ప్రాడక్ట్స్ బొంబాయి-64 (వెస్ట్)

1971 ఆఖరుకు సాగుకు లాయకైన ప్రభుత్వ బంజర్ల పంపిణీ

రాష్ట్రప్రభుత్వాలకు ఎ. ఐ. సి. సి పిలుపు: రాజకీయ, ఆర్థిక తీర్మానం ఆమోదం

రాజేంద్రనగర్, అక్టోబర్ 14

సాగుకు లాయకైన ప్రభుత్వ బంజరు భూములన్నింటినీ 1971 చివరకు భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ, ఎ. ఐ. సి. సి. సమావేశం నేడు రాజకీయ ఆర్థిక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ మేరకు కేంద్ర మంత్రి శ్రీ చావన్ ప్రవేశపెట్టిన సవరణను సభ ఆమోదించింది. దాదాపు 10 గంటల సేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఈ సవరణను శ్రీ చావన్ ప్రతిపాదించారు.

చర్చ సందర్భంగా 125 సవరణలను సభ్యులు ప్రతిపాదించారు. శ్రీ చావన్ సమాధానం తరువాత, ఒక సవరణ మినహా మిగతా సవరణ లన్నింటినీ ఉపసంహరించారు. ఆదాయంపై పరిమితి ఖచ్చితంగా విధించాలని కోరుతూ రాజస్థాన్‌కు చెందిన శ్రీ దుర్గాశంకర్ ప్రవేశపెట్టిన సవరణ త్రోసివేయబడిందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటించారు.

కాంగ్రెసు నాయకుల మిగులు భూములు పంచాలి

రాజేంద్రనగర్, అక్టోబరు 14

కాంగ్రెస్ మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, పార్టీ సభ్యులు తమ మిగులు భూములను స్వచ్ఛందంగా వదిలి వేయటంద్వారా, యితరులకు మార్గదర్శకం కావాలని యంగ్‌టర్క్‌ల నాయకుడు శ్రీ మోహన్ ధారియా డిమాండ్ చేశారు.

ఎ. ఐ. సి. సి. సభలో నిన్న ప్రవేశపెట్టిన రాజకీయ ఆర్థికతీర్మానంపై ఈరోజు తిరిగిప్రారంభమయిన చర్చలో పాల్గొంటూ పట్టణ ఆస్తులపై పరిమితి వెంటనే నిర్ణయించాలని శ్రీ ధారియా సూచించారు. రాజ్యాంగ ప్రకారం ఆస్తిహక్కు ప్రాథమిక హక్కుగా గాక, పరిమితికి లోబడి వున్న ఆస్తిని మాత్రమే ప్రాథమిక హక్కుగా చూడాలని అన్నారు. పరిమితి విధించిన దానికన్నా ఎక్కువగావున్న ఆస్తిని ప్రాథమికహక్కుగా చూడరాదని, యిందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించాలని అన్నారు.

కాంగ్రెసు పార్టీ ఆమోదించిన కొన్ని తీర్మానాలను అమలు జరిపేందుకు ప్రభుత్వం గత సంవత్సరంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకున్నదని అన్నారు. ఇందుకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రాంను ఆయన అభినందించారు.

ప్రధాన మంత్రి ఆదాయంకన్నా ఎవరి ఆదాయం ఎక్కువగా వుండరాదని ఎందుకు నిర్ణయించలేక పోతున్నారని ప్రశ్నించారు. నెలసరి ఆదాయం 2500 రూపాయలకు మించిన పార్టీ సభ్యులు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, తమ సంపదను పార్టీకి ఇచ్చివేసే విధంగా ప్రకటించి, ఆదర్శాన్ని సృష్టించాలని శ్రీ ధారియా పేర్కొన్నారు.

భూ ఉత్పాదక శక్తిపై ఆధారపడి భూగరిష్ట పరిమితిని శాస్త్రీయంగా నిర్ణయించాలని అన్నారు. పరిమితి విధింపు, సభ్యుల ప్రాతిపదికపైగాక కుటుంబ ప్రాతిపదికపై వుండాలని అన్నారు. 2000 ఎకరాల భూమి వున్న మంత్రులు, పార్లమెంటు సభ్యులు వున్నారని, వారు వెంటనే తమ మిగులు భూములను స్వాధీనం చేయాలని శ్రీ ధారియా డిమాండ్ చేశారు. భూగరిష్ట పరిమితి విధించేటప్పుడు పట్టణ ఆస్తులపై పరిమితి విధింపును మరిచి పోరాదని అన్నారు.

ప్రగతిశీల శక్తుల ఐక్యత

సోషలిజం సాధించేందుకు అన్ని ప్రగతిశీల శక్తుల ఐక్యం కావాలని శ్రీ ధారియా కోరారు.

కార్యకర్తలపార్టీగా కాంగ్రెసును నిర్మించాలని, ఆవిధంగా చేయకపోతే, పార్టీ ఏ సిద్ధాంతంనైనా అది వ్యర్థమంగా అమలు పరచజాలదని అన్నారు.

కేరళలోని ముస్లింలీగ్ మతతత్వ సంస్థ కాదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి

(మిగతా 2 వ పేజీలో)

కొందరు బకాయిల వసూళ్ళు నిలుపు చేస్తూ ఆర్డినెన్సు

కేరళ ప్రభుత్వంచే త్వరలో జారీ

తిరువనంతపురం, అక్టోబరు 14

కౌలుదార్ల నుండి కౌలు బకాయిల వసూళ్ళను, వసూళ్ళకు సంబంధించిన అప్పీళ్ళతో సహా అన్నిచట్టబద్ధమైన చర్యలను నిలుపుదల చేస్తూ కేరళ ప్రభుత్వం త్వరలో ఒక ఆర్డినెన్సును జారీ చేయనున్నది.

మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నేడిక్కడ పైవిషయాన్ని తెలియజేశారు.

రాష్ట్ర భూసంస్కరణల చట్టంలోని 73 వ సెక్షనును రాష్ట్ర హైకోర్టు కొట్టివేసిన దృష్ట్యా ఈ చర్య అవసరమైందని శ్రీ అచ్యుతమీనన్ వివరించారు.

హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీమ్ కోర్టులో అప్పీలు చేయటానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నదని, అయితే ఈ మధ్య కాలంలో కౌలుదార్ల ప్రయోజనాలను కాపాడటానికి ఈ చర్య అవసరమని భావించామని చెప్పారు.

హైకోర్టు తీర్పు దృష్ట్యా, కౌలు వసూళ్ళకు సంబంధించి కొంతమంది కోర్టులో దావాలువేసినట్లు ప్రభుత్వానికి తెలిసిందని అన్నారు.

ఆర్డినెన్సును జారీచేయటానికి రాష్ట్రపతి అనుమతి అవసరమని, అందుచేత రాష్ట్రపతి అనుమతిని పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారి ఢిల్లీ వెళ్ళారని చెప్పారు.

వచ్చే శాసనసభా సమావేశంలో ఆర్డినెన్సులకు సంబంధించిన బిల్లులు ప్రవేశపెట్టటంద్వారా, ప్రస్తుతం అమలులోవున్న ఆర్డినెన్సులను తొలగించాలనికూడా మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు.

కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సాధారణ అమ్మకం పన్నుచట్టం, అత్యవసర వస్తువులకు సంబంధించిన ఆర్డినెన్సులు ప్రస్తుతం అమలులో వున్నాయి.

తిరువనంతపురం పట్టణానికి మంచి నీటిని సరఫరా చేసే కార్యక్రమాన్ని కార్పొరేషనకు అప్పజెప్పటానికి మంత్రివర్గం సూత్రప్రాయంగా అంగీకరించిందని ముఖ్యమంత్రి తెలియజేశారు. అయితే నీళ్ళ పంపిణీ పరిస్థితులకు సంబంధించిన కొన్ని అంశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.

నవంబరు 1 వ తేదీ ప్రజా సహకార దినం

కాంగ్రెసు తీర్మానం

రాజేంద్రనగర్, అక్టోబరు 14

నవంబరు 1 వ తేదీని ప్రజా సహకార దినంగా పాటించాలని ఎ. ఐ. సి. సి. లో అధికార తీర్మానం సూచించింది.

ఈ రోజు విడుదలయిన తీర్మానం, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు పార్టీ సహకారం యిచ్చి, ప్రజలశక్తిని సామర్థ్యాల్ని నిర్మాణాత్మక కృషిలోకి మళ్ళించాలని పేర్కొంది. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని కూడా పేర్కొంది.

తీర్మానం పూర్తిపాఠం యిలా వుంది:

విధానాలను, కార్యక్రమాల్ని అమలుచేయవలసిన బాధ్యత ప్రభుత్వం ఒక్కదానిమీదనే లేదు, యిందులో కాంగ్రెసు సంస్థ కూడా ప్రముఖపాత్ర వహించాల్సిన అవసరం వుంది.

బొంబాయి కార్యక్రమాల్ని గురించి ప్రజలలో ప్రచారం చేయాలి. ప్రభుత్వం వాటిని అమలుచేసే విషయంకూడా ప్రజలకు తెలియ చెప్పాలి. ప్రభుత్వ సంస్కరణలకు ఆటంకం కలిగిస్తున్న అభ్యుదయ విరోధక శక్తుల విషయం ప్రజలకు తెలియ చెప్పాలి. నవంబరు 1 వ తేదీని ప్రజా సహకార దినంగా పాటించాలి.

పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మతతత్వ ధోరణులను అరికట్టేందుకు ప్రయత్నించాలి.

కాంగ్రెసు కార్యకర్తలు నిరుద్యోగవిద్యావంతులతో సంబంధాలు పెట్టుకొని, ప్రభుత్వ పథకాలు వారికి ఉపకరించేటట్లు చూడాలి. ప్రజల్లో వున్న అసంతృప్తిని సక్రమ మార్గానికి మళ్ళించి, నిర్మాణాత్మకకృషిలో ప్రవేశపెట్టాలి.

యు.పి. గవర్నర్ త్రిపాఠీ చర్చలు

లక్నో, అక్టోబరు 14

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కమలాపతి త్రిపాఠి నేడు రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకొన్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ బహుగుణ కూడా గవర్నర్‌ను కలుసుకున్నారు.

వీరిద్దరూ గవర్నరుతో 45 నిమిషాలసేపు చర్చించారు.

యు. పి. శాసనసభలో ఎక్కువ మంది సభ్యులు తమను బలపరుస్తున్నారని వీరు గవర్నర్‌కు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

శాసనసభలో కాంగ్రెస్‌కు మెజారిటీ సభ్యుల మద్దతు వున్నదని గవర్నర్‌కు తాము హామీయిచ్చామని శ్రీ బహుగుణ విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

నిర్దిష్టమైన కార్యక్రమం, విధానాలు, నిబంధనావళి గల పార్టీలకు తప్పితే, ఏ పార్టీని పిలిచినా ఆ పార్టీని ఆహ్వానించరాదని రాజ్యాంగం, పార్లమెంటరీ సాంప్రదాయాలు నిర్దేశిస్తాయని గవర్నర్‌కు తెలియచేశామని అన్నారు. ఈ దృష్ట్యా చూచినట్లయితే సుస్థిరప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగల స్థితిలో కాంగ్రెసుపార్టీ ఒక్కటే మాత్రమే కలదని గవర్నర్‌కు తెలియజేశామని అన్నారు.

యస్. వి. డి. కి మెజారిటీ కలదన్న విషయంపై గవర్నర్ సంతృప్తి చెందారని యస్. వి. డి. ప్రతినిధి చేసిన ప్రకటనపై గవర్నర్ ఆశ్చర్యాన్ని వెల్లడించారని వారు తెలియచేశారు.

కాంగ్రెస్‌ను బలపరచే సభ్యుల జాబితాను గురించి గాని, కాంగ్రెస్‌బలాన్ని గురించి గాని గవర్నర్ వివరాలు అడిగారా అని విలేకరులు ప్రశ్నించగా ప్రభుత్వాన్నిఏర్పాటు చేయటానికి అవసరమగు మద్దతు తమకు గలదని గవర్నర్‌కు తెలియజేశామని చెప్పారు.

221 మంది సభ్యుల మద్దతు తమకుగలదని గవర్నర్‌కు తెలియజేశామన్నారు.

సభ్యుల భద్రతా ప్రయోజనాల దృష్ట్యా వారి పేర్లను వెల్లడించలేమని అన్నారు.

శాసనసభలో ఏకైక పెద్దపార్టీగా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి కాంగ్రెసును ఆహ్వానించవలసిందిగా గవర్నర్‌ను కోరామని చెప్పారు.

యస్. వి.డి కి నిబంధనావళిగాని, కార్యక్రమానికి సంబంధించిన నిబంధనలుగాని లేవని గవర్నర్‌కు తెలియజేశామన్నారు.

ప్రధాని చర్చలు

రాజేంద్రనగర్, అక్టోబరు 14

ఉత్తర ప్రదేశ్ తాజా రాజకీయ పరిస్థితిపై ప్రధాని శ్రీమతి గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాజీ కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవీయా నేడిక్కడ చర్చలు జరిపారు.

యు. పి. పరిస్థితిపై ప్రధాని దూత ఇచ్చిన నివేదికను వీరు చర్చించారు. యు. పి. లో ప్రస్తుత రాజకీయ పరిస్థితి అధికార కాంగ్రెస్‌కు అనుకూలంగా వున్నట్లు ప్రధాని దూత సమర్పించిన నివేదికలో వున్నట్లు తెలుస్తున్నది.

దరోగరాయ్ తొలగింపుకై డిమాండ్

ప్రధానికి కాంగ్రెస్ శాసన సభ్యుల విజ్ఞప్తి

రాజేంద్రనగర్, అక్టోబరు 14

బీహార్‌లోని కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకత్వాన్ని మార్చవలసిందిగా బీహార్‌కు చెందిన కాంగ్రెసు శాసనసభ్యుల ప్రతినిధివర్గం ఒకటి, నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి విజ్ఞప్తిచేసింది.

ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శాసన సభ్యుడు [illegible] పత్రికల వారితో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ముఖ్య మంత్రి దరోగప్రసాద్ రాయ్ తనకు తానై దిగిపోవటంగానీ, లేదా అతనిపై విశ్వాసం వుందో లేదో తెలుసుకొనడానికి శాసనసభాపార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయటంగానీ జరగాలని తాము డిమాండ్ చేశామని చెప్పారు.

ముఖ్యమంత్రి తమ సూచనలను పాటించకపోతే [illegible] మార్గం అవలంబించవలసి వుంటుందని ప్రధానికి స్పష్టంచేశామని ఆయన అన్నారు.

పి. టి. ఐ. విలేకరి యింకా యిలా

(మిగతా 2 వ పేజీలో)

శాసనసభల రికార్డుల పరిశీలన

—రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 14

రాష్ట్ర శాసనసభలు, కేంద్రంలో పార్లమెంటు కార్యక్రమాల రికార్డులను పరిశీలించి, దేశంలో పేదరికంతో బాధపడుతున్న అత్యధిక జనాభాకోసం ఈ సమావేశాలలో ఏంజరుగుతున్నదోచూడాల్సిఉందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ అన్నారు.

రాజ్యాంగ, పార్లమెంటరీ అధ్యయనాల సంస్థ ప్రచురించిన పార్లమెంటరీ రాజ్యాంగ ప్రచురణలను ఆవిష్కరిస్తూ శ్రీ గిరి పై విధంగా చెప్పారు.

"పార్లమెంటరీ విధానంలో పార్టీల ప్రయోజనాలకు తగుస్థానం ఉన్నమాట వాస్తవమే అయితే దేశంలో హెచ్చుమంది పేదరికంతోను, అవకాశాలలేమితోను బాధపడుతున్న ప్రజానీకం, సామాజిక ఆర్థిక ప్రయోజనాల సాధనకై కృషి మన ప్రధాన ఆశయమైవుండాలి" అని శ్రీ గిరి అన్నారు.

ఈ సందర్భంగా శాసన సభలో పార్లమెంటు సభల రికార్డులను పరిశీలించి ఈ ఆశయాల సాధనకు ఎంత కృషి జరుగుతున్నదీ చూడాల్సి వుందని రాష్ట్రపతి అన్నారు.

ఈ విషమైన పరిస్థితులవల్ల భారత పార్లమెంటరీ వ్యవస్థ నిర్మాణంలో గల లోపాలను బయట పెట్టడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు.

మాజీరాజాల రిట్ పిటిషన్లపై సుప్రీంకోర్టువిచారణప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 14

మాజీ రాజాల గుర్తింపును రద్దుచేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వును సవాలుచేస్తూ, కొంత మంది మాజీ సంస్థానాధీశులు సుప్రీం కోర్టులో పెట్టుకొన్న రిట్ పిటిషన్‌పై నేడు విచారణ ప్రారంభమైంది.

గ్వాలియర్ మాజీ సంస్థానాధీశుని తరఫున ఆయన న్యాయవాది ఎన్. ఎ. పాల్కీవాలా నేడు తన వాదనను ప్రారంభిస్తూ, భారత డొమినియన్‌లో సంస్థానాల విలీనం రాజ్యాంగ పత్రం ద్వారానే జరిగింది తప్ప ఒక రాజ్యాన్ని మరొక రాజ్యం జయించిన పద్ధతిలో కాదని అన్నారు.

మాజీ సంస్థానాధీశులు పెట్టుకున్న 9 రిట్ పిటిషన్లపై ఏడుగురు సభ్యులు గల ఫుల్ బెంచి నేడు విచారణ ప్రారంభించింది. గ్వాలియరు, కచ్, జైపూర్, ధారంగధర, నవా, పాట్నా, సంగర్, బెనారస్, జింద్ మాజీ సంస్థానాధీశులు ఈ రిట్ పిటిషన్లు పెట్టిన వారిలో వున్నారు. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ పాట్నా మాజీ సంస్థానాధీశునిగా రిట్ దాఖలు చేశారు.

ఈ కేసు ప్రాధాన్యత దృష్ట్యా సుప్రీం కోర్టు వివిధ రాష్ట్రాల అడ్వొకేట్ జనరల్స్‌కు నోటీసు పంపింది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు గానీ, అడ్వొకేట్ జనరల్స్‌కు గానీ అఫిడవిట్స్ దాఖలుచేసే అధికారం మాత్రం లేదనీ, వారు ఈ కేసు విచారణలో సహాయ సహకారాలందించవచ్చునని ఈ నోటీసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది.

ఈ నోటీసు ననుసరించి కేరళ, బీహారు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల అడ్వొకేట్ జనరల్స్ కోర్టుకు హాజరౌతున్నారు.

కేంద్ర ప్రభుత్వానికి, మాజీ సంస్థానాధీశులకు మధ్య వివాదాల్లో మధ్యవర్తి తీర్పు యివ్వటానికి సుప్రీం కోర్టుకు హక్కులేదని అటార్నీ జనరల్ నిరేన్ డే ఒక ప్రాథమిక అభ్యంతరాన్ని లేవనెత్తారు.

దీనిపై ఫుల్‌బెంచికి అధ్యక్షతవహించిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ యం. హిదయతుల్లా మాట్లాడుతూ, ఇది చాలా ప్రధానమైన అంశమనీ, దీనిపై మాజీ సంస్థానాధీశుల న్యాయవాది శ్రీ పాల్కీవాలా కోర్టును ఒప్పించవలసి వుంటుందని అంటూ పాల్కీవాలా తన వాదన కొనసాగించడానికి అనుమతించారు.

శ్రీ పాల్కీవాలా స్వాతంత్ర్యానికి పూర్వపు రోజుల నాటి కొన్ని పత్రాలను ప్రస్తావించి, భారతీయ స్వదేశీ సంస్థానాల విలీనం భారత స్వాతంత్ర్య చట్టంలోని నిబంధనల ప్రకారమే జరిగిందనీ, అందువల్ల దీనికి చట్టబద్ధమైన గుర్తింపు వుందనీ అన్నారు. యూనియన్ ప్రభుత్వం స్వదేశీ సంస్థానాలను జయించడం ద్వారా ఈ విలీనం జరగలేదని చెప్పారు.

స్వాతంత్ర్య ప్రదానం జరగడంతో స్వదేశీ సంస్థానాధీశులపై బ్రిటిష్ సామ్రాజ్య అధికారం అంతమైందనీ, భారత యూనియన్‌లో చేరడానికి గానీ, లేదా పాకిస్తాన్‌లో చేరడానికి గానీ లేదా సర్వ స్వతంత్రంగా ఉండిపోవడానికి గానీ నిర్ణయించుకునే హక్కు సంస్థానాధీశులకు యివ్వబడిందనీ చెప్పారు.

సంస్థానాధీశులు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి 1947 ఆగస్టు 15 న సమ్మతించారని అన్నారు.

ఈ విలీనానికి సంబంధించిన ఒప్పందం ప్రకారం కేవలం విదేశీ వ్యవహారాలు, రక్షణ, కమ్యూనికేషన్లకు సంబంధించి మాత్రమే చట్టంచేసే అధికారం ఇండియన్ డొమినియన్‌కు లభించిందన్నారు.

ఈ ఒప్పందపత్రాన్ని గవర్నర్ జనరల్ ఆమోదించి, కేవలం ఈ విషయాలపై మాత్రమే చట్టం చేయడానికి డొమినియన్ అధికారాన్ని పరిమితం చేశారని అన్నారు. అందువల్ల భారతదేశం స్వతంత్రమైన రోజున కూడా, మాజీ సంస్థానాధీశుల సార్వభౌమాధికారానికి ఎట్టి విఘాతమూ కలగలేదన్నారు.

మార్పును ఏశక్తీ అడ్డగించలేదు

—ప్రధాని ఉద్ఘాటన

రాజేంద్రనగర్, అక్టోబరు 13

భారతదేశంలో జరగబోయే మార్పును ప్రపంచంలోని ఏశక్తీ అడ్డగించలేదని, శాంతియుత, ప్రజాతంత్ర పద్ధతులద్వారా మార్పును తెచ్చేందుకు అవసరమైన త్యాగాలు చేసేందుకు ప్రజలు సంసిద్ధులుగా వుండాలని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిచ్చట హర్షధ్వానాలమధ్య ఉద్ఘాటించారు.

ప్రభుత్వం మాజీరాజా గుర్తింపును రద్దుచేసింది. ధనికవర్గాలపై ఎక్కువ పన్నులను విధించింది. అయితే పైవర్గాలపై ద్వేషంతో ప్రభుత్వం ఆ చర్యలు తీసుకుందని భావించరాదు. దేశ పురోగతికిగాను ఆ చర్యలు తీసుకోవలసిన ఆగత్యం ఏర్పడింది కాబట్టి ప్రభుత్వం పై చర్యలు తీసుకుంది అని ప్రధాని ఇందిరాగాంధీ వివరించారు.

ఆ సందర్భంలో ఆమె యింకా యిలా ప్రసంగించారు.

"సామ్యవాద సమాజ స్థాపనకై జరిగే పోరాటంలో అప్పుడప్పుడూ ఎగుడుదిగుళ్ళు, వెనకడుగులూ ఉండడం సహజమే. ఎన్ని ఎగుడుదిగుళ్ళు వున్నా అంతిమ విజయం మనదే. (హర్షధ్వానాలు)

భూ సంస్కరణలు

భూ గరిష్ట పరిమితి చట్టాలను రూపొందించే విషయమై దేశంలో భిన్నాభిప్రాయాలు ఉన్న విషయం అందరికీ తెలిసినదే. అయితే దేశం అభ్యుదయ పథంలో పయనించాలంటే భూ గరిష్ట పరిమితిని విధించక తప్పదు. భారతదేశం సోషలిస్టు దేశం కావాలంటే దేశ పురోగతికి భూమిని సమానంగా పంపకంచేయవలసిన ఆగత్యాన్ని అది గుర్తించింది. భారతదేశం అవలంబిస్తున్న కొన్ని మంచివిధానాలను ఇష్టపడని అమెరికా కూడా, భారత దేశంలో భూ సంస్కరణలు అత్యవసరమేనన్న విషయాన్ని అంగీకరించింది.

సోషలిస్టు విధానాలను వ్యతిరేకించడం ఈనాడు కొత్త విషయమేమీకాదు. స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంనుండి సోషలిస్టు విధానాలను వ్యతిరేకించే వారు ఉన్నారు.

కాలంతో పాటు ప్రజల మనోభావాలు కూడా త్వరిత గతిని మారిపోతున్నాయి, తమ

న్యాయమైన హక్కుల విషయమై ప్రజలు చైతన్యవంతులయ్యారు సోషలిస్టు విధానాలను అనుసరించడంలో జరిగే ఆలస్యాన్ని ప్రజలు సహించబోరని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

ఏదో ఒక రూపంలో మూల్యం చెల్లించనిదే ఏ సమాజంలోనూ విప్లవం జరగదు.

సామాజిక, ఆర్థిక విప్లవం అన్నది హింసద్వారానే సాధ్యం కావచ్చు; లేక శాంతియుత, ప్రజాతంత్ర పద్ధతులద్వారాను సాధ్యం కావచ్చు. హింసాయుత పద్ధతుల ద్వారా సత్వరమే ఫలితాలను పొందవచ్చు నన్న అభిప్రాయం పొరపాటు.

చావన్ సమాధానం

న్యూఢిల్లీ, అక్టోబరు 14

పట్టణ ఆస్తులపై పరిమితి విధించే సమస్యపై వివరాలు రూపొందించేందుకు ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయవలసి వున్నదని, రాజకీయ ఆర్థిక తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ కేంద్ర మంత్రి శ్రీ చావన్ అన్నారు.

ఈ చర్యకు రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదం కూడా కావాలని అన్నారు.

పట్టణ ఆస్తుల పరిమితిపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని నమూనా బిల్లు రూపంలో రాష్ట్రాలకు తెలియ చేయటం జరిగిందని అన్నారు.

జనరల్ ఇన్సూరెన్సును జాతీయం చేయాలనే ప్రభుత్వ విధానాన్ని పునరుద్ఘాటించారు. ఈ నిర్ణయాన్ని ఎప్పుడు, ఏరూపంలో అమలు పరచాలనే విషయాన్ని ప్రభుత్వ సౌలభ్యానికి వదలిపెట్టడం జరిగిందని తెలియచేశారు.

వ్యక్తిగత ఆదాయంపై పరిమితి విధించాలనే ప్రతిపాదనను సూత్రప్రాయంగా తాను ఆమోదించానని అన్నారు.

అభివృద్ధి నిరోధక, మితవాద శక్తులకు వ్యతిరేకంగా, అభ్యుదయ, ప్రజాతంత్ర శక్తుల సమైక్యతకు భవిష్యత్తులో సహకారం ఇవ్వాలన్న విషయం కాంగ్రెసు ఆర్థిక రాజకీయ తీర్మానంలో పేర్కొనాలని వచ్చిన సూచనను, వై. బి. చావన్ తిరస్కరించారు.

కార్మిక, పునరావాస శాఖమంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ తెచ్చిన సవరణలోని అభిప్రాయం గత సమావేశంలో ఆమోదించిన తీర్మానంలోనే వుందన్నారు.

సమాజ పునర్నిర్మాణంలో అభ్యుదయ శక్తులన్నీ సహకరించాలని పార్టీ అభ్యర్థించిందని అన్నారు. కాంగ్రెసు అధ్యక్షులు దీనితో ఏకీభవించారనీ, యీ విషయాన్ని పదేపదే ఉద్ఘాటించారనీ ఆయన చెప్పారు.

ఈ అభ్యర్థనను ప్రధాన మంత్రి నిన్న తన ప్రసంగంలో కూడా చేశారు. కాబట్టి మళ్ళీ దీన్ని తీర్మానంలో పేర్కొనవలసిన అవసరం [illegible] ఆయన అన్నారు. పార్టీ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. ఈ అభిప్రాయం యిదివరకే [illegible] మార్పు వుండదని అని ఆయన అన్నారు.

మహాకవి వాల్మీకి తపాలా బిళ్ళ

పాట్నా, అక్టోబర్ 14

మహాకవి వాల్మీకి గౌరవార్థం నేడు ప్రత్యేక తపాలాబిళ్లను విడుదలచేశారు.

ఈ బిళ్లను విడుదలచేసిన కేంద్ర సమాచారశాఖమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, వాల్మీకి పురాతనకాలానికి చెందినవారని అభివర్ణించారు.

ఈ సందర్భంగా కాంగ్రెసు అధ్యక్షుడు జగ్‌జీవన్‌రాం మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి స్మృత్యర్థం తపాలా బిళ్ళ ఎప్పుడో విడుదలచేయవలసివున్నది" అన

జోర్డాన్ ప్రభుత్వంతో గెరిల్లా సంబంధాల పునరుద్ధరణ

అమ్మాన్, అక్టోబరు 14

జోర్డాన్ ప్రభుత్వానికి - పాలస్తీనా గెరిల్లా సంఘాలకూ మధ్య సంబంధాలు క్రమబద్ధంచేసే ఒప్పందంపై నిన్న రాత్రి యిక్కడ సంతకాలు జరిగాయి.

దేశంలో దళితవర్గాల దుర్భర జీవనం

మెరుగుపరచే కృషికై కార్యకర్తలకు శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

రాజేంద్రనగర్, అక్టోబరు 14

సామాజిక ఆర్థిక రంగాలలో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పులను గూర్చి, దేశంలో కుక్కగొడుగుల్లా మొలిచిన అభివృద్ధి నిరోధకపార్టీలు తమ దుష్ప్రచారాలద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రమాదం లేకపోలేదని అందువల్ల వాటిని త్రిప్పికొట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు [illegible] గ్రామాలలోను ప్రజలకు [illegible] లను గురించి కాంగ్రెస్ ఆశయాలను గురించి వివరించాల్సి ఉన్నదని నేడు ఎ. ఐ. సి. సి. సమావేశం పార్టీ నిర్మాణంపై తీర్మానాన్ని ప్రవేశపెడుతూ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

తీర్మానంపై సభ్యులు ప్రతిపాదించిన సవరణలన్నీ ఉపసంహరించుకోబడటంతో తీర్మానం ఆమోదించబడింది.

నేడు ఎ.ఐ.సి.సి. భోజన విరామం అనంతరం తిరిగి సమావేశమయినప్పుడు శ్రీ సంజీవయ్య ఈతీర్మానం ప్రవేశ పెట్టారు. ఆయన దాదాపు అరగంటసేపు ప్రసంగించారు.

సమాజంలో హరిజనులు ఎదుర్కొంటున్న [illegible] హింసాకాండ [illegible] ఎన్నోయిబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీ సంజీవయ్య చెప్పారు. ఈ బాధలు వారికి తొలగించకపోతే సామాజిక సమైక్యత, సామాజికసంక్షేమం అనేమాటలకు అర్థమేలేదని ఆయన అన్నారు.

ఈ దళిత వర్గాల జీవన పరిస్థితుల

(మిగతా 2 వ పేజీలో)

పంజాబులో భూకంపం

హైదరాబాదు, అక్టోబరు 14

నేటి సాయంత్రం 6 గంటలకు భూకంపం సంభవించినట్లు హైదరాబాదు భూకంప పరిశోధనాలయం రిపోర్టు చేసింది.

హైదరాబాదుకు ఉత్తరంగా 1450 కిలో మీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించినట్లు తెలుస్తున్నది. అంటే ఈ ప్రదేశం పంజాబులోని అమృతసర్ సమీపంలో ఉండవచ్చు.

విశాలాంధ్ర
రాజకీయ వారపత్రిక
15-10-70
సంచిక విశేషాలు

- దేశ రాజకీయ పరిస్థితులపై కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి తీర్మానం పూర్తిపాఠం
- చరిత్రాత్మకమైన దేశవ్యాపిత భూపోరాటంపై ఒక సమీక్ష
- ఆంధ్రలో బూటకపు భూగరిష్టపరిమితి చరిత్ర_2
- వియత్నామ్‌లో శాంతిస్థాపనకు దశాంశ పథకం
- అంగోలాలో విముక్తిఉద్యమ విజృంభణ
- నా బల్గేరియాయాత్ర_8
- పంజాబ్ భూపోరాటం—ఒక సమీక్ష
- యానా_16 ప్రయోగ విశిష్టత

ముఖ్యమంత్రికి మెమొరాండం

కరీంనగర్ వైద్యోద్యోగుల సమ్మె సమస్యపై

హైదరాబాద్, అక్టోబరు 14

కరీంనగర్‌లో వైద్య ఉద్యోగులు చేస్తున్న సమ్మెను పరిష్కరించటానికి వెంటనే జోక్యం చేసుకోవలసిందిగా ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి 22 మంది కరీంనగర్ ప్రముఖులు ఒక మెమోరాండం సమర్పించారు. వీరిలో మొత్తం 24 మంది కౌన్సిలర్లలో 19 మంది వున్నారు.

ఆ మెమోరాండంలో యీ విధంగావుంది. కరీంనగర్ ఆసుపత్రి ఆఫీసు ప్రస్తుత సూపరింటెండు శ్రీ మహమ్మద్ ఫరూక్ గత సంవత్సరం క్రితం తొలగించబడ్డారు. [illegible] విధంగా ఉంటారు వది [illegible] యల్.డి.సి. ఉద్యోగాన్ని సంపాదించారు. కొద్ది కాలం లోనే యు.డి.సి.గా ప్రమోట్ అయ్యారు.

ఆసుపత్రి సూపరింటెండు, ఆఫీసు సూపరింటెండు చేతుల్లో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆఫీసు సూపరింటెండును [illegible] నగర జిల్లానుంచి బదిలీ చేసి కార్మిక సంఘ నాయకులను తిరిగి [illegible] ఉద్యోగాల్లో వేయటం - ఉద్యోగులకు [illegible] తమకోనవలసిన [illegible] ముఖ్యమంత్రికి, [illegible] తెలియచేశారు.

ఈ మెమోరాండంపై సంతకాలు చేసిన వారిలో కరీంనగర్ [illegible] కూడా వున్నారు. సంబంధిత వైద్య ఉద్యోగుల సమ్మె [illegible] యింతమైంది. ఆసుపత్రిలో [illegible] సంబంధించి పోయింది. అసుపత్రి [illegible] చేయించేందుకు రిక్షా త్రివర్ణను, ఇతరులు తేనుక రావలసివస్తోంది. అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలను ఉద్యోగులు ఎదుర్కొంటున్నారు. అధికారులు [illegible] ఇలాగే కొనసాగిస్తే [illegible] తీవ్ర రూపం ధరించే ఆస్కారమున్నది.

ఇద్దరు సభ్యులపై అభిశంసన తీర్మానం

ఆమోదం

కాశ్మీర్ శాసనమండలిచే

శ్రీనగర్, అక్టోబరు 13

కాశ్మీర్ శాసనమండలిలో విపక్ష కాంగ్రెస్ సభ్యులు శ్రీ సయ్యద్ హుస్సేన్ షా, ఎమ్.ఎల్.సి. చమన్‌లాల్ శర్మ క్రమశిక్షణా రాహిత్యంగా ప్రవర్తించినందుకు శాసనమండలి, వారిని అభిశంసించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

నిన్న జరిగిన సంఘటనపై వారు పశ్చాత్తాపం వెలిబుచ్చారని శ్రీ సాదిక్ తెలియచేశారు. కాశ్మీర్ చరిత్రలో మొట్టమొదటి సారిగా శాసనసభలో ముష్టియుద్ధానికి దిగి సభ్యుల ప్రతిష్ఠకు భంగం కలిగించినందున వారిపై చర్య తీసుకొనవలసి వచ్చిందని ఆయన చెప్పారు.

చిత్తూరు జిల్లాలో 58 గ్రామాల విద్యుదీకరణ

హైదరాబాదు, అక్టోబరు 13

1970-71 సంవత్సరంలో చిత్తూరు జిల్లాలో 58 గ్రామాలు విద్యుదీకరించబడినాయి. రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధి బోర్డు గ్రాంటునుండి ఈ పథకానికి ఖర్చు పెట్టారు. చిత్తూరు, చంద్రగిరి, మదనపల్లి డివిజన్లలోని గ్రామాలు విద్యుదీకరించబడినాయి.

శాంతిభద్రతల పరిరక్షణ

కేరళ హోంమంత్రి ప్రసంగం

కన్ననూర్, అక్టోబరు 13

శాంతి, భద్రతలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, అందుకు ప్రస్తుత ప్రభుత్వం కృషిచేస్తున్నదని కేరళ హోంశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ కోయా నేడిక్కడ అన్నారు.

తెలిచ్చేరివద్ద ఏర్పాటయిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పోలీసు లాఠీచార్జికి దారి తీసిన కుమార్గం సంఘటన పెద్దదిగా చిత్రించేందుకు జరుగుతున్న ప్రయత్నాల పట్ల శ్రీ కోయా విచారం వ్యక్తంచేశారు. ఇటువంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయని అన్నారు. కాంగ్రెసు - [illegible] సంఘటనలకు వున్న అవగాహనను ఈ సమస్యపై చీల్చేందుకు ప్రస్తుత సంఘటనను స్వార్థపరవర్గాలు వినియోగించుకుంటున్నాయని అన్నారు.

అభివృద్ధి విరోధకులు, [illegible] అన్న సందేశంతో ఎలా చేతులు కలిపారని మార్క్సిస్టులను శ్రీ కోయా ప్రశ్నించారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 13

ఉత్తరప్రదేశ్‌లో సంయుక్త విధాయక్ దళ్‌కు మెజారిటీలేదని అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ పాట్నాలో చేసిన ప్రకటనను సిండికేట్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య నేడిక్కడ విమర్శించారు.

సోవియట్ నాయకుల ఫ్రాన్సు పర్యటన

మాస్కో, అక్టోబరు 14

సోవియట్ యూనియన్ నాయకులు [illegible] ఫ్రాన్సులో అధికారిక పర్యటన [illegible] నేడిక్కడ ప్రకటించారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్, సోవియట్ దేశాధ్యక్షుడు పోడ్గోర్నీ, ప్రధాని కోసిగిన్ ఫ్రాన్సు అధ్యక్షుని ఆహ్వానాన్ని పురస్కరించుకొని [illegible] అధికార పర్యటన జరుపుతారని ప్రకటన పేర్కొన్నది.

గత 8 రోజులుగా సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న ఫ్రాన్సు అధ్యక్షుడు పాంపిడో [illegible] పర్యటన ముగింపు సందర్భంగా సోవియట్ నాయకులను ఫ్రాన్సు పర్యటనకు ఆహ్వానించారు.

సోవియట్-ఫ్రాన్సు సంబంధాలలో మహా ఘట్టం

పాంపిడో పర్యటనపై పోడ్గోర్నీ అభిభాషణ

మాస్కో, అక్టోబరు 14

ఫ్రాన్సు అధ్యక్షుడు పాంపిడో సోవియట్ పర్యటన ఉభయ దేశాల సంబంధాలలో మహా ఘట్టమని సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్నీ అభివర్ణించారు.

పాంపిడో 8 రోజులుగా సోవియట్ పర్యటన జరిపి లెనిన్‌గ్రాడ్ నుంచి నిన్న తన స్వదేశం బయలుదేరి వెళ్ళే సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తన సోవియట్ పర్యటన తనకు పూర్తి సంతృప్తి ఇచ్చిందని చెప్పారు.

ఆర్మ్‌స్ట్రాంగ్ ప్రభృతులు ఢిల్లీ రాక

నవంబరులో

బొంబాయి, అక్టోబరు 14

మొదటిసారిగా చంద్ర మండలంమీద కాలూనిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్‌తోపాటు మరో నలుగురు సోవియట్ అంతరిక్ష యాత్రికులు నవంబరులో భారత దేశానికి వస్తారు.

నవంబరు 22 నుండి ఢిల్లీలో జరిగే ఏరోనాటిక్ ఇంటర్నేషనల్ 63వ సాధారణ సమావేశంలో వీరికి బంగారు పతకాలు బహూకరించడం జరుగుతుంది.

ఆర్మ్‌స్ట్రాంగ్‌తోపాటు వచ్చే ఇతర అంతరిక్ష యాత్రికుల పేర్లు ఇవి: [illegible], వి.ఎ. షటలోవ్, బి.వి. వోలినోవ్, ఎ. ఎస్. ఎలిసీవ్, ఇ. వి. క్రునోవ్.

వారం రోజులు జరిగే ఈ సమావేశానికి వి. వి. గిరి ప్రారంభోత్సవం చేస్తారు. 48 దేశాలనుంచి 150 మంది డెలిగేట్లు ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఇండొనేషియా విద్యార్థులపై దమనకాండ

జకార్తా, అక్టోబరు 14

ఇండొనేషియాలో పెచ్చు పెరుగుతున్న విద్యార్థి ఆందోళన ప్రజానీకానికి, సైన్యానికి భీతావహం కల్పిస్తూ వుందని, దేశంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి సైన్యం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఇండొనేషియా సైనిక కమాండర్ హెచ్చరించారు.

పశ్చిమ జావా సైనికాధికారి మేజర్ జనరల్ విటోనో నిన్న యిక్కడ ఒక ప్రకటన చేస్తూ, విద్యార్థుల సమరశీల కార్యకలాపాలు ప్రజా జీవితానికి విఘాతం కల్పిస్తున్నాయని, శాంతి భద్రతల స్థాపనకు సైన్యాన్ని సర్వసన్నద్ధం చేయడం జరిగిందనీ పేర్కొన్నారు.

పశ్చిమ జావా ముఖ్యపట్నమైన బాండుంగ్‌లో గతవారం వీధిలో ఒక విద్యార్థిని కాల్చి చంపిన ఉదంతాన్ని గురించి వివరించేందుకు జనరల్ విటోనో అధ్యక్షుడు సుహార్తోతో సైనిక సమావేశం జరిపారు.

ఫుట్‌బాల్ పోటీల సందర్భంగా గతవారం బాండుంగ్‌లో విద్యార్థులకూ, పోలీసులకూ మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ సందర్భంగా పోలీసులు 21 సంవత్సరాల వయస్సుగల ఇంజనీరింగ్ విద్యార్థి ఒకరిని నడివీధిలో పట్టుకొని కాల్చివేశారు.

ఈ కాల్చి చంపిన ఉదంతంపై అధ్యక్షుడు సంతృప్తికరమైన సమాధానం యివ్వాలని పట్టుబట్టిన విద్యార్థులగురించి, అధ్యక్షుడు సుహార్తో తగినంత సానుభూతితో వ్యవహరించారని మంత్రివర్గ కార్యదర్శి చెప్పారు.

విద్యార్థులపై పోలీసు దమనకాండకు వ్యతిరేకంగా ఆందోళన సాగిస్తున్న విద్యార్థులను అణచివేయడానికి సైన్యం కృతనిశ్చయంతో వున్నదని పరిశీలకులు చెప్పారు.

ఈ కాల్పుల ఉదంతంపై అధ్యక్షుడు విచారం ప్రకటించటం తమకు అసంతృప్తి కలిగించిందని బాండుంగ్‌లోని టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు ప్రకటించారు. వారు తమ తరగతుల బహిష్కరణను కొనసాగిస్తున్నారు.

గతరాత్రి విద్యార్థులు, సైన్యానికి వ్యతిరేకంగా నినాదాలు రాసిన పోస్టర్లను గోడలపైనా, బజార్లలో వెడుతున్న శకటాలపైనా అంటించారు. "ఇండొనేషియాలో పౌర హక్కులను సాధించాలి" "మానవహక్కులు కావాలి, తుపాకీ తూటాలు వద్దు" అనే నినాదాలు ఈ పోస్టర్లపై రాసివున్నాయి.

స్కాట్లండ్ నఖభక్షకులు

డండీ(స్కాట్లాండ్) అక్టోబరు 14

తమ వేళ్ళగోళ్ళు కొరికే అలవాటు స్కాట్లండ్‌లో ప్రతి నలుగురిలోను ఒకరికి ఉందట. ఆ దేశంలో 10 నుండి 19 ఏళ్ళ వయస్సున్న వారు దాదాపు అందరూ గోళ్ళు కొరుక్కుంటారట. ఆ తరువాత స్థానం 20 ఏళ్ళ వయస్సున్న వాళ్ళది. 40 ఏళ్ళు వచ్చాక ఈ అలవాటు కొంత తగ్గుతుందట.

మనస్తత్వ సంబంధమైన బ్రిటిష్ పత్రికలో డండీకి చెందిన డాక్టర్ బెర్రీ [illegible] ఒక వ్యాసం వ్రాస్తూ పై విశేషాలు తెలిపారు.

ఆయన గోళ్ళు కొరికే అలవాటు ఉన్న 2046 మందిని ఇంటర్వ్యూ చేసి ఈ వివరాలు సేకరించారు.

పురుషులకన్నా స్త్రీలు అతి తక్కువగా గోళ్ళు కొరుకుతారు. అయితే ఈ గోళ్ళు కొరకడం అనే అలవాటు రహస్యమైన మానసిక ఆందోళనల వల్లగాక, సాధారణంగా మామూలుగానే ఉండే అలవాటని ఆయన ఆ వ్యాసంలో తెలిపారు.

నేతాజీ అదృశ్యంపై విచారణ కమిషన్

న్యూఢిల్లీ అక్టోబరు 14

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అదృశ్యంపై విచారణ జరిపేందుకు నియమించబడిన కమిటీ, 1945లో బోస అదృశ్యానికి సంబంధించిన అన్ని విషయాలను పరిశీలిస్తుంది.

ఈ విషయాన్ని కమిషన్ అధ్యక్షుడు, న్యాయమూర్తి శ్రీ జి. డి. ఖోస్లా నేడిక్కడ తెలియచేశారు. విచారణకు ఉపయోగపడతాయని భావించిన సాక్ష్యాలను కూడా కమిషన్ తీసుకుంటుందని, పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు. కమిషన్ మొదటి సమావేశం అక్టోబరు 16వ తేదీన ఢిల్లీలో జరుగుతుందని

కలకత్తా యింకా యితర ప్రాంతాలలో కూడా కమిషన్ సాక్ష్యాన్ని సేకరిస్తుంది.

సమాచారాన్ని సేకరించి, దానిని పరిశీలించటంలో కమిషన్‌కు తోడ్పడేందుకు ఒక కమిటీ ఏర్పడింది.

కమిషన్‌ముందు హాజరయ్యేందుకు కమిటీ ఒక లాయర్‌ను నియమిస్తుంది. సాక్ష్యాను, యితర సమాచారాన్ని పరిశీలించటంలో ఈకమిటీ సహాయపడుతుంది.

నేతాజీ అదృశ్యంపై మేజర్ జనరల్ షానవాజ్‌ఖాన్ నాయకత్వానగల విచారణ కమిటీ 1956లో సమర్పించిన నివేదికను కూడా కమిషన్ పరిశీలిస్తుంది.

డాక్యుమెంటరీ, వాఙ్మూల సాక్ష్యాల వారి సహాయాన్ని తీసుకోవాలని కోరుతున్నామని శ్రీ ఖోస్లా అన్నారు.

కమిషన్ ముందు సాక్ష్యమిచ్చేందుకు నేతాజీ సహచరుడు కల్నల్ హబీబుర్ రహ్మాన్‌ను తప్పకుండా కమిషన్ ఆహ్వానిస్తుందని శ్రీ ఖోస్లా తెలియచేశారు. కల్నల్ హబీబుర్ ప్రస్తుతం పాకిస్తాన్‌లో వుంటున్నారు.

విచారణ సమయంలో ఎదుర్కొనవలసిన ప్రధాన అడ్డంకుల విషయాన్ని ప్రస్తావించగా ప్రధాన యిబ్బంది ఏమంటే, ఈ సంఘటన జరిగి చాలాకాలమవటమని అన్నారు.

నేతాజీ యింకా జీవించే వున్నారని చెప్తున్న యిద్దరు ముగ్గురు వ్యక్తులను కలుసుకొన్నానని శ్రీ ఖోస్లా తెలియచేశారు.

నేతాజీని చూశామని వారు చెప్తున్నారు, ఈ విషయాన్ని కూడ పరిశీలించాలని భావిస్తున్నానని అన్నారు.

అవసరమయితే బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్, జపాన్, ఫార్మోజాల సహాయాన్ని కూడా కమిషన్ తీసుకుంటుంది.

ప్లాస్టిక్ ఉత్పత్తిలో కొత్తశకం ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 14

సాంప్రదాయ సిద్ధమైన ఎక్కువధరగల ముడిపదార్థాలస్థానే పెట్రోలియం, రసాయనాల ముడిపదార్థాల ఉత్పత్తి ప్రారంభం కావటంతో దేశంలోని ప్లాస్టిక్ పరిశ్రమలో నూతనశకం ప్రారంభమైనదని కేంద్ర పెట్రోలియమ్ రసాయనాల స్టేట్ మంత్రి శ్రీ డి. ఆర్. చావన్ నేడిక్కడ చెప్పారు.

పాలివినైల్ క్లోరైడ్ తయారు, దాని ఉపయోగాలపై ఒక సెమినార్‌ను ప్రారంభిస్తూ గత 25 సంవత్సరాలలో ప్లాస్టిక్ పరిశ్రమ గణనీయమైన అభివృద్ధిని సాధించిందని శ్రీ చావన్ అన్నారు.

1955లో యీపరిశ్రమ 6వేల టన్నులను ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేయగా 1966లో 36 వేల టన్నులను ఉత్పత్తి చేసిందని ఆయన అన్నారు. 1969-70 సంవత్సరంలో లక్ష 30 వేల టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయిందని శ్రీ చావన్ తెలియచేశారు.

ఈ సెమినార్‌ను ఢిల్లీలోని ప్లాస్టిక్ కేంద్రం, చిన్న పరిశ్రమల కేంద్రం సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

రాజకీయ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

(1 వ పేజీ తరువాయి)

చేసిన ప్రకటన ప్రస్తావిస్తూ, యీ ప్రకటన కొంత దురవగాహనకు దారితీసింది అన్నారు. ముస్లింలీగ్, జనసంఘ్, ఆర్. యస్. యస్. వంటి సంస్థలతో కాంగ్రెసు ఎటువంటి పొత్తు పెట్టుకోదని స్పష్టంగా చెప్పబడాలని అన్నారు.

గాంధీజీ [illegible] మనతో వున్నారు. అందువల్ల దోపిడీ, అసమానతలు లేని సమాజాన్ని నిర్మించటం మన బాధ్యత అని పేర్కొన్నారు.

కాంగ్రెసు [illegible], ప్రజాతంత్ర శక్తుల ఐక్యపొత్తు ప్రస్తుతం సాధ్యంకాదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, శ్రీ డాంగే లేక ఆయన పార్టీ ఆదేశం ప్రకారం వామపక్షాలను సంఘటిత పరచవలసిందిగా తమ [illegible] యివ్వలేదని అన్నారు. వామపక్షాలను సంఘటితం చేయటమంటే శ్రీ డాంగే పార్టీతో అవగాహనకు కాంగ్రెసుపార్టీ రావటం కాదని అన్నారు.

ప్రగతిశీల విధానాలపై రాజకీయ విభజన

ప్రగతిశీల విధానాలపై ఆధారపడి రాజకీయ విభజన జరగాలని పశ్చిమబెంగాల్‌కు చెందిన శ్రీ ప్రియనందన్ దాస్ మున్షీ అన్నారు. మితవాద అభివృద్ధి విరోధశక్తులను, స్వార్థపరవర్గాలను ఓడించాలని పేర్కొన్నారు.

ప్రజాతంత్ర శక్తులను సమీకరించటం ద్వారా ప్రజాతంత్ర సోషలిజాన్ని సాధించాలని అన్నారు.

శ్రీమతి సుభద్రాజోషి

ముస్లింలీగుతోబాటు మతతత్వం ప్రాతిపదికపై రాజకీయపార్టీలను ఏర్పాటు చేయటాన్ని శ్రీమతి సుభద్రాజోషి (ఢిల్లీ) వ్యతిరేకించారు. యిది చాలా ప్రమాదకరమైన ధోరణి అని అన్నారు.

మైనారిటీల మనస్సులో విశ్వాసాన్ని కల్పించాలని, కాంగ్రెసు ఒకపార్టీగా భావిస్తే పై ధోరణిని [illegible] చేయాలని ఆమె అన్నారు. మైనారిటీ హక్కులను, సౌకర్యాలను రక్షిస్తామని కాంగ్రెసు నిర్ద్వంద్వంగా చెప్పాలని శ్రీమతి జోషి కోరారు.

పారిశ్రామిక కార్మికులకు కనీస జీవన సౌకర్యాలు

దేశంలోని పారిశ్రామిక కార్మికులకు కనీస జీవన సౌకర్యాలు కల్పించేందుకు కాంగ్రెసుపార్టీ తగు చర్యలు తీసుకోవాలని రాజస్థాన్‌కు చెందిన శ్రీ గిరిధరలాల్ వ్యాస్ సూచించారు. తీర్మానాలను అమలుజరిపేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు 200 రూపాయల ఆదాయం లభించేవిధంగా మన విధానాలు వుండాలని అన్నారు.

తరువాత పశ్చిమ బెంగాల్‌కు చెందిన శ్రీ భాస్కర్ మిత్రా మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి క్షీణించి పోతున్నదని అన్నారు. మార్క్సిస్టులు, నక్సలైట్లు హింసా చర్యలు అవలంబిస్తున్నారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరారు.

శ్రీ ఆర్. శ్రీనివాసన్ (తమిళనాడు) తీర్మానాన్ని సమర్థిస్తూ నిరుద్యోగం పెరుగుదల దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అని అన్నారు. తీర్మానం కేవలం సమస్య తీవ్రతను మాత్రమే ప్రస్తావించిందనిఅన్నారు. ఇటీవల జరిపిన సర్వేలో వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 150 రోజులు మాత్రమే పనివుంటుందని వెల్లడయిందని పేర్కొన్నారు.

వారికి పని కల్పించేందుకు ఏదో ఒకటి చేయాలని కోరారు.

సుఖాడియా ప్రకటన

రాజస్థాన ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం ఏప్రిల్ నాటికి తమరాష్ట్రంలో సమగ్ర భూసంస్కరణలను పూర్తిచేస్తామని ప్రకటించారు.

రాజకీయ, ఆర్థిక దృక్పథాల నుండి భూసంస్కరణలకు చాలా ప్రాధాన్యత వున్నదని అన్నారు. భూ గరిష్ట పరిమితి తగ్గింపుకు ముఖ్యమంత్రులు వ్యతిరేకమన్న అభిప్రాయం వ్యాపింపచేయబడటంపట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.

రాజభరణాలను రద్దుచేసినందుకు ప్రధాన మంత్రిని శ్రీ సుఖాడియా అభినందించారు. మితవాద అభివృద్ధి నిరోధక శక్తులతో చేతులుకలిపి రాజస్థాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు మాజీరాజులు సర్వశక్తులతో ప్రయత్నించారని తెలియజేశారు.

రాజస్థాన్‌లో బడుగు [illegible] గల కుటుంబానికి 30 ఎకరాల (300 మణుగుల ఆహార ధాన్యాల ఉత్పత్తి) వుండేవిధంగా భూగరిష్ట పరిమితి విధించాలని నిర్ణయించినట్లు అన్నారు. ఈ నిర్ణయాన్ని 1971 ఏప్రిల్‌నాటికి అమలు పరచటం జరుగుతుందని అన్నారు.

గుజరాత్‌కుచెందిన శ్రీ సి. దాస్ మాట్లాడుతూ ధరల స్థిరీకరణకు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ధరల పెరుగుదలను విరోధించేందుకు [illegible] నాటి [illegible] హెచ్. జి. అల్యార్‌ఖాన్ [illegible] రాష్ట్ర [illegible]

రాష్ట్రాల [illegible]

నిన్న పార్టీలతో కేరళ సర్దుబాటు ఏర్పాటు కలకో కాంగ్రెసు సభ్యులు చేసిన దాన్ని శ్రీ సి. యం. స్టీఫెన్ (కేరళ) సమర్థించారు. ఈ సర్దుబాటువల్ల మితవాద అభివృద్ధి విరోధ శక్తులకు, మార్క్సిస్టులకు, సిండికేట్‌కు చావు దెబ్బ తగిలిందని అన్నారు.

కేరళ తరహా సర్దుబాట్లను అఖిల భారత స్థాయిలో అవలంబించటం వల్ల [illegible] అనుమానం వెలిబుచ్చారు. అయితే రాష్ట్రాల వారీగా పరిస్థితులపై ఆధారపడిన సర్దుబాట్లు చేసుకోవచ్చునని సూచించారు. ప్రజాతంత్ర, సోషలిస్టు శక్తుల పూర్తి సహకారం వుండాలని సూచించారు.

సవరణ

"24—9—70 వ తేదీ విశాలాంధ్రలో రాజమండ్రి గోదావరి మెటల్ రోలింగ్‌మిల్లు పశ్చిమ గోదావరిజిల్లా, తరలించిన రాగిని, తీగ రూపంలో వున్న రాగిని సుమారు 1 లక్ష 50 వేల విలువగల ఒక లారీ లోడు పోలీసు అధికార్లు వశపరచుకున్నట్లు మొదట పోలీసు సమాచారం ఆధారంగా ప్రకటించబడింది. దరిమిలా, విచారించగా "పై మిల్సుకు రాగి తీగ 3¾ కె. టి. ఇతర మొత్తం 4302 కేజీలు వశపరచుకోబడినవని, వీటి విలువ లక్ష యాభై వేల రూపాయలు కాక రు. 50 వేలు వుంటుందని. ఏలూరు అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారు మిల్లు యజమానుల నుండి రు. 50,000 హామీ పొంది సరుకును విడుదల చేసినట్లు తెలిసింది.

విశాలాంధ్ర పాఠకులు పై వార్త సవరించిన విధంగా చదువుకో ప్రార్థిస్తున్నాం. ఎంగ

కీలక పరిశ్రమల జాతీయానికి డిమాండ్

శీలభద్ర యాజీ ప్రసంగం

మద్రాసు, అక్టోబరు 14

దేశంలో అధికార కాంగ్రెసు నిజంగా సోషలిస్టు వ్యవస్థను సాధించటానికి పూనుకొన్నట్లయితే, మిశ్రమ ఆర్థిక వ్యవస్థను వదులుకొని విదేశీ బ్యాంకులతో సహా కీలక పరిశ్రమల నన్నిటినీ జాతీయం చేయాలని బీహారు సోషలిస్టుఫోరం కన్వీనరు, పార్లమెంటు సభ్యులు శ్రీ శీలభద్ర యాజీ నేడిక్కడ అన్నారు.

ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలని శ్రీ యాజి చెప్పారు.

శ్రీ యాజి పబ్లిక్ అకౌంట్సు కమిటీ అధ్యయన బృందం సభ్యునిగా అక్కడీవి, అమినిదీవి, మినికాయ్ దీవులకు వెళుతూ కొద్దిసేపు ఇక్కడ ఆగారు.

నిన్న ఎ.ఐ.సి.సి. సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చావన్ ఉపన్యాసం పట్ల హర్షం ప్రకటించారు. అయితే శ్రీ చావన్ ప్రతిపాదించిన రాజకీయ, ఆర్థిక తీర్మానంపట్ల తన అసంతృప్తిని శ్రీ యాజీ వ్యక్తం చేశారు. ఈ తీర్మానంలో వున్న కొన్ని అస్పష్ట చర్యలు దేశంలో సోషలిస్టుసమాజ నిర్మాణానికి దోహదం చేయవని ఆయన అన్నారు. సోషలిజం స్థాపించటానికి నియంతృత్వం అవసరమైతే, నిరుద్యోగాన్ని, పేదరికాన్ని తొలగించటానికి అటువంటి నియంతృత్వాన్ని సోషలిస్టు శక్తులు కార్మిక వర్గం, రైతాంగం, మధ్యతరగతి మేధావులు బలపరచాలని శ్రీ యాజి అన్నారు.

వచ్చే సంవత్సరం జనవరి 26 కు భారత దేశం సర్వసత్తాక సామ్యవాద రిపబ్లిక్‌గా అవతరించాలని శ్రీ యాజీ అన్నారు.

త్వరలో గుజరాత్ ప్రభుత్వం పతనం

గంగారాం రావల్ వెల్లడి

రాజేంద్రనగర్, అక్టోబరు 14

హితేంద్రదేశాయ్ నాయకత్వంలోని ప్రస్తుత సిండికేట్ మంత్రివర్గం త్వరలో పతనమవుతుందని గుజరాత్ కాంగ్రెసు నాయకులు వెల్లడించారు.

లెజిస్లేచర్ పార్టీ ప్రధానకార్యదర్శి గంగారాం రావల్ హైకమాండ్ నాయకులను కలుసుకున్న తర్వాత, యు. ఎన్. ఐ విలేకరితో మాట్లాడుతూ, సిండికేట్ పార్టీలో కొత్తసభ్యుల్ని చేర్చుకున్న విధానం మీద ఆ పార్టీలో తిరుగుబాటు వచ్చిందని ఆయన అన్నారు.

శ్రీ రఘురామన్‌కు డిస్టింక్షన్

రష్యన్ భాషా కేంద్రాలలో

హైదరాబాద్, అక్టోబరు 14

న్యూఢిల్లీలోని అఖిల భారత రష్యన్ భాషా బోధనా సంస్థ నిర్వహించిన ప్రథమ సర్టిఫికెట్ పరీక్షలో హైదరాబాదు ఇస్కస్ తరగతులకు చెందిన శ్రీ యస్. రఘురామన్ డిస్టింక్షన్ మార్కులతో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని హైదరాబాద్ ఇస్కస్ కార్యాలయం విడుదలచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

అడ్జుడికేషన్‌కు పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, అక్టోబరు 14

షా ఆటో ఇంజనీరింగ్ కంపెనీ కార్మికులకు యాజమాన్యానికి మధ్య గల పారిశ్రామిక వివాదాన్ని అడ్జుడికేషన్ నిమిత్తం హైదరాబాద్ కార్మిక న్యాయస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది.

రాష్ట్ర కమిటీలలో మైనారిటీలకు హెచ్చు ప్రాతినిధ్యం

రాజేంద్రనగర్, అక్టోబరు 14

రాష్ట్ర కాంగ్రెసు కమిటీలలో మైనారిటీలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ మతాల వారు ఒకరితో ఒకరు కలిసిపోవటం ద్వారా మతోన్మాదాన్ని రూపుమాపవచ్చునని ఆయన అన్నారు.

[illegible] వివిధ [illegible] సంపన్న [illegible] చేసేందుకు శ్రీ జగ్జీవన్‌రామ్ [illegible] వ్యక్తం చేశారు.

కొన్ని రాష్ట్ర కమిటీలు అసలు మతోన్మాద వ్యతిరేక సెల్‌నే ఏర్పాటు చేయలేదని ఆయన [illegible] విమర్శించారు.

రాష్ట్ర స్థాయిలో సెల్ ప్రత్యేకంగా కృషి చేయటానికి [illegible] నియమించబడాలని [illegible] మైనారిటీల సెల్ కన్వీనర్ శ్రీమతి సుభద్రాజోషి అన్నారు.

ఇంటింటికి వెళ్ళి మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని ఎ. ఐ. సి. సి. చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర కమిటీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని శ్రీమతి సుభద్రాజోషి విమర్శించారు.

జంట నగరాలలో దొంగతనాల పెరుగుదల

హైదరాబాద్, అక్టోబరు 14

జంటనగరాలలో గత సంవత్సరంతో పోల్చి నట్లయితే ఈ సంవత్సరం దొంగతనాలు, మోసాలు, కన్నపు దొంగతనాలు పెరిగాయని నగర పోలీసు కమిషనర్ శ్రీ సలాంఖాన్ పత్రికా విలేకరులకు తెలియచేశారు. వీటిలో కొంతమంది పురానా పెద్ద మనుష్యులు, యువకులు [illegible] ఉన్నారని తెలియజేశారు. డిటెక్టివ్ సినిమాలు చూసి, డిటెక్టివ్ పుస్తకాలు చదివిన యువకులు [illegible] తప్పుడు దారిలో ప్రవేశిస్తున్నట్లు వెల్లడయిందని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం జనవరి నుండి అక్టోబరు వరకు 14 హత్యలు, 21 బందిపోటు దొంగతనాలు, 21 దోపిడీలు 695 కన్నపు దొంగతనాలు, 1351 దొంగతనాలు, 72 రాగి తీగల దొంగతనాలు, 73 మోసపు కేసులు, పశువులను దొంగిలించిన కేసులు 1 జరిగాయని తెలియచేశారు. గత సంవత్సరం ఇదే కాలంలో 16 హత్యలు, 9 బందిపోటు దొంగతనాలు, 15 దోపిడీలు, 573 కన్నపు దొంగతనాలు, 1208 దొంగతనాలు, 63 రాగి తీగల దొంగతనాలు 2 పశువుల దొంగతనాలు 38 మోసపు కేసులు జరిగాయని తెలియజేశారు.

గాంధీజయంతి ఉత్సవాల సందర్భంగా జైళ్ళనుంచి నేరస్తులనందరిని విడుదలచేసిన దృష్ట్యా ఆస్తులను దోచుకొనే కేసులు పెరిగాయని అన్నారు.

మొత్తం 14 హత్యా కేసులలో, రెండు కేసులలో సంబంధం గల వారికి శిక్ష విధించటం జరిగిందని, 8 కేసులు విచారణలో వున్నవని, ఒక కేసుతో సంబంధంగల వారిని నిర్దోషులుగా తీర్పు చెప్పటం జరిగిందని, రెండు కేసులు దర్యాప్తులో వున్నాయని, ఒక కేసుతో సంబంధంగల వ్యక్తి ఆత్మహత్య చేసుకోవటంవల్ల ఆ కేసును వదులుకోవటం జరిగిందని చెప్పారు.

గతనెలలో జైనదేవాలయంనుండి దేవతా విగ్రహాలను దొంగిలించిన బి. నారాయణను అరెస్టుచేయటం జరిగిందని, ఆయన నుండి రు. 3 వేల విలువగల వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. ఈవ్యక్తి మహారాష్ట్రకు చెందినవాడని అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వంచే కోరబడిన నూర్‌ఖాన్ అనే వ్యక్తిని అరెస్టుచేసి, ఆయన నుండి రు. 3 వేల విలువగల ఆస్తులను స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు.

ఒక షాపునుండి రు. 5 వేలను దొంగిలించిన యిద్దరు యువకులు ప్రతాప్‌రెడ్డి, యాదగిరిలను అరెస్టుచేసి, ఆ సొమ్మును స్వాధీనం చేసుకోవటం జరిగిందని అన్నారు. డిటెక్టివ్ సినిమాలను చూసి, డిటెక్టివ్ పుస్తకాలను చదివిన అనంతరం తాము నేరాన్ని చేశామని వారిద్దరూ పోలీసులకు తెలియజేశారు.

సంజీవరెడ్డి నగర్‌లో బంగారు ఆభరణాలు, ట్రాన్సిస్టర్లు, యితర వస్తువుల దొంగతనాలకు కారకులైన ఒక ముఠాను అరెస్టు చేయటం జరిగిందని చెప్పారు. ఈ ముఠాలోని వారంతా 6,8 సంవత్సరాల మధ్య వయస్సు గలవారేనని చెప్పారు.

అమెరికా రాయబారి "విచారం"

కొచ్చిన్, అక్టోబర్ 13

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరా చేయడం అమిత్రతపూర్వ[illegible]—అమెరికా రాయబారి కెన్నెత్ బి. కీటింగ్ నేడిక్కడ విచారం ప్రకటించారు.

జగ్జీవన్‌రామ్ ప్రకటనపై వ్యాఖ్యానించవలసిందిగా పత్రికలవారు అడుగగా ఈ విధంగా అన్నారు.

"జగ్జీవన్‌రామ్ అలాంటి వ్యాఖ్య చేశారో లేదో నాకు తెలియదు. అలా చేసివుంటే అది విచారకరం అని అన్నారు.

జనసంఘం యువకుల ప్రదర్శన

కీటింగ్ వుంటున్న హోటల్ ముందు జనసంఘం యువకులు 25 మంది నేడు ప్రదర్శన జరిపారు. అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అని నినాదాలు చేశారు. ఆయుధ సరఫరాకు వ్యతిరేకంగా యీ ప్రదర్శన జరిగింది.

దరోగా రాయ్ తొలగింపుకై డిమాండ్

(1 వ పేజీ తరువాయి)

వ్రాస్తున్నారు:

21 మంది కాంగ్రెసు శాసనసభ్యులు ఈరోజు ఉప[illegible] ప్రధాని, ఆర్థికమంత్రి చావన్‌కు ఒక మెమొరాండం సమర్పించారు.

పై ప్రతిపక్ష వర్గం ప్రభుత్వంతో 20 మంది శాసనసభ్యులు, కాంగ్రెస్‌తో 15 మంది శాసనసభ్యులు చర్చలు జరిపి [illegible] తెలిపింది.

కొంతమంది మంత్రులు అందరూ తీసుకొంటున్నారని [illegible] తెలిపారు.

ఈ అసమ్మతి వర్గం, యీ రోజు కాంగ్రెస్ అధ్యక్షుడు జగ్జీవన్‌రామ్‌ను కలుసుకొన్నారు.

దరోగా రాయ్‌ను తొలగిస్తే ప్రత్యామ్నాయం ఏమిటని ప్రధాని అడిగారు.

[illegible] వారందరూ [illegible] లేరని, [illegible] ముఖ్యమంత్రిపైన [illegible] తెలిసింది.

దరోగ ప్రసాదరాయ్ ఖండన

పై విషయంమీదవ్యాఖ్యానించవలసిందిగా పి. టి. ఐ. విలేకరి ముఖ్యమంత్రి దరోగా రాయ్‌ని అడుగగా, ఆయన రాజీనామా చేసే [illegible] లేదని అన్నారు.

ఆ విషయమై తీర్మానించేది కాంగ్రెసు అధిష్ఠానవర్గం అని అన్నారు.

తనపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవి, దురుద్దేశంతో చేసినవి అన్నారు. ఇవి [illegible] కల్పించబడినవని అన్నారు.

ఐ. రా. స. లో భద్రత ఏర్పాట్లు

[illegible] అక్టోబరు 14

ఐక్యరాజ్యసమితి రజతోత్సవాలకు హాజరయ్యే అంతర్జాతీయ నాయకులకు న్యూయార్క్ అధికారులు కట్టుదిట్టమైన రక్షణయేర్పాట్లు చేశారు. శాంతి భద్రతలను కాపాడగలమన్న ఆత్మవిశ్వాసంతో వారు వున్నారు.

న్యూయార్కు నగర పోలీసు [illegible] ఐ. రా. స. ప్రధాన కార్యాలయంతో సంబంధం గల అన్ని మార్గాలలో రక్షణ ఏర్పాట్లు చేశారు.

భవనం వెలుపల, లోపల ఐ. రా. స. భద్రతా సిబ్బంది, పోలీసు దుస్తులలోనూ సాధారణ దుస్తులలోనూ పోలీసులు వున్నారు.

ఐ. రా. స. సెక్యూరిటీ అసిస్టెంట్ చీఫ్ [illegible] రక్షణ [illegible] ఉద్దేశంతో [illegible] నియమించటం జరిగిందని అన్నారు.

కాబినెట్ హోదాలు గల 80 మంది, 40 దేశాల అధినేతల రక్షణకు 8వేల మంది పోలీసులను నియమించారు.

ఐ. రా. స. రజతోత్సవాలు [illegible] సోవియట్ యూనియన్ [illegible] అలెక్సీ కోసిగిన్, [illegible] ప్రధాని [illegible] న్యూయార్కు [illegible] ఐ. రా. స. భద్రతావాలంటీర్ల [illegible] తెరిపించింది.

అయితే బ్రిటన్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్, అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌లను, ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీకి రక్షణ ఏర్పాట్లు చేయటం అధికారులకు ఒక సమస్యగా తయారైంది.

రుమేనియా అధ్యక్షులు న్యూయార్క్ రాక

న్యూయార్క్, అక్టోబరు 13

అమెరికాలో రెండు వారాలపాటు పర్యటించే నిమిత్తం రుమేనియా అధ్యక్షుడు నికొలాయ్ చౌసెస్కూ నేడిక్కడికి వచ్చారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం రుమేనియా అధ్యక్షుడు అమెరికాలో పర్యటించటం యిదే ప్రథమం.

వచ్చే రెండు వారాల్లో రుమేనియా అధ్యక్షుడు, ప్రెసిడెంట్ నిక్సన్‌తో చర్చలు జరుపుతారు. ఐ. రా. స. రజతోత్సవాల సందర్భంగా ఐ. రా. స. సర్వప్రతినిధి సమావేశంలో ప్రసంగిస్తారు.

సావనీర్‌కు ప్రధాని సందేశం

రాజేంద్రనగర్, అక్టోబరు 14

పార్టీకి పుష్టి కలిగించేందుకు, తన విధానాలకు జీవం పోసేందుకు ప్రస్తుత ఎ. ఐ. సి. సి. మహాసభ ప్రయత్నిస్తుందని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

మహాసభ సందర్భంగా వెలువడిన సావనీర్‌కు సందేశం పంపుతూ, శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసువాదులు మార్పులను తీసుకరావాలని అన్నారు.

కాంగ్రెస నిర్మాణ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

మెరుగుకోసం విభాగంలో వారికి గౌరవప్రదమైన స్థానం ఏర్పరచేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయటం తమ బాధ్యతగా గుర్తించాలని శ్రీసంజీవయ్య అన్నారు.

దేశంలో పేద ప్రజలు సంవత్సరాల తరబడి తమ పేదరికం తొలగిపోగలదన్న ఆశాభావంతో ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే వారి ఓర్పుకైనా ఒక పరిమితి అంటూ ఉంటుంది. ఇన్ని పంచవర్ష ప్రణాళికలు వేసినా దేశంలో కోట్లాది ప్రజలకు ఉద్యోగ సదుపాయాలు కల్పించటం, పేదరికాన్ని రూపుమాపటం అనే ధ్యేయాన్ని చేరుకోవటం ఇంకా చాలా దూరంలో ఉంది. పేదరికం నిర్మూలనకు త్వరితచర్యలుగైకొనేందుకు ప్రభుత్వం, కాంగ్రెస్ సంస్థ బాధ్యత వహించాలి అని శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రణాళికా కార్యక్రమాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించేందుకు పార్టీ కార్యకర్తలు ప్రచారం సాగించాల్సి ఉంది అని ఆయన అన్నారు.

బొంబాయి ప్లీనరీ సమావేశంలో నాటి [illegible] అమలు పర్చేందుకు ప్రధాని శ్రీమతి గాంధి నాయకత్వాన చేపట్టబోయే చర్యలపై స్వార్థపర వర్గాలు దాడిచేసి వాటిని విరోధించే ప్రమాదం ఉందని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఈ స్వార్థపర శక్తుల గుట్టును పార్టీ కార్యకర్తలు బయటపెట్టాల్సి ఉందని శ్రీ సంజీవయ్య అన్నారు.

పార్టీని [illegible] చాలా బలమైనదిగా నిర్మించేందుకు, ప్రజాసహకారాన్ని పొందేందుకు ప్రజలలోకి వెళ్ళి కృషి చేయాల్సిందిగా శ్రీ సంజీవయ్య పిలుపు చేశారు.

తూత్తుకుడివద్ద భారజల కర్మాగారం

అణుశక్తి కమిషన్ పరిశీలన

మద్రాసు, అక్టోబరు 14

తూత్తుకుడి వద్ద భారజల కర్మాగారాన్ని నెలకొల్పాలన్న ప్రతిపాదనను అణుశక్తి కమిషన్ పరిశీలిస్తున్నది. రు. 17 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ కర్మాగారం సంవత్సరానికి 70 టన్నుల భారజలాన్ని ఉత్పత్తి చేస్తుంది.

ఇటీవల తూత్తుకుడి వద్ద ప్రారంభించిన మద్రాసు పెట్రోకెమికల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ సహకారంతో ఈ కర్మాగారాన్ని నెలకొల్పటం జరుగుతుంది.

ప్రాజెక్టును త్వరలో నెలకొల్పాలని భారత ప్రభుత్వం, అణుశక్తి శాఖ, పెట్రోలియం, రసాయనాల శాఖలు భావిస్తున్నాయి.

పాక్ ఎన్నికల నిబంధనావళి

రావల్పిండి, అక్టోబరు 13

ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ రహస్యాలను వెల్లడించరాదని, మత సంబంధమైన దూషణలను చేయరాదని, పోస్టర్ల ద్వారా ప్రత్యర్థులను అవమానించరాదని, నిర్దేశించిన మార్గాలద్వారా వూరేగింపులు జరపరాదని, బహిరంగ సభలలో ఎటువంటి ఆయుధాలను తీసుకరాకూడదని రాజకీయ అభ్యర్థులను కోరటం జరుగుతుందని పాకిస్తాన్ వార్తా సంస్థ నేడు తెలియజేసింది.

ఎన్నికల కమిషన్ రూపొందించే ఎన్నికల నిబంధనావళిలో ఈ విషయాలన్నీ వున్నాయి.

చైనాతో దౌత్య సంబంధాలకు ఆస్ట్రియా ప్రయత్నం

టోక్యో, అక్టోబరు 14

చైనాతో దౌత్య సంబంధాలు నెలకొల్పాలనే ఉద్దేశంతో ఆస్ట్రియా ప్రభుత్వం చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించిందని జపాన్ వార్తా సంస్థ క్యోడో తెలిపింది.

ఈ విషయం జపాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపినట్టు ఈ వార్తా సంస్థ ప్రకటించింది. అయితే ఆస్ట్రియా చైనాలమధ్య సంప్రదింపులు ఎప్పుడు ఎక్కడ జరుగుతున్నాయో మాత్రం ఈ సంస్థ పేర్కొనలేదు.

చైనాతో దౌత్య సంబంధాలను నెలకొల్పుకొనడానికి ఇటలీ, బెల్జియం దేశాలు సైతం సంప్రదింపులు కొనసాగిస్తున్నాయి.

తిరువనంతపురం [illegible] ఉన్నత పాఠశాలకు ప్రయోగశాల

తిరువనంతపురం, అక్టోబరు 14

పట్టణంలోని ఉన్నత పాఠశాలకు కజక్‌స్థాన్ నగర పాలక సంఘం ఒక అధునాతన పరికరాలు కలిగిన ప్రయోగశాలను బహూకరిస్తుందని తిరువనంతపురం మేయరు వాసుదేవన్ నేడిక్కడ వెల్లడించారు.

ఆరుగురు సభ్యులుగల ప్రతినిధివర్గానికి నాయకుడుగా వాసుదేవన్ ఈ మధ్య కజక్‌స్థాన్ సందర్శించారు. సోవియట్ యూనియన్‌లోని ఇతర ప్రాంతాలనుకూడా ఈ ప్రతినిధివర్గం దర్శించింది.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వాసుదేవన్, అక్కడి ప్రజల క్రమశిక్షణ తమని బాగా ఆకర్షించింది అన్నారు. అక్కడి నిరుద్యోగమేలేదు అని ఆయన చెప్పారు.

రిక్షా కార్మికులకు బ్యాంకుల రుణాలు

పిఠాపురం తాలూకా రిక్షా డ్రైవర్ల యూనియన్ విజ్ఞప్తి

పిఠాపురం, అక్టోబరు 13

జాతీయం చేయబడిన బ్యాంకుల నుండి రిక్షా కార్మికులకు వ్యక్తిగత హామీపై అప్పులు మంజూరు చేయాలని పిఠాపురం తాలూకా రిక్షా డ్రైవర్ల యూనియన్ ఒక తీర్మానంలో కోరింది.

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం తాలూకా రిక్షా డ్రైవర్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ చిట్టాడ చిన్న అధ్యక్షత వహించారు. కార్యదర్శి రిపోర్టును కోశాధికారి శ్రీ తలపాక తిరుపతి ప్రవేశపెట్టారు. రిపోర్టును సమావేశం అంగీకరించింది.

ఈ సమావేశంలో సంఘం యొక్క ప్రాముఖ్యం గురించి పలువురు ప్రసంగించారు. పెద్ద ఎత్తున సమీకరించి ఈ సమావేశం జరుపబడింది.

రిక్షా యజమానులు అద్దె రు. 1-10 బదులు రు. 2 వసూలు చేస్తున్నారని, ఈ అక్రమం నివారించబడాలని, కార్మికులు రు. 1-50లు మాత్రమే చెల్లించాలని తీర్మానించారు.

ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికైనది. శ్రీ చిట్టాడ చిన్న అధ్యక్షుడుగా, శ్రీ ఇమ్మడిశెట్టి సూర్యనారాయణ ఉపాధ్యక్షుడుగా, శ్రీ ఏడిద సత్తిరాజు కార్యదర్శిగా, శ్రీ అప్పారావు జాయింటు కార్యదర్శిగా, శ్రీ తలపాక తిరుపతి కోశాధికారిగా, మరో 11 మంది సభ్యులుగా కార్యవర్గం ఎన్నికైనది.

చెన్నరంగనిపాలెం పరపతిసంఘం సర్వసభ్య సమావేశం

భీమవరం, అక్టోబరు 11

భీమవరం తాలూకా చెన్నరంగనిపాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ ఏలేటి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

వెండ్ర బాబూరావు అధ్యక్షుడుగా, శ్రీ చెల్లబోయిన వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడుగా శ్రీ పాలా సత్యనారాయణ, కార్యదర్శిగా, డైరెక్టరుగా శ్రీ మల్లుల రంగయ్య, శ్రీ వెండ్ర భద్రయ్య బి. ఎ. రావు శ్రీ బి. కృష్ణమూర్తి పాలకవర్గంగా ఎన్నికైనారు.

చెన్నరంగనిపాలెం యువజనసంఘం సమావేశం

భీమవరం, అక్టోబరు 14

భీమవరం తాలూకా చెన్నరంగనిపాలెం యువజన మహాసభ ఈనెల 3 వ తేదీన జరిగింది. శ్రీ ఏలేటి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభలో కార్యదర్శి రిపోర్టు యిచ్చిన తర్వాత సమాధులు ప్రవేశపెట్టబడి ఆమోదించబడ్డాయి. సంక్రాంతికి యిప్పటినుండే వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ సంవత్సరంలో నూతన కార్యవర్గం ఎన్నికైనది.

శ్రీ వేండ్ర సోమయ్య అధ్యక్షుడుగా, శ్రీ చొక్కా అప్పారావు ఉపాధ్యక్షుడుగా, శ్రీ కొసవోలు వీరరాఘవులు కార్యదర్శిగా, శ్రీ వేండ్ర రంగారావు జాయింట్ కార్యదర్శిగా, శ్రీ మల్లుల వెంకట్రామయ్య కోశాధికారిగా, మరి ఆరు మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నిక అయింది.

ఖమ్మం సమితి ఆరెగూడెం పంచాయతీ ఎన్నికలు

గోకినేపల్లి, అక్టోబరు 13

ఖమ్మం సమితికి చెందిన ఆరెగూడెంలో యీ నెల 8 వ తేదీన పంచాయతీ ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌గా శ్రీ కొమ్మినేని అనంతరామయ్య, ఉపసర్పంచ్‌గా కె. చిన వెంకటప్పయ్య ఎన్నికయారు. జూన్ 7న జరగవలసిన పంచాయతీ ఎన్నికలు జరగకుండా హైకోర్టు స్టే ఉత్తరువు యిచ్చింది.

'దిండి వ్యవసాయ క్షేత్రాన్ని రైతులకు యివ్వాలి'

దేవరకొండ, అక్టోబరు 14

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలోని దిండి ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాన్ని అనుభవంగల రైతులకు వప్పగించి, అనవసరమైన వ్యయాన్ని తగ్గించుకోవలసిందిగా మాజీ శాసనసభ్యుడు శ్రీ వై. పైడయ్య ఒక ప్రకటన చేస్తూ యిలా తెలిపారు.

ఈ క్షేత్రంలో 85 ఎకరాల మాగాణి, 95 ఎకరాల మెట్టభూమి మొత్తం 180 ఎకరాలు వుంది. ఈ క్షేత్రంలో ఒక గెజిటెడ్ ఆఫీసరు, ఒక అసిస్టెంటు, ఒక గుమస్తా, ఇద్దరు ఫీల్డుమెన్, యిద్దరు కామ్‌గార్లు, ఒక స్టోర్‌కీపరు, ముగ్గురు బంట్రోతులు, ఒక వాచ్‌మెన్, ఒక ఆయిల్ ఇంజను డ్రైవరు పని చేస్తున్నారు. వీరందరికీ ప్రతినెల సుమారు రు. 3500 లు జీతాలు చెల్లించాలి. వీరుగాక, ఒక ట్రాక్టరు, కొంతమంది ఖలాసీలు కూడా వున్నారు.

అయితే, 180 ఎకరాల భూమిలో సగం భూమి మాత్రమే సాగుచేసి, మిగిలిన భూమి బీడుగా విడిచి పెడుతున్నారు. మొత్తంపైన నెలసరి రు. 5000 లు ఖర్చు పెడుతున్నా, ఎకరానికి 5, 6 బస్తాలకంటె ఎక్కువ పండటంలేదు. అందుచేత యీ భూమిని అనుభవంగల రైతులకు వప్పగించి, అధికాహారోత్పత్తికి తోడ్పడవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో బాబా అరెస్టు

విజయవాడ, అక్టోబరు 14

విజయవాడ టాక్సీ వర్కర్ల యూనియన్ కార్యదర్శి శ్రీ బాబాను సెప్టెంబరు 21 న పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్ళారు. ఆయనను వివిధ క్యాంపులలో వుంచి హింసిస్తున్నట్లు తెలుస్తూంది. పదిహేను రోజుల క్రితం అరెస్టు చేసి, ఇంతవరకు అరెస్టు చేసినట్లు ప్రకటించక పోవడం అతని [illegible] తెలియక పోవడం, కోర్టులో హాజరు పర్చక పోవడంవలన ఆయన బంధువులు ఆందోళన చెందుతున్నారు.

ప్రస్తుతం పార్వతీపురం పోలీసుస్టేషన్‌లో వుంచి హింసించుతున్నట్లు తెలుస్తున్నది. ఈయన పార్వతీపురంలో 170 మంది నక్సలైట్లపై పెట్టబడిన కుట్ర కేసులో ముద్దాయి.

కమ్యూనిస్టుపార్టీకి పెండ్లి కానుక

ప్రొద్దుటూరు, అక్టోబరు 14

ప్రొద్దుటూరు పట్టణంలోని దస్తగిరిపేట వాస్తవ్యుడు శ్రీ [illegible] తన కుమారుడి వివాహ సందర్భంగా తాలూకా కమ్యూనిస్టు సమితికి రు. 5/- కానుకగా యిచ్చారు.

కాంగ్రెసు సేవాదళ్‌కు నూతన నిబంధనావళి

శ్రీ యాదవ్ ప్రకటన

పాట్నా, అక్టోబరు 13

కాంగ్రెస్ సేవాదళాన్ని నూతన దృక్పథంతో పునరుద్ధరించ చేసేందుకు సంబంధించిన కొత్త ముసాయిదా నిబంధనావళిపై చర్చ జరిపే నిమిత్తం సేవాదళ్ ప్రధాన నిర్వాహకులు రేపు సమావేశమౌతారు.

కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు శ్రీ చంద్రశేఖర యాదవ్ సి. టి. ఐ. విలేకరితో నేడు మాట్లాడుతూ పై విషయం తెలియజేశారు.

పార్టీ సంకేతాలను ప్రజలకు తెలియజేయటానికి ఉద్యమంలో వున్నపుడు ప్రజలను సమీకరించేందుకు వీలుగా సేవాదళ్‌ను సమర్థవంతమైన కార్యనిర్వాహక శక్తిగా రూపొందించటమే కొత్త నిబంధనావళి ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలియజేశారు.

కుటుంబ నియంత్రణ శబ్ద సమానాయం విస్తరణకై సూచన

రాజేంద్రనగర్, అక్టోబరు 13

ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలు (దో యా తీన్ బచ్చే బస్) అనే నాటి ప్రచారం పొందిన కుటుంబ నియంత్రణ నినాదంలోని శబ్దములను పెంచాలని నేడు ఒక ఎ. ఐ. సి. సి. సభ్యుడు సూచించారు.

దానికి "అదికూడా ఒక భార్యతో మాత్రమే" (ఔర్ వహ్‌భీ ఏక్ హీబీబీసే) అనే వాక్యాన్ని చేర్చాలని బీహార్‌కి చెందిన ప్రతినిధి శ్రీ దార్యార్ అన్నారు.

కుటుంబనియంత్రణ నినాదంలో ఈ స్పష్టత లేని పక్షంలో, బహుభార్యా వివాహం ఆచరించే వర్గాలవారు నలుగురు భార్యలు చేసుకొని 12 మంది పిల్లలను కనే ప్రమాదం వున్నదని ఆయన అన్నారు.

దీనితో కుటుంబ నియంత్రణ లక్ష్యమే దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు.

కేరళ ఎన్నికలు: గుణపాఠాలు

(4 వ పేజీ తరువాయి)

నేడున్నది కొద్ది మెజారిటీ మాత్రమే. పైగా ఆ రాష్ట్రంలోనూ, దేశంలోనూ వున్న బలమైన స్వార్థపరవర్గాలు ఒకవైపునా, మార్క్సిస్టుపార్టీ మరొకవైపునా ఈ ప్రభుత్వం ముందుకు పోకుండా చేయాలనే ప్రయత్నం నిరంతరం చేస్తుంటాయనేదానికి సందేహంలేదు. ఇదిగాక ఐక్య సంఘటన ఎదుర్కొనే చిక్కులున్నాయి. ఆర్. ఎస్. పి. అఖిల భారత నాయకత్వం రాష్ట్రశాఖను ఐక్యసంఘటననుండి బయటికి లాగాలనే ప్రయత్నం చేసింది. కాని విఫలమయింది.

కాంగ్రెసు నాయకత్వంలో గూడా కమ్యూనిస్టు వ్యతిరేకులు కొందరు ప్రస్తుత పరిణామాలను [illegible] ఆ రాష్ట్రంలో యీ అభివృద్ధి [illegible] లేకపోలేదు.

కాని ప్రజలు ముందుంచిన కార్యక్రమం చిత్తశుద్ధితో త్వరితగతిని అమలు జరుపుకోవటం ద్వారానూ, ఈ కార్యక్రమ అమలులో వచ్చే ఆటంకాలను ప్రజాపరంగా ఎదుర్కొనేందుకు విశాల ప్రజాసమీకరణ చేయటం ద్వారానూ, ఐక్య సంఘటనను మరింత విస్తృతపరచి పటిష్టపరచటం ద్వారానూ ఐక్య సంఘటన ప్రభుత్వ భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. ఐక్యసంఘటన కార్యక్రమానికి కేరళ రాష్ట్ర కాంగ్రెసు ప్రకటించిన కార్యక్రమానికి సామ్యం ఉండటం ఈ సందర్భంగా ఎంతో ఉపయోగపడుతుంది. రెండిటికి గల ఐక్యత ఎక్కువ ఆధారంతో ముందుకు పోవలసివుంది.

కేంద్రంలో అధికారంలో [illegible] కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రజల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తుందనే భ్రమ కమ్యూనిస్టు పార్టీకి లేదు. అందుకు అనేక ఆటంకాలున్నవిషయం దృష్టిలో లేకపోలేదు. కాని ఆదే సందర్భంలో ఒక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా చేయ గలిగిందేమీ లేదని, కేంద్రంతో తలపడటం తప్ప గత్యంతరం లేదనే విధానం భావమూ కమ్యూనిస్టుపార్టీకి లేదు.

ప్రస్తుత రాజ్యాంగ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వానికున్న పరిమిత అధికారాలను యోగ్యంగా ప్రజలకు చేయగలిగింది గూడా వుందని గతంలో 8 మాసాల పరిపాలనలో రుజువు చేసింది.

భూ సంస్కరణల చట్టం అమలుద్వారా గ్రామీణ ప్రాంతాలలో వర్గ సంబంధాలలో మార్పు తీసుకరాగలిగింది. అవి అమలు జరిగిన కొద్దీ యీ మార్పు యింకా వస్తుంది.

ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి, కొన్ని పరిమితుల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి యీ అధికారాన్ని వినియోగించవచ్చు.

ప్రజాతంత్ర వర్గాలు తమ సంఘటిత బలాన్ని పెంపొందించుకుంటూ తమ పోరాట పటిమను వృద్ధి చేసుకోవటంలో తోడ్పడుతుంది.

ఉన్నపరిమితాధికారాలను ఉపయోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మార్పులు తెచ్చి పెట్టటంద్వారానూ, ప్రజాకమిటీల నేర్పరచి వారి చొరవను పెంచటంద్వారానూ ఈ మార్పును దోహదం చేయవచ్చు.

కాంగ్రెసులో చీలికఅనంతరం కేంద్రంలో నేడు ఏర్పడ్డ పరిస్థితికూడా కొంత సహాయపడుతుంది. కేరళ భూసంస్కరణలచట్టానికి రాష్ట్రపతి ఆమోదం వెంటనే లభ్యం కావటం దీనిని తెలియజేస్తుంది. రాష్ట్రానికున్న అధికారాలు, వనరులు పెంచుకునేందుకు కృషిచేయాలి.

అయితే ఒక విషయం చెప్పాలి. కేరళ పరిణామాలు దేశంలో ఒక కొత్తదారిని వెలుగులోకి తెచ్చాయి.

1967 వరకూ కాంగ్రెసు ఎదురులేని పరిపాలన సాగించింది. 1967 లో 8 రాష్ట్రాలలో ఓడిపోవటంతో ఆ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలేర్పడ్డాయి. ఇవి అనేక రూపాల్లో వున్నాయి. మద్రాసులో డి. ఎం. కె. ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబు రాష్ట్రాలలో జనసంఘంతో కమ్యూనిస్టు పార్టీ వరకూ కాంగ్రెసేతర పార్టీలన్నిటితో కూడిన ప్రభుత్వాలు. బెంగాల్, కేరళలో వామపక్షపార్టీల పాత్ర అత్యధికంగావున్న ఐక్యసంఘటన ప్రభుత్వాలు. ఒరిస్సాలో స్వతంత్రపార్టీ-జనకాంగ్రెసు ప్రభుత్వం.

ఈ ప్రభుత్వాలన్నిటికీ కాంగ్రెసు వ్యతిరేకత ప్రాతిపదిక. అయితే ప్రజల చైతన్య స్థాయి అది. కాంగ్రెసు పాలనపైన పెరిగిన అసంతృప్తి తీవ్రత ఫలితంగా ఏర్పడ్డ ప్రభుత్వాలు.

1969 మధ్యంతర ఎన్నికల అనంతరం ప్రజల దృష్టి ప్రధానంగా బెంగాల్, కేరళ మీద వుంది. ప్రస్తుత ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా వాటినే చూస్తూ వచ్చారు. మార్క్సిస్టుపార్టీ ఈ ఐక్యసంఘటనలు విచ్ఛిన్నంచేసి అప్రతిష్టపాలుచేసి ఆ ప్రభుత్వాల గొంతు నులమడంతో ఇదే ప్రత్యామ్నాయ మార్గమనే ప్రజల విశ్వాసం సడలించజేసింది.

1970 కేరళ ఎన్నికలతో కేరళలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులూ, వామపక్ష విచ్ఛిన్న శక్తులూ ఓడించి వామపక్ష ప్రజాతంత్ర శక్తుల సమైక్యత ప్రాతిపదిక మీద ఏర్పడ్డ ప్రభుత్వం ముందుకు వచ్చింది. కాంగ్రెస్‌లోని అభ్యుదయవాదులు ప్రభుత్వంలో పాల్గొనకపోయినా ఐక్యసంఘటన ప్రభుత్వానికి సహకారం యిస్తున్నారు.

ఈ మార్గం ఎలా వుంటుందో దేశంలోని ప్రజాతంత్ర వాదులంతా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రయోగాన్ని జయప్రదం చేయటంద్వారా భారతదేశ రాజకీయ పరిణామాలను వామపక్షంగా మొగ్గింపజేసి ముందుకు తీసుకుపోగలమని జాతీయ సమితి భావించింది. —(సశేషం)

అదనంగా 50 కుళాయిలకు విజ్ఞప్తి

పెద్దాపురం మున్సిపాల్టీచే

పెద్దాపురం, అక్టోబరు 14

ప్రస్తుతంవున్న 710 పబ్లిక్ కుళాయిలు గాక అదనంగా మరి 50 కుళాయిలను పర్మిషన్ యిప్పించవలసిందిగా ప్రజారోగ్య యింజనీరింగు శాఖను కోరుతూ పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం తీర్మానించింది.

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఈనెల 13 వ తేదీ జరిగింది. చైర్మన్ [illegible] అధ్యక్షత వహించారు.

మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి శ్రీ పుప్పాల వెంకటస్వామి, శ్రీ సానా పెదకాపు, శ్రీ బోగు వెంటయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పట్టణంలో ప్రజారోగ్యం గురించి ఏమాత్రం శ్రద్ధ వహించుటలేదని, పబ్లిక్ మరుగుదొడ్లలో కనీసం ఇసుక అయినా వేయుటలేదని, గ్యాంగు కార్మికులు అధికారుల ఇళ్ళల్లోనే పనులు చేయుటంతో [illegible] పోతున్నవని, రోడ్లు అధ్వాన్నంగా గోతులు పడి వున్నాయని శ్రీ రంగాల సత్యనారాయణ, శ్రీ చామిడి వెంకటరావు, శ్రీ గోడి [illegible] విశదంగా విమర్శించారు.

పశువులకు సర్రా గురకల వ్యాధి

—తిరువూరు తాలూకాలో

తిరువూరు, అక్టోబరు 14

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా యనికిపాడు, రామవరం, పెనుగొలను, [illegible] వద్దగల ముష్టికుంట్ల గ్రామాలలో పశువులకు గురకల వ్యాధి సోకింది. ఇందువలన అనేక పశువులు చనిపోతున్నాయి. ముఖ్యంగా యనికిపాడు గ్రామంలో రోజుకు 10 పశువులు చనిపోతున్నాయి.

అవయవాలు కుంజాసపోవటం, దడుసు పుట్టటం, మలమూత్రాలు ఆగిపోవటం ఈ వ్యాధి లక్షణంగా వుంది. ఈ వ్యాధికిమందు లేదని పశువుల డాక్టర్లు అంటున్నారు.

ప్రభుత్వం వెంటనే జబ్బు నివారణకు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

బస్సు ప్రమాదంలో యువకుని మృతి

పెద్దాపురం, అక్టోబరు 1

రాజమండ్రినుండి కాకినాడ వచ్చే పీజా రాను బస్సు సర్వీసు ఈ నెల 8 వ తేదీ సాయంకాలం పెద్దాపురం సమీపంలో శ్రీ నేతి దాలూరావు అనే యువకుని ఢీకొనటం వలన బలమైన గాయాలు తగిలాయి. కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా మరణించాడు. పెద్దాపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గనుల చట్టం 1952
ఓవర్‌మన్స్ సర్టిఫికెట్
అర్హతా పరీక్ష

ఓవర్‌మన్స్ సర్టిఫికెట్ అర్హతకు ప్రథమ క్వార్టర్లీ పరీక్షలు ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్, ధనబాద్‌లోను లేదా గుర్తించబడిన అభ్యర్థులకు జారీ చేయబడిన ఆథరైజేషన్స్‌లో ముందు కాలంలో తెలియబరచు స్థలాలలోను 15-2-1971 న జరుపబడును. ఫీజు 10 రూపాయలు. అక్షరాస్యుడైన ఏ వ్యక్తి అయినా సిర్దార్ మరియు [illegible] గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్ కలిగి వున్నచో ఈ పరీక్షకు హాజరగుటకు అర్హుడు. సిర్దార్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ మరియు ప్రథమ చికిత్స సర్టిఫికెట్లు లేనివారు దరఖాస్తు చేయరాదు. గ్యాస్ టెస్టింగ్ ప్రథమ చికిత్స సర్టిఫికెట్ల చెల్లుబడి వ్యవధి ఈ పరీక్ష జరుగు తేదీకి ముందే పూర్తి కారాదు.

ఒక అభ్యర్థి ఓవర్‌మన్స్ సర్టిఫికెట్ పరీక్షలో తప్పిన అభ్యర్థి తాను పరీక్ష తప్పిన తేదీ నుండి 6 నెలల కాలం వరకు మరల పరీక్షకు కూర్చొనుటకు అర్హుడుకాదు.

మైనింగ్ ఇంజనీరింగ్‌లో డిగ్రీగాని, డిప్లొమోగాని, కలిగిన అభ్యర్థులు 1957 గనుల నిబంధనావళిలోని 18 (1) నిబంధన ప్రకారం వ్రాత పరీక్షకు హాజరు కానవసరం లేదు. వ్రాత పరీక్ష అనంతరం తెలియజేయబడు తేదీన మౌఖిక పరీక్షకు ఈ అభ్యర్థులు హాజరు కావాలి. అటువంటి అభ్యర్థులు తమ ఒరిజినల్ డిగ్రీ లేక డిప్లొమా సర్టిఫికెట్‌ను తమ దరఖాస్తుకు జతపరచి పంపాలి. వ్రాత పరీక్షకు హాజరుకాకుండా గల రాయితీని తాము వినియోగించుకో దలచిందీ లేనిదీ స్పష్టంగా తెలుపవలెను.

పరీక్ష వివరాలు నిర్ణయించిన దరఖాస్తు ఫారాలు ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ కోల్ మైనింగ్ ఎగ్జామినేషన్ మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ధన్‌బాద్, ఈస్ట్రన్ రైల్వే వారి కార్యాలయాల నుండి పొందవచ్చును. నిర్ణీతఫారాలపై అన్ని వివరాలు పూర్తి చేసిన దరఖాస్తులు 1970 డిసెంబరు 17 వ తేదీగాని, అంతకుముందుగాని ఈ కార్యాలయానకు చేరునట్లు పంపాలి.

davp 592 (21)/70

రాజమండ్రి సెంట్రల్ జైలులో దుర్భర పరిస్థితులు: సంస్కరించాల్సిన ఆవశ్యకత

శ్రీ
వై. వి. కృష్ణారావు
అధ్యక్షులు, ప్రదేశ్ రైతుసంఘం

భూపోరాట సందర్భంగా ఏలూరు తాలూకా విజయరాయివద్ద నన్ను సెప్టెంబరు 21 వ తేదీన అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపటం జరిగింది. ఇదే సందర్భంగా భూపోరాట కార్యక్రమంలో ఏలూరు తాలూకాలోను, తాడేపల్లిగూడెం, పోలవరం, జంగారెడ్డిగూడెం, రాజమండ్రిలో అరెస్టు చేయబడిన మరో 83 మంది కమ్యూనిస్టు పార్టీ, రైతు, వ్యవసాయ కార్మిక నాయకులు, సామాన్య వ్యవసాయ కార్మికులు కూడా జైలుకు పంపబడ్డారు. మా అందరినీ జైలులోని 2 వ బ్లాకులో వుంచారు.

క్రిక్కిరిసి వున్న జైలు

మమ్మల్ని నిర్బంధించిన జైలు గదులు చాలా చిన్నవి. పొడవు 3½ గజాలు. వెడల్పు 2¾ గజాలు వున్నవి. అంటే గది విస్తీర్ణం 10 చదరపు గజాలుంటుంది. దీనిలో ఒక వైపున ఒక మనిషి పడుకొనేందుకు వీలుగా అరుగు లాంటిది కట్టబడివుంది. ఇటువంటి చిన్న గదిలో 5 గురిని, మరికొన్నింటిలో 6 గురు చొప్పున కూడా వుంచటం జరిగింది. పగటిపూటగానీ, లేదా రాత్రిపూట గాని ఒకరు అరుగు మీద, 4 గురు క్రింద పడుకోవాలంటే చాలాకష్టం. ఎటూ మెసలటానికి వీలులేదు. దీనికితోడు గుడ్డ, గోచీ అక్కడే వుంచుకోవాలి. అన్నం తినటానికి యిచ్చే మూకుడు, మంచినీళ్ళ కుండ, రాత్రిపూట మూత్రం చేయటానికి, మల విసర్జనకు రెండు ముంతలుకూడా అదే గదిలో వుంచుకోవాలి. మలవిసర్జన మాట అలా వుంచి, రాత్రిపూట మూత్రం చేయాలంటేనే మరుగు చోటు లేక చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది.

ఇంతమందిని యింత చిన్న గదిలో పడవేయుటం సరిగాదని, దానిలో తంటాలు పడటం కష్టమని నేనూ, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ కోండ్రు సుబ్బారావు జైలు అధికారుల దృష్టికి తెచ్చాము. ఒక్కొక్క గదిలో ముగ్గురు కంటె ఎక్కువ వుండటం ఏ పరిస్థితిలోనూ సాధ్యం కాదని తెలియజేశాం. దానికి వారు చెప్పిన సమాధానం మమ్మల్ని ఏమాత్రం సంతృప్తి పరచలేదు.

అన్ని గదులు, అన్ని బ్లాకులలోనూ యిదే పరిస్థితి వున్నదని ఒక్కొక్క గదిలోను 5 గురిని, 6 గురిని వుంచటం మామూలేనని జైలు అధికారులు చెప్పారు. బ్రిటిష్‌వారి హయాంలో 600 మందిని వుంచే జైలులో ఈ నాడు సగటున 1500 మందిని. ఒక్కొక్క పర్యాయం 2500 వరకు కూడా వుంచటం జరుగుతూంటదని మాకు చెప్పటం జరిగింది.

మేమున్న కాలంలో సగటు సంఖ్య 1800 లకు పైగానే వుంది. సెప్టెంబరు 30 వ తేదీన 1537 మంది ఖైదీలున్నారు. వీరిలో విచారణలో వున్న ఖైదీలు 475. దీనిలో దాదాపు 400 వరకు నక్సలైట్ ఉద్యమం పేరుతో అరెస్టు చేయబడిన వారున్నారు. వీరిలో కొందరిపై కేసులు పెట్టబడి, విచారణ జరుగుతున్నది. కానీ, అత్యధికులపై ప్రిలిమినరీ ఛార్జిషీటు దాఖలు చేయబడలేదు. వీరిలో కొందరు 9, 10 మాసాలు, మరికొందరు అంతకంటే ఎక్కువ కాలం నుండీ కూడా విచారణ వున్న ఖైదీలుగా జైలులో వున్నారు.

మట్టిమూకుళ్ళు, మంచినీళ్ళ లోటాలైనా లేనిస్థితి

మంచినీళ్ళు త్రాగటానికి ఒక్కొక్క గదిలో ఒకటి, రెండు లోటాలుమాత్రం యిచ్చారు. ప్రతి ఒక్కరికీ ఒకటి ఇవ్వాలని మేము కోరినా, లేవని సమాధానం యిచ్చారు. అందువల్ల ఒక్కొక్క లోటాతో ముగ్గురు నలుగురు నడుపుకోవలసి వస్తుంది. అన్నం తినటానికి మట్టి మూకుళ్ళకు బదులు అల్యూమినియం ప్లేట్లు ఎందుకు సప్లయి చేయకూడదని జైలు సూపరింటెండెంటును అడిగితే, అందుకు తగిన డబ్బులేదని చెప్పటం జరిగింది.

మరుగులేని మరుగుదొడ్లు

మాతోపాటువున్న, శిక్షపడిన ఖైదీలు కలుపుకొని 95 మందివున్న బ్లాకులో 6 పాయిఖానా దొడ్లున్నాయి. ఒక్కొక్కదానికి రెండడుగుల ఎత్తు, అడుగున్నర వెడల్పు వుంటుంది. లావుగావున్న మనిషి దీనిలో పట్టటం కష్టం వేరేగా చెప్పనక్కర్లేదు. ముందుభాగం ఖాళీగా వుంది. అందువల్ల యితర బ్లాకులనుండి వంటశాలకు, జైలు ఆస్పత్రికి అటువైపుగా వెళ్ళేవారికి వీటిలో [illegible] వుంటారు. 6 దొడ్లలో 6 గురు వెళ్ళినపుడు ఒకరికొకరి చేతులు తగులుతుంటాయి. ఒకరి కొకరు కనిపిస్తూనే వుంటారు. ముందునుంచి వెళ్ళేవారికి, ప్రక్కభాగాల్లో కూర్చున్నవారికి ఎవరికీ మరుగు లేదు. అంతా బహిరంగ ప్రదేశమే. 6 దొడ్లు వుండటం వల్లనే ఉదయంపూట పెద్ద క్యూ వుంటుంది. పైన చెప్పిన [illegible] భాగంలో చిప్పపెట్టబడి వుంటుంది. దీనిలోనే మలాన్ని విసర్జించాలి. అడుగున్నర ఈ మూకుళ్ళలోని మలాన్ని తీసి తోటీ పనిచేసే ఖైదీ ఒక డబ్బాలో వేస్తుంటాడు. ఆ డబ్బాలోని మలాన్ని మరొక పెద్ద పెరటంలో వేసి కావడి [illegible] ఖైదీలు మోసుకు పోతుంటారు. ఈ దృశ్యాన్ని చూస్తే ఎవరికైనా అసహ్యం కలుగకమానదు. 20 వ శతాబ్దం. 23 సంవత్సరాల కాంగ్రెసు పాలన తర్వాత కొనసాగుతున్న దారుణ పరిస్థితి యిది.

ఈ తోటీ పనిని శిక్షపడిన ఖైదీలలో వున్న హరిజనులకే అప్పగిస్తారు. ఇందుకు హరిజన ఖైదీ నిరాకరించడానికి వీలులేదట. ఈ పాయిఖానా దొడ్ల విషయం సూపరింటెండెంటుతో మాట్లాడితే అంతా నిజమేననీ, వీటిని మార్చవలసి వుంటుందని చెప్పారు. మరి మార్పు ఎప్పుడు జరుగుతుందో ఆయనకే తెలియదు.

అన్నంలో పురుగులు

ఉదయం 6-30 గంటలకు గంజి, 12-30 కి, సాయంత్రం 5-30 కి ఒక్కొక్క అన్నం ముద్ద యిస్తారు. ఉదయం పప్పుచారు, ఒక గ్లాసు మజ్జిగ యిస్తారు, సాయంత్రం కూరా, రసం వుంటుంది, అయితే అన్నం ముద్దలోనూ, పప్పుచారులోను పురుగులు పుష్కలంగా వుంటాయి. పప్పుచారు అతి పల్చగా వుంటుంది.

నేనూ, మరొక కామ్రేడ్ అన్నంలో పురుగులను ఏరి, జైలు అధికారులకు వరుసగా 3 రోజులు చూపించాము.

జాగ్రత్త తీసుకుంటామని చెప్పినా, పరిస్థితి యథాప్రకారంగానే తయారైంది. ఒకరోజు సాయంత్రం ఒక ముద్ద మాత్రం పెట్టించుకొని పురుగులు ఏరటం ప్రారంభించాం. ఆ ముద్దలో 7 పురుగులు వచ్చాయి. జైలు అధికారులు వచ్చేవరకు యితరులు ఎవరూ ముద్దలు పెట్టించుకోలేదు. అధికారులు వచ్చి తాము చూసిన ముద్దలో పురుగులు లేవని చెప్పారు. వారి ముందే మిగతా అన్ని ముద్దల్లో పురుగులు ఏరి చూపించాము.

వంటగాండ్ల బాధ్యతను పరిశీలించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా చెప్పారు. మాలో యిద్దరిని వంటగాండ్లను పర్యవేక్షణ చేయుకోమ్మని చెప్పారు. ఆ మరుసటి రోజునుండి పై విధంగా యిద్దరు కామ్రేడ్స్‌ను పంపాం. వారి కృషివల్ల పురుగులు కొంతతగ్గాయి. కానీ, ధాన్యం, కందిపప్పు చాలాకాలంగా నిల్వవున్నవి, తక్కువ రకానివి అయినందున పురుగులు తప్పటం లేదు. జైలులో ఎవరికి [illegible] ఈ పురుగులు [illegible].

ఖైదీల రేషన్ అపహరణ

ఖైదీలకిచ్చే రేషన్ పూర్తిగా వారికి చేరదు. జైలుస్టాఫ్ కొంత భాగం కాజేస్తారు. మిగిలినదే ఖైదీలకు వస్తుంది. ఇందులో మళ్ళీ కన్విక్టు వార్డర్ల పెత్తనం వున్నది.

వంట పాత్రలు

ఆహారాన్ని, కూర, చారు వగైరా, తీసుకువెళ్ళి ఖైదీలకు సప్లయి చేసే వంట పాత్రలు చాలా ఘోరంగా వున్నాయి. దాదాపు అన్ని పాత్రలు క్రిందభాగంలో చిల్లులు. చిల్లులకు గుడ్డలు పెట్టి వంట చేస్తుంటారు. పొయ్యిలో నీళ్ళు పడుతూ, పొయ్యి ఆరిపోతూ, అన్నం పొరిక ఉంటానో, లేక బాగా మెత్తబడి పోవటం జరుగుతుంది. చారు, మజ్జిగ తీసుకు వచ్చే యిత్తడిపాత్రలకు కళాయిబొత్తిగా లేదు. కొన్ని కళాయిలకు గొళ్ళాలసరిగా లేక, గుడ్డపీలికలు కట్టి తెస్తూ వుండటం దారిలో తెగి పడిపోయి పదార్థాలు క్రింద పడటం కూడా మామూలే.

వైద్య సౌకర్యాలు : డాక్టరు అమానుష వైఖరి

జైలులో సప్లయి అయ్యే నీరు, మున్సిపల్ పంపులనుండి వచ్చే నీరుకాదు. జైలు దానికి పంపుపెట్టి తోడినీరు సప్లయి అవుతుంది. ఈ నీటిలో సున్నం ఎక్కువగావున్నదని, బాగావెడిచేస్తున్నదని ఖైదీలు చెపుతున్నారు. ఈ నీటికి తోడు పురుగులతోవున్న ఒకపూట వుడికి, ఒక పూట వుడకని అన్నంముద్దలు, అనారోగ్యకరమైన పాత్రలలో వండబడిన వీటి వల్ల ఖైదీలకు ఎక్కువగా జిగటవిరేచనాలు, నీళ్ళ విరేచనాలు పట్టుకుంటాయి, ఆరోగ్యం త్వరగా దెబ్బతింటుంది.

పై కారణాలవల్ల జైలులో వైద్య సౌకర్యాలు సరిగ్గా వుండటం అవసరం, పగటిపూట ఒక డాక్టరు, రాత్రిపూట ఒక డాక్టరు వుండాలి. కానీరాత్రిపూటడాక్టరు రారు. కాంపౌండరు మాత్రమే వుంటాడు. ఈ జైలుకు సీనియర్ డాక్టర్ పాండురంగారావు అనే ఆయన. ఈయనకు ఖైదీలంటే పూర్తి నిర్లక్ష్యం. జబ్బుచేసి ఆస్పత్రికి వెళ్ళితే ఏదో కారణంచెప్పి చూడకుండానే పంపివేస్తుంటారు లేదా ఖైదీలను తీసుకు వచ్చిన వార్డెన్‌ను కోపగించుకుంటారు.

పోలవరం తాలూకాలో అరెస్టయి మా బ్లాకులోవున్న శ్రీ అడ్డేపల్లి రామయ్య 3 వ తేదీరాత్రి, శ్రీ దాసంపూడి సుబ్బయ్యకు 4 వ తేదీ ఉదయం జ్వరం వచ్చింది. పొట్ట ఉబ్బరించింది. వీరిని, మరికొందరిని తీసుకొని నేను 4 వ తేదీ ఆస్పత్రికి వెళ్ళాను. 4 వ తేదీ ఆదివారం. 'ఆదివారం సెలవు. నేను చూడను' అని వార్డెన్‌ను కసురుకొని, మమ్ముల్ని చూడకుండానే పంపివేశారు. 5 వ తేదీ ఉదయం ఫైలుకు వెళ్ళారు. ఫైలునుంచి తిరిగి వచ్చిన తరువాత పై యిద్దరిని తీసుకొని వెళ్ళటం జరిగింది, అయినను చూడ నిరాకరించారు. సాయంకాలం వస్తే ఆస్పత్రిలో చేర్చుకుంటానన్నారు. సాయంకాలం ఆయన అసలే రాలేదు. ఈ విషయం జైలర్‌కు రిపోర్టు చేశాను. ఈ డాక్టరు వైఖరి రోగుల ఎడల ఎంత అమానుషంగా వున్నదో యిక వేరుగా చెప్పాల్సిన అవసరంలేదు. డాక్టరు పాండురంగారావును అక్కడి నుండి బదిలీ చేయుటం అవసరం.

జైలు క్యాంటీను

జైలులో ఒక క్యాంటీన్ వుంది. దాని ద్వారా ఉదయం, సాయంకాలం కాఫీ టీ సప్లయి అవుతుంది. తన పేర డబ్బు వున్న ఖైదీలు కూపన్లు కొని క్యాంటీను కాఫీ, టీ తీసుకోవచ్చు. బీడీలు, సిగరెట్లు, చుట్టలు, సబ్బులు, టూత్ పేస్టు, బ్రష్ తదితరాలు కొనుక్కోటానికి కూడా వీలవుతుంది. ఈ ఏర్పాటు మాత్రం బాగుందని చెప్పవలసివుంది. ఖైదీలు బీడీల కొరకు అన్నం ముద్దలు అమ్ముకోవలసిన అవసరం వుండదు.

జైలులో 5 గురు మంగళ్ళు వున్నారు. వారికి నెలకు రు 130 లు వరకు ఇస్తారు. రోజుకు 8 గంటలు పనిచెయ్యాలి. నెత్తి గొరగటం, క్రాఫ్ చెయ్యడం, గడ్డం గొరగటం మంగళ్ళే చేస్తారు. 1600 మందికి ఈ 5 గురు చాలరు. అందువల్ల తలలు, గడ్డాలు బాగా మాసివుంటాయి.

ఇంక జైలులోని యితర పరిస్థితులు గురించి చాలా చెప్పొచ్చు. కాని ముఖ్యమైన విషయమేమంటే స్వతంత్రం వచ్చిన తరువాత కూడా జైలులోని పరిస్థితులు మారలేదు, చాలా అధ్వాన్నంగా వున్నాయని పైన వివరించాను, ఇంతేగాక ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 14 సంవత్సరాలైనా తెలంగాణా జైలు మాన్యువలే వేరు, ఆంధ్రప్రాంత జైలుమాన్యువలే వేరు. రాజకీయ ఖైదీలను, క్రిమినల్ నేరస్థులను వేరుచేయటంలేదు. రాజకీయ ఖైదీలను వేరుగా చూడటం అనేది చాలా అవసరం, లోగడ కాంగ్రెసు నాయకులు కూడా అంగీకరించినదే.

కానీ ఈ నాటికీ అనేక ఉద్యమాల సందర్భాలలో అరెస్టవుతున్న రాజకీయ నాయకులను, కార్యకర్తలను క్రిమినల్ ఖైదీలతో సమానంగా చూడటము జరుగుతున్నది. వాయిదాలకు తీసుకొని వెళ్ళేటప్పుడు తిరిగి తీసుకు వచ్చేటప్పుడు చేతులకు యినుప సంకెళ్ళు వేయుటం జరుగుతుంది. ఈ విషయాన్ని ప్రజాస్వామిక వాదులంతా గమనించి ఆందోళన చేయవలసి వుంటుంది.

జైలు పరిస్థితులను సంస్కరించాలి

జైలు పరిస్థితులను పూర్తిగా విచారించి, అవసరమైన సంస్కరణలను సూచించటానికి ఒక ఉన్నత కమిటీని నియమించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్టి సూచనలను వెంటనే అమలు జరపాల్సి వుంటుంది. అంతవరకు జైలులోని పై వివరించిన దుర్భర పరిస్థితులను సరిచేయ్యటానికి తక్షణ చర్యలు తీసుకోవటం అవసరం.

తెలుగులో
కొత్త సోవియట్ పుస్తకాలు

			పేజీలు	రు.పై
1.	చివ్వారి చిరుతలు	—ఎ. లాప్టెవ్	24	0-70
2.	మొనలి కాజేసిన సూర్యుడు	—చుకోవ్‌స్కీ	24	0-50
3.	కొమ్ముల గొర్రెపిల్ల	—ఎస్. హెచ్. టెయ్‌షెనాలియేవ్	24	0-80
4.	హనీకేక్స్ పెడతామా తాయం పెడతామా	—తల్యానామాప్రినా	24	1-00
5.	నిత్య జీవితంలో భౌతిక శాస్త్రం పార్టు II	—వై. పెరెల్మాన్	294	3.70
6.	అమ్మ	—యం గోర్కీ	391	3-00
7	నీలం నోట్‌బుక్	—ఇ. కజకేవిచ్	188	2-50
8.	సామ్రాజ్యవాదమూ-సోషలిజంలో చీలిక	—వి. ఐ. లెనిన్	24	0-30
9.	కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక	—కె. మార్క్స్‌ఫి ఎఫ్. ఎంగెల్స్	94	0-30

ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ — హైదరాబాద్
ADMARK

విశాలాంధ్ర

1970 అక్టోబరు 15 గురువారం

జింక్ శుద్ధి కర్మాగారం

ఆంధ్రదేశంలో ఏ పరిశ్రమను స్థాపించాలన్నా సవాలక్ష అభ్యంతరాలు రావటం మామూలైంది.

విశాఖలో ఉక్కు కర్మాగార స్థలనిర్ణయం ఇప్పటికీ ఒక సమస్యగానే ఉంది. కేంద్రబృందం, ఎట్టకేలకు గాజువాక, కణితి, బాల చెర్వుప్రాంతాన్ని నికరంగా ఎన్నిక చేసినట్లు తాజాగా వార్తలతే వెలువడ్డది. అయినా ధృవీకరణ లభించి పని ప్రారంభమయ్యేవరకు పూర్తిగా విశ్వసించటానికి వీలులేదు.

జింక్‌శుద్ధి కర్మాగారం విషయం ఇలాగేఅనిశ్చితంగాఉంది. ప్రస్తుతం రాజస్థాన్‌లోని జవార్ ప్రాంతంలో ప్రభుత్వ రంగంలో ఉన్న జింక్ శుద్ధి కర్మాగారం ఏటా 18 వేల టన్నుల జింక్‌ను శుద్ధి చేస్తున్నది. దేశంలో జింక్ వాడకం ఎక్కువౌతున్నది, ఏటా రు. 20 కోట్లమేరకు జింక్‌ను దిగుమతి చేసుకుంటున్నాము. ఈ పరిస్థితిలో కొత్త కర్మాగారాలను నిర్మించవలసిన అవసరం ఉంది.

కనుక మరో జింక్‌శుద్ధి కర్మాగారం, విశాఖపట్నంలో ప్రభుత్వరంగంలో ఏర్పరచాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

ఇందుకుగాను పోలిష్ నిపుణులు సవివరమైన ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశారు. ఏటా 30 వేల టన్నుల జింక్‌ను శుద్ధి చేయటానికి ఈ కర్మాగారం ఉపయోగపడ గలదని అంచనా. ముడి సరుకును దిగుమతి చేసుకోవటానికి విశాఖ అనువుగా వుంటుందనికూడా నిపుణులు అభిప్రాయ పడ్డారు.

ఇంత జరిగిన తర్వాత ఇప్పుడు ప్రణాళికా సంఘం ఈ పథకానికి అభ్యంతరం చెబుతున్నది.

విశాఖ కర్మాగారానికి రు. 24 కోట్లు పెట్టుబడి అవసరమౌతుందని, అంతఖర్చుపెట్టేదానికంటే దక్షిణాదిన అల్వాయిలోని ప్రైవేటు కర్మాగారం ఉత్పత్తిని విస్తరించటం మంచిదని వారి సలహా.

ప్రభుత్వరంగాన్ని విస్తరింపచేయాలని, అందునాప్రాంతీయ అసమానతలు తొలిగేవిధంగా పరిశ్రమలస్థాపన జరగాలని పదే పదే కేంద్రప్రభుత్వమూ, జాతీయాభివృద్ధిమండలి తీర్మానాలు చేస్తున్నారు. తీరా నిర్దిష్టచర్యలు తీసుకోవలసిన సమయం వచ్చేసరికి నిపుణులపేరుతో ఎవరో శుక్రాచార్యులు అడ్డుపడుతున్నారు.

అల్వాయిలోని ప్రైవేటు రంగం ఫ్యాక్టరీకి, విదేశీ పెట్టుబడి దారులకు భాగస్వామ్యం వుంది. కనుక ముడి సరుకు దిగుమతి సులభంగా జరుగుతుందని ప్రణాళికాసంఘం వాదన. ఈ వైఖరి అవమానకరం. బిర్లాటంట్లు చేయవలసిన వాదన ఇది. ప్రణాళికా పథంలో దేశాన్ని అభివృద్ధి చేసేందుకేర్పడిన ప్రణాళికాసంఘం చేయవలసిన వాదన కాదిది. ప్రణాళికా సంఘంలో ప్రయివేటురంగంఏజెంట్లున్నట్లు ఈఉదాహరణ స్పష్టం చేస్తున్నది.

ఆంధ్ర ప్రజలు ఈ వాస్తవాలను గమనించి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడితెచ్చి జింక్‌శుద్ధి కర్మాగారాన్ని సాధించుకోవలసి ఉంది.

8 వేల ఎకరాల బంజరు పంచాలి

భీమవరం తాలూకా బంజరు సాగుదార్ల మహాసభ తీర్మానం

భీమవరం, అక్టోబరు 14

తాలూకాలో వున్న 8 వేల ఎకరాల బంజరుభూములను వెంటనే తాలూకాలోని పేద ప్రజలకు పంచి, పట్టాలు మంజూరుచేయాలని భీమవరం తాలూకా బంజరు సాగుదార్ల మహాసభ కోరింది.

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం తాలూకా బంజరు సాగుదార్ల మహాసభ అక్టోబరు 5 వ తేదీన భీమవరంలో జరిగింది. శ్రీ యాళ్ళబండి పోలిశెట్టి అధ్యక్షత వహించారు. దాదాపు 350 మంది సభలో పాల్గొన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కంఖ సత్యనారాయణ ప్రసంగిస్తూ, తాలూకాలో బంజరుభూమి చాలావుందని, ఈ భూమినంతా పేదలు పొందేవరకు పోరాటాలు సాగించాల్సినదేనని చెప్పారు. ఈ పోరాటంలో కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం చేదోడు వాదోడుగా వుంటాయని చెప్పారు.

తీర్మానాలు

కొండాడలంక, లోవరగూటపాడు బంజరు భూముల లీజులను వెంటనే రద్దుచేసి ఈ భూములను పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని ఒక తీర్మానంలోకోరారు.

ఉప్పుటేరు పొరెస్టు భూములకు భూస్వాములు ఏర్పాటుచేసిన జాయింటు ఫార్మింగ్ సొసైటీలను రద్దుచేసి ఆ భూములను భూమిలేని పేదలకు పట్టాలు ఇవ్వాలని మరొక తీర్మానంలో కోరారు.

భూఆక్రమణ సందర్భంలో అరెస్టుచేసిన వార్ని బేషరతుగా విడుదలచేయాలని కూడా కోరారు.

సభానంతరం 400 మందితో ఊరేగింపు జరిగింది.

మండ్యాల శ్రీనివాసులు అభినందన సభ

ప్రొద్దుటూరులో

ప్రొద్దుటూరు, అక్టోబరు 14

సోవియట్ భూమికి ఎక్కువగా చందాలు చేర్పించి, సోవియట్ రష్యా పర్యటన బృందంలో సభ్యుడుగా వెళ్ళివచ్చిన యువ రచయిత, కళాకారుడు శ్రీ మండ్యాల శ్రీనివాసులకు స్థానిక ఇస్కస్‌శాఖఆధ్వర్యాన అభినందనసభ జరిగింది. సభకు పట్టణంలోని అన్నివర్గాలకు వృత్తులకు చెందినవారు ఈ సభకు వచ్చారు. స్థానిక ఇస్కస్ అధ్యక్షులు శ్రీ వేమయ్య అధ్యక్షతవహించారు. ఇస్కస్ కార్యదర్శి శ్రీ నంజీవరెడ్డి స్వాగతం చెప్పారు.

పలు సంఘాలు శ్రీ శ్రీనివాసులను పూలమాలలతో సత్కరించాయి. శ్రీ బి. సుబ్బారెడ్డి, శ్రీ వి. సదానందం, శ్రీ ఎ. శివరామశాస్త్రి శ్రీ శ్రీనివాసులును అభినందిస్తూ ప్రసంగించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ పై. ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో 10 వేల సోవియట్‌భూమి చందాలు చేర్పించి సోవియట్‌దేశ ప్రజా జీవితాన్ని ఈ ప్రాంత ప్రజలు తెలుసుకోవటానికి దోహదం చేసిన శ్రీ శ్రీనివాసులు కొనియాడారు.

శ్రీ మండ్యాల శ్రీనివాసులు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. సోవియట్ రష్యాలో సాధించబడిన అభివృద్ధిని వివరించారు. సోవియట్ రష్యా జీవితాన్ని గురించి సభికులడిగిన ప్రశ్నలకు ఆయన జవాబులు చెప్పారు.

జాతీయ సమితి తీర్మానాల వివరణ - 2

కేరళ ఎన్నికలు : గుణపాఠాలు

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ

గత వ్యాసంలో వివరించిన ఒక ప్రత్యేక రాజకీయ పరిస్థితులలో కేరళ మధ్యంతర ఎన్నికలు జరిగాయి.

కాంగ్రెసులో చీలిక అనంతరం అభివృద్ధినిరోధక శక్తులూ, అభ్యుదయశక్తులూ దేశవ్యాపితంగా తీవ్రంగా ఘర్షణపడుతున్న సమయంలో - రాజకీయ విభజన జరుగుతున్న సమయంలో - ఈ ఎన్నికలు జరిగాయి. మితవాద అభివృద్ధినిరోధకశక్తుల దాడి సన్నాహాలను తిప్పికొట్టేందుకు ప్రజాతంత్ర విప్లవోద్యమ ప్రయోజనాలను పరిరక్షించేందుకు దేశంలోని వామపక్ష ప్రజాతంత్ర శక్తులు కాంగ్రెసులో వున్నవారితో సహా సంఘటితమై పోరాడవలసిన అవసరం యెంతగానో వున్న సమయమిది.

కాని, వామపక్షమైన మార్క్సిస్టు పార్టీ, యస్. యస్. పి. లు ఈ బాధ్యతను విస్మరించి ప్రజాతంత్ర శక్తుల మధ్య ఐక్యంను భగ్నంచేసి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అభివృద్ధి నిరోధకవర్గాల కుట్రలకు సహాయపడుతున్నాయి. తమ ఒంటెత్తువిధానాలతోనూ, అవకాశవాద అవినీతికర ప్రవర్తనతోనూ ఐక్య సంఘటనల ప్రతిష్టనే దెబ్బకొట్టి కేరళ, బెంగాల్‌లో వాటిని విచ్ఛిన్నంచేసి ఆ ప్రభుత్వాల పతనానికి దారి తీశాయి.

తదుపరి కేరళలో ఏర్పడ్డ అచ్యుతమీనన్ ప్రభుత్వం ఐక్యసంఘటన కార్యక్రమాన్ని అమలు జరపబూనుకుంటే ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు "దయ్యంతోనైనా నెయ్యం నెరపుతాను"ని చెప్పిన నంబూద్రిపాద్ నిజంగానే అభివృద్ధి నిరోధక శక్తులతో చేతులు కలిపారు. ఎన్నికలలో సైతం వారితో పొత్తులకు సిద్ధపడ్డారు.

ఈ పరిస్థితులలో పార్టీని ఎదుర్కొన్న ప్రధాన సమస్య - అభివృద్ధి నిరోధక వర్గాల దాడిని వెనక్కి కొట్టాలంటే కేరళ ఎన్నికలలో వాటిని చావు దెబ్బ కొట్టాలి, మార్క్సిస్టుపార్టీ అవకాశవాద విచ్ఛిన్నకర విధానాలను దెబ్బకొట్టకుండా పై లక్ష్యం సాధించటం అసంభవం. ఈ రెండూ జరగాలంటే ఒక కనీస కార్యక్రమానికి కట్టుబడే మిత్ర వర్గాల నన్నిటినీ, అభ్యుదయ శక్తులనన్నిటినీ సమీకరించ వలసివుంది.

ఈ కృషిలో చాలా చిక్కులను ఎదుర్కోవలసి వచ్చింది.

ఐక్యసంఘటన కార్యక్రమాన్ని చురుకుగా అమలు పరిచినందున దానివల్ల తమ స్వప్రయోజనాలకు దెబ్బ తగిలిన అభివృద్ధి నిరోధక వర్గాలు మొత్తంగా ఐక్యసంఘటనను ఓడించాలని రంగంమీదికివచ్చాయి. మాటలు కోటలుదాటినా కాలు గడపదాటని అతిహీన వాగాడంబరాలవల్ల తమ ప్రయోజనాలకేమీ ప్రమాదం లేదని 31 మాసాల నంబూద్రిపాద్ పరిపాలన అనుభవంవల్ల వాళ్ళు తేల్చుకున్నారు.

అభివృద్ధి నిరోధకుల సమాయత్తం

ఆహార పదార్థాల టోకు వ్యాపారాన్ని ఫుడ్ కార్పొరేషన్ స్వాధీనం చేసినందువల్ల ఆ టోకు వ్యాపారులూ—

ప్రైవేటు అడవులను స్వాధీనం చేసుకుని పేదలకు పంచేందుకు పూనుకున్నందువల్ల వాటి యజమానులూ—

కాఫీ తోటలు జాతీయం చేసేందుకు నిర్ణయం తీసుకోవటంతో ఆ తోటల యజమానులూ—

జీడిపప్పు దిగుమతి కార్పొరేషన్ అధీనం చేయటంతో దిగుమతి వ్యాపారులూ—

కల్లు సారా కంట్రాక్టర్ల బకాయీలను లోపూచీ వ్యవహారంతో మార్క్సిస్టు పార్టీ మంత్రులు రద్దు చేస్తే దాన్ని కమ్యూనిస్టు పార్టీ బయటపెట్టి అడ్డుకున్నందువల్ల ఆ కంట్రాక్టర్లూ—

భూసంస్కరణల అమలుకు గట్టిగా పూనుకున్నందువల్ల భూస్వామ్యవర్గాలూ—

నిర్బంధ గ్రాట్యుటీ స్కీము అమలుకు పూనుకోవటంవల్ల పెద్ద పరిశ్రమాధిపతులూ—

వీరంతా ఐక్యసంఘటనకు వ్యతిరేకంగా నిలబడ్డారు.

తోటల యజమానులు కేరళ కాంగ్రెసుపై పెద్ద ఒత్తిడితెచ్చి ఐక్యసంఘటననుంచిదాన్ని చీల్చగలిగారు.

కేరళ కాంగ్రెసు - సిండికేట్‌ల మధ్య ఒడంబడికకు కృషిచేసి కృతకృత్యులయ్యారు.

ఈ రెండు పార్టీలకూ - మార్క్సిస్టులకూ మధ్య సర్దుబాట్లు సాధించారు.

మొదట కాంగ్రెస్ - సిండికేటు - కేరళ కాంగ్రెస్‌లను కలపాలని ప్రయత్నించారు. అది సాధ్యంకానప్పుడు కాంగ్రెసు, ఐక్యసంఘటనతో సీట్ల సర్దుబాటు జరగకుండా నివారించాలని చేతనైన ప్రయత్నాలన్నీ చేశారు.

కేరళలో కాంగ్రెసు నాయకత్వం అభ్యుదయ భావాలుగల యువకులచేతికి రావటంతో వారు గట్టిగా నిలబడటంవల్ల ఈకుట్ర సాగలేదు. ఐక్యసంఘటనకూ - కాంగ్రెసుకూ మధ్య సర్దుబాటు కుదిరింది. ఐక్యసంఘటన కార్యక్రమానికి దగ్గరగా వుండే ఒక కార్యక్రమంతో కాంగ్రెసుకూడా ఎన్నికల రంగంలోకి వచ్చింది

ఈ పరిణామాలవల్ల పైన చెప్పిన అభివృద్ధి నిరోధకవర్గాలు మార్క్సిస్టుపార్టీ సంఘటన - సిండికేటు - కేరళ కాంగ్రెసులకు పూర్తి మద్దతు నిచ్చాయి. తమ సర్వశక్తులనూ ధారపోశాయి. జాతీయ సమితిలో కేరళ ప్రతినిధులు ఈ వాస్తవాలను సోదాహరణంగా వివరించారు.

కేరళలో మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలు- సిండికెట్, స్వతంత్ర, జనసంఘం బలహీనంగా వుండటం వల్ల మార్క్సిస్టు పార్టీ మీదనే ఈ ఎన్నికలలో ఆధారపడ్డాయి. వారి పుణ్యమా అని అయిదుగురు తమ ప్రతినిధులను నెగ్గించుకోగలిగారు.

ఇండిపెండెంట్లుగా నిలబడినవారు ఎవరి బిడ్డలో వారి తల్లి తండ్రీ ఎవరో ఇప్పుడు తేలింది.

ఈ మితవాద అభివృద్ధి నిరోధక, వామపక్ష విచ్ఛిన్నకర శక్తుల కూటమిని ఎదిరించేందుకు ఐక్య సంఘటన - కాంగ్రెసు కలిసి సమిష్టిగానే ఎన్నికల పోరాటాన్ని జరిపాయి. ఇదొక పెద్ద రాజకీయ పోరాటంగానే జరిగింది.

ఈ పోరాటంలో అన్ని చిక్కులనూ ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీ తాను ఆశించిన రాజకీయ లక్ష్యాలను సాధించింది. అభివృద్ధి నిరోధక శక్తులకు చావు దెబ్బ తగిలింది.

అతివాద ఒంటెత్తు పోకడలకు, చీలిక వాదానికి, అవకాశవాద విచ్ఛిన్నపోకడలకు పరాభవం జరిగింది.

ఒక అభ్యుదయ కార్యక్రమ ప్రాతిపదికమీద వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను - కాంగ్రెసులో వున్న వారితో సహా- సమీకరించి సమైక్యపరచటం జరిగింది.

కమ్యూనిస్టుపార్టీ విధానాలకు విజయం

కమ్యూనిస్టు పార్టీ విధానానికి ఇదొక విజయం. మార్క్సిస్టు పార్టీ విధానానికి ఒక పరాజయం.

సీట్ల విషయంలోగూడా కమ్యూనిస్టుపార్టీ అంచనాలకు అనుగుణ్యంగానే ఫలితాలు వచ్చాయి. గత జాతీయ సమితి సమావేశంనాటికి కేరళ కాంగ్రెసు ఐక్యసంఘటనలోనే వుంది. అప్పుడు కాంగ్రెసుతో సర్దుబాట్లు కుదిరితే ఐక్యసంఘటనకూ, కాంగ్రెసుకూ కలిపి మెజారిటీ వస్తుందనీ, మార్క్సిస్టుపార్టీ కి సుమారు 40 సీట్లు రావచ్చుననీ కమ్యూనిస్టుపార్టీ కి 20 కి పైగా రావచ్చుననీ అంచనా వేసుకుంది. కేరళ కాంగ్రెసు చీలిపోయినా ఐక్యసంఘటన - కాంగ్రెసుకు కలిసి మెజారిటీ రావటం, మార్క్సిస్టుపార్టీ సంఖ్య మరింత తగ్గటం జరిగింది. కేరళ కాంగ్రెసు చీలిక వల్ల, నిర్మాణం పటిష్టవంతం చేసుకుని కొన్ని జాగ్రత్తలు తీసుకోని కారణంగా కమ్యూనిస్టుపార్టీ కి 3 స్థానాలు తగ్గాయి. కొద్ది జాగ్రత్తలు తీసుకుంటే మరొక ఆరెడు సీట్లు వచ్చి వుండేవి.

ఈ ఎన్నికలలో పార్టీలకు పోలైన ఓట్ల సంఖ్యను చూపి బలాబలాల పెరుగుదలను చెప్ప ప్రయత్నించటంకన్న గారడీ మరొకటి వుండదు.

1965 లో మార్క్సిస్టుపార్టీ, ముస్లింలీగ్, కేరళ కాంగ్రెసు, యస్. యస్. పి. కలిసి పోటీ చేశాయి. కాంగ్రెసు ఒకటిగా పోటీ చేసింది. కమ్యూనిస్టుపార్టీ, ఆర్. యస్. పి. కలిసి వున్నాయి.

1967 లో మార్క్సిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీ, ముస్లింలీగ్, తదితర వామపక్ష పార్టీలు ఐక్య సంఘటనగా ఉన్నాయి. కాంగ్రెసు, కేరళ కాంగ్రెసు విడివిడిగా పోటీ చేశాయి

1970 లో మార్క్సిస్టుపార్టీ, సంఘటన - ఐ. ఎస్. పి. కలిసి కేరళ కాంగ్రెసు, సిండికేట్, సంఘటనతో సర్దుబాట్లుచేసుకునిఒకవైపున నిలబడ్డాయి. జనసంఘం వీరితోనే వుంది. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఐక్యసంఘటన, కాంగ్రెస్ సీట్ల సర్దుబాట్లు చేసుకుని పోటీలో దిగాయి.

ఈ విషయాలను దృష్టిలో వుంచుకుంటే పార్టీలవారీగా ఓట్లు లెక్క తీసే ప్రయత్నం గారడీ గాక ఏమవుతుంది?

1965 లో, 1967 లో 133 సీట్లకు పోటీ చేసిన కాంగ్రెసు ఇప్పుడు 56 సీట్లకు పోటీ చేస్తే ఓట్లను బట్టి కాంగ్రెసు బలం అంచనా వేసుకోవటం కంటే ఆత్మవంచన మరొకటి వుండదు. ఈ విషయంలో మార్క్సిస్టుపార్టీ ప్రయత్నమంతా తన ఓటమిని కప్పిపుచ్చుకునేందుకే ననేది స్పష్టం.

మార్క్సిస్టుపార్టీ ఈ ఎన్నికల గుణపాఠం తీసుకోదలిస్తే దిగువ విషయాలు మనసు కెక్కించుకుంటే మంచిది

తన అతివాద ఒంటెత్తు విధానాలకూ, విచ్ఛిన్నకర పోకడలకూ తగిన ఫలితాలను పొందాననీ—

అవకాశవాద అపవిత్ర సహవాసాలు చేయటం వల్ల ప్రతిష్ఠ చెడ్డా, ఫలితం దక్కలేదనీ- మొగమోటానికి పోతే జరగవలసిందే జరిగిందనీ - భ్రూణహత్యకు పాల్పడినంత మాత్రంతో చేసిన పాపం పరిహారం కాదనీ- ఆ పాపం కప్పిపుచ్చుకునేందుకు రెండు కాంగ్రెసులలోనూ పోరాడతామని ఇప్పుడు చేస్తున్న దగా తీర్మానాలను ఎవరూ నమ్మరనీ —

ఇక ముందైనా మితవాద అభివృద్ధినిరోధకశక్తుల దాడిని ప్రతిఘటించి ఓడించటంలో వామపక్ష ప్రజాతంత్రశక్తులతో సహకరించి పనిచేయాలనే సక్రమ నిర్ణయానికి రావాలనీ- కేరళ ఎన్నికల అనుభవాలనుండి నేర్చుకోగలిగితే వారు ధన్యులు.

ఈమాత్రం వివేకం ఇంకా కలగలేదని వారి కేంద్ర కమిటీ తీర్మానాలవల్ల వ్యక్తమవుతోంది

పై విషయాలు చెబుతున్నామంటే మార్క్సిస్టుపార్టీ కి ప్రజాపునాది కదిలిపోయిందని చెప్పటానికి గాదు - అలాంటి అల్ప సంతోషం కమ్యూనిస్టుపార్టీ కి లేదు. అయితే అదే సందర్భంలో ఒక విషయం స్పష్టం చేయవలసి వుంది. మలబార్ ప్రాంతంలోని 4 జిల్లాలలో మార్క్సిస్టుపార్టీకి ఎదురులేని ప్రజాబలం వుండేది.అందులో ఒక్కపాల్ఘాట్ మినహా మిగతా మూడు జిల్లాలలో వారి బలం కుంచించుకు పోయింది. కమ్యూనిస్టు పార్టీ తన ప్రజాపునాదిని పెంచుకోగలిగింది. మార్క్సిస్టుపార్టీ శక్తినంతా వినియోగించి ప్రత్యర్థుల ఓటర్లను పోలింగుకుగూడా రాకుండా చేయాలనే ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం సాగలేదు. పాల్ఘాట్‌లో కొంతవరకూ చేయ గలిగినా అక్కడా మార్క్సిస్టుపార్టీ ప్రజా పునాదిలో గండిపడటం ప్రారంభమయింది. ఆ పార్టీ విధానాలు ఇప్పటిలాగానే కొనసాగితే ఇప్పుడేర్పడ్డ గండ్లు పెద్దవి కాకనూ తప్పదు, తీవ్రనష్టాలు గురికాకనూ తప్పదు. ఈ వాస్తవాన్నిగూడా గుర్తించే ఓర్పు, వివేకం ఆపార్టీ నాయకత్వానికి కలుగుతుందని నమ్మకం కుదరటంలేదు.

ప్రతిపక్షాల సహకారానికి అచ్యుతమీనన్ చేసిన విజ్ఞప్తికి నంబూద్రిపాద్ సమాధానమే దీనికి నిదర్శనం.

కేరళ ఎన్నికల ఫలితంగా తిరిగి అచ్యుత మీనన్ నాయకత్వాన ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెసు సహకారం వుంది, ప్రభుత్వాన్ని

(మిగతా 3 వ పేజీలో)

లేఖలు

బద్వేలుటౌన్లో విద్యుత్ సరఫరా లోపం

మహాశయా :

బద్వేలు టవున్ క్కూడా విద్యుత్ సరఫరా వుంది. కాని రోజూమధ్యలో కరెంటుపోవడం సర్వసాధారణఅంశంగావుంది. ఇక వీధుల్లోని దీపాలవిషయంలో ఒక వీధిలోవుంటే మరొక వీధిలో వుండవు. ఈ విషయమై పట్టించుకునే నాథుడే లేడు. ఒక్కొక్కసారి రెండు మూడు రోజులు వరుసగా దీపాలుండవు.

ఈ విషయమై విద్యుత్ ఉద్యోగులు, పై అధికార్లు శ్రద్ధవహించి ఇలాంటి అవకతవకలు జరగనీయకుండా చూడాలని కోరుతున్నాను.

ఇట్లు
అయ్యవారి సోమరాజుల వెంకటసుబ్బయ్య,
ప్రధాన కార్యదర్శి,
తాలూకా టీచర్సు గిల్డు, బద్వేలు.

విజయవాడలో పెరిగిన ఇళ్ళపన్నులు

మహాశయా :

విజయవాడలోని మొగల్‌రాజపురం కొండ ప్రక్క పోరంబోకు స్థలంలో నా ఇల్లు వున్నది. 1960 లో తాటియాకులతో వుండినప్పుడు ఆరు మాసాలకు రు. 2-50 లు, రెండు అర్థ సంవత్సరములకు కలిపి రు. 5 చెల్లించేవాడిని. 1962 లో నా ఇల్లు రెల్లుగడ్డితో పునర్నిర్మించుకున్నప్పుడు 6 మాసములకు 48 రూపాయలు చొప్పున పన్ను విధించి అప్పీలు చేసుకోమన్నారు. అప్పీలు చేసుకుంటే టైమైపోయింది అన్నారు. ఆ రేటుతో వున్న ఆ టాక్సు చెల్లించలేక బకాయిపడి వున్నాను. ఇప్పుడు మరల ఆరు మాసాలకు రు. 54 లు అనగా సంవత్సరమునకు 108 లు చెల్లించమని అడుగుతున్నారు. అడ్డగోలుగా యీ టాక్సులు యిలా పెంచడమెందుకు.

ఇది ఏవిధంగా చూచినా అన్యాయపు పద్ధతి కాదా? ఇందుకు సంబంధించిన అందరు ఆలోచించగలరని కోరుతున్నాను.

ఇట్లు,
గరిమెళ్ళ మధుసూదనరావు
మొగల్‌రాజపురం.

ఉయ్యూరులో బాలికల హైస్కూలు ఆవశ్యకత

మహాశయా !

ఉయ్యూరు జనాభా 20 వేలకు పైగా ఉన్నది. ఆసియాలో ప్రథమస్థాన మాక్రమించిన బ్రహ్మాండమైన చక్కెరమిల్లు కూడా ఉన్నది. అంగట్లో అన్నీఉన్నాయ్ అల్లుడి నోట్లో శని అన్నట్లు ఉన్న పాలిటెక్నిక్ ఊడిపోయినది జిల్లాలోని మేజరు హైస్కూళ్ళలో ఉయ్యూరు పరిషత్ హైస్కూలు ఒకటి. దీనిలో విద్యార్థులకు సీట్ల కొరత కూడా ఏర్పడినది. యిట్టి పరిస్థితులలో ఆడపిల్లల హైస్కూలు ఎంతైనా అవసరమున్నది. గండిగుంట, యాకమూరు, గరికపర్రు, వీరపల్లి, పొట్లపాడు, కడవకొల్లుగ్రామాలనుండి, విద్యార్థులు వుయ్యూరు హైస్కూలుకు వస్తారు.

ఉయ్యూరులోనే సి. బి. యం. అప్పర్ ప్రైమరీ స్కూలు ఒకటి ఉన్నది. గత 10 సంవత్సరాలనుండి సి. బి. యం వారు ఉయ్యూరులో గరల్సు హైస్కూలు పెట్టవలయునని ప్రయత్నం చేయుచూ ఆఖరుకు సి. బి. యం. కన్వెన్షన్ వారిచే ఉయ్యూరులోని అప్పర్ ప్రైమరీ స్కూలు అప్‌గ్రేడ్ చేసి మూయుటకు అనుమతి నాడా యిచ్చారు.

ఈ సి. బి. యం. స్కూలుకు చక్కటి పక్కా బిల్డింగ్స్, గ్రౌండ్సు, ఆటస్థలం, హాస్టలు వంటి మొదలగు అన్ని ఆధునిక సౌకర్యాలున్నాయి. ఉయ్యూరు పరిసర గ్రామాల్లో ఎక్కడా గరల్సు హైస్కూలు లేదు. కాన పట్టణ ప్రముఖులు, పరిసర గ్రామస్తులు ఆందోళనచేసి ఉయ్యూరు పరిసరాల్లో ఆడపిల్లల హైస్కూలులేని కొరత తీర్చాలని కోరుతున్నాను.

ఇట్లు,
శివరావు. [illegible]
ఉయ్యూరు.

కావేరి జలాలపై సరికొత్త ఒప్పందానికి కేరళ డిమాండ్

తిరువనంతపురం, అక్టోబరు 13

కావేరి నదీజలాల వివాదంపై సరికొత్త ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని, 1924 సంవత్సరంలో కుదుర్చుకొన్న మద్రాసు-మైసూరు ఒప్పందాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని నిన్న జరిగిన చర్చలలో కేరళ ప్రభుత్వం డిమాండ్ చేసిందని కేరళ మంత్రి శ్రీ దివాకరన్ నేడిక్కడ విలేకరులకు తెలియచేశారు.

కావేరీనదీజలాల వివాదంపై జరిగిన చర్చల్లో కేరళ ప్రభుత్వం తరఫున కేరళ నీటిపారుదల శాఖమంత్రి శ్రీ దివాకరన్ పాల్గొన్నారు.

ఆ సమస్యపై సరికొత్త ఒప్పందం కుదిరినదాకా, ఏ రాష్ట్రంలోని పథకాల కోసం కాని నీటిని మంజూరు చేయరాదని తాము ఆ చర్చల్లో విజ్ఞప్తి చేశామని ఆయన తెలియచేశారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

ఇంఫాల్, అక్టోబరు 13

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలపాటు పొడిగిస్తారని ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ మేరకు అక్టోబరు 15 వ తేదీన న్యూఢిల్లీనుంచి ఒక అధికార ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నారు.

సంవత్సరం క్రితం మణిపూర్‌లో కాంగ్రెస్ మంత్రివర్గం కూలిపోయిన ఫలితంగా ప్రెసిడెంటు పాలన విధించడం జరిగింది.

సోవియట్ కాస్మాస్ 371 ప్రయోగం

మాస్కో, అక్టోబరు 13

నేడు కాస్మాస్-371 ని ప్రయోగించామని సోవియట్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈఉపగ్రహాన్ని ఏఉద్దేశంతో ప్రయోగించిందీ ఇంకా వెల్లడించలేదు.

భూమధ్య రేఖకు 74 డిగ్రీల దూరంలో ప్రయోగించబడిన ఉపగ్రహం భూమిపై 780-754 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తోంది.

తాత్కాలిక భృతి చెల్లింపుకై డిమాండ్

గుంటూరు డివిజన్ ఆర్. టి. సి. కార్మికుల సభలో

హైదరాబాద్, అక్టోబరు 14

ఆర్. టి. సి. గుంటూరు డిపో కార్మికుల సభ ఈ నెల 12 న గుంటూరు డిపోడిప్యూటీ కన్వీనరు శ్రీ బషీరుల్లా అధ్యక్షతన జరిగింది. ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ తాత్కాలిక కార్యదర్శి శ్రీ వై. వి. రావు ప్రసంగించారు.

అక్టోబరు 8 వ తేదీన యూనియన్ ప్రతినిధివర్గం కార్పొరేషన్ ఉపసంఘంతో జరిపిన చర్చలపై ఆయన వివరించారు. ఆర్.టి.సి. ఉద్యోగుల వేతనాలను పునర్నిర్ణయించవలసివున్నా, తాత్కాలిక సహాయం ఎంత ఇచ్చేదీ ఉపసంఘం బయటపెట్టలేదు. క్లరికల్ సిబ్బంది వేతనాలను రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలతో సమంగా పెంచేందుకు ఉపసంఘం యోచిస్తున్నట్లు ప్రతినిధివర్గం పసిగట్టింది. లోగడ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్, ఎ. ఐ. టి. యు. సి. నిరాకరించిన కేంద్ర వేతనసంఘ సిఫార్సుల మేరకు క్లరికల్ సిబ్బందికి, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లకు మైసూరు రాష్ట్రంలో మాదిరిగాను వేతనాలు యిస్తాము. అయితే యీ పద్ధతి ఏ మాత్రం మంచిదికాదు. 1952 సంవత్సరంలో అప్పుడున్న హైదరాబాదు ప్రభుత్వం ఆర్. టి. సి. ఉద్యోగుల వేతనాలను రాష్ట్రస్థాయి వేతనాలకు తగ్గించాలని ప్రయత్నించింది. 1957 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అప్పటి మద్రాసు ప్రభుత్వం ఇస్తున్న వేతనాలకంటె అతి తక్కువ వేతనాలను నిర్ణయించింది, దానితో కార్మికులు పోరాటం జరిపి, తమ మామూలు వేతనాలు నిలబెట్టుకున్నారు. ఇప్పుడు ఉపసంఘంకూడా అదే పద్ధతిలో ఆలోచిస్తున్నట్లు కనబడుతోంది. ఆర్. టి. సి. సంస్థలో యిటువంటి వైఖరులు కొనసాగడానికి కార్మికులు అంగీకరించరు.

యూనియన్ మెమోరాండంలో పేర్కొన్న విధంగా, తాత్కాలిక భృతి రు. 35/- ఇవ్వడం న్యాయసమ్మతమేనని, ఉపసంఘాన్ని ప్రతినిధివర్గం ఒప్పించింది దీపావళికి ముందే, మే నెల 1 వ తేదీనుండి లెక్కకట్టి తాత్కాలిక భృతిచెల్లించవలసిందిగా యూనియన్ ప్రతినిధివర్గం కోరింది.

కొద్ది రోజులలో ఉపసంఘం సమావేశం అయి, యూనియన్‌తో వివిధ అంశాలపై చర్చించవచ్చునని భావిస్తున్నాం. ఈ సమస్యపై ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా దీవళిముందుతాత్కాలికసహాయంచెల్లించేందుకు ఏటుగాయూనియన్‌తోచర్చలుజరుపవలసిందిగా ఉపసంఘానికి వై. వి. రావు విజ్ఞప్తిచేశారు. వేతన పునర్నిర్ణయ సమస్యపై యూనియన్‌తో ద్విపక్ష చర్చలు జరిపి నిర్ణయించ వచ్చునని తెలిపారు.

ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ సి. కృష్ణమూర్తి కూడా తర్వాత మాట్లాడారు. గుంటూరుడివిజన్‌లోని 8డిపోల నుండి ప్రతినిధులు యీ సమావేశానికి హాజరయ్యారు.

ఇంక ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా తాత్కాలిక సహాయం సమస్యను పరిష్కరించి దీపావళిముందే చెల్లించవలసిందిగా కోరారు. వేతన స్కేళ్ళ పునర్నిర్ణయం చేయవలసి వుండగా, తాత్కాలిక భృతిపైయూనియన్‌తో సంతృప్తికరమైన పరిష్కారానికి రాకపోతే, ఉద్యోగులు త్వరలో ప్రత్యక్షచర్యకు పూనుకోకతప్పదని, అందుకు అనుగుణంగా యూనియన్ నిర్ణయిస్తుందని అన్నారు.

హుజూర్‌నగర్ తాలూకా మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం

హుజూరునగర్, అక్టోబరు 14

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ హుజూరునగర్ తాలూకాశాఖ సర్వసభ్య సమావేశం ఈనెల 7 వ తేదీన శ్రీ టి. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది.

జిల్లా యూనియన్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ సైదులు జిల్లాలోని పరిస్థితులను వివరించారు.

కార్మిక సమస్యలపై యూనియన్ ద్వారా ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరప కూడదని వైద్యశాఖ అధికారి ఇచ్చిన మెమోపై జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు మహమ్మద అబ్దుల్ ఖాదర్ ప్రసంగించారు.

తర్వాత శ్రీ యుతులు జయపాల్ అధ్యక్షులుగా, శ్రీమతి దేవసహాయం, మహమ్మద్ మహబూబ్‌అలీ ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా సి. హెచ్. సీతారాములు, సహాయ కార్యదర్శులుగా శ్రీమతి బి. నావ, టి. లక్ష్మయ్య, కోశాధికారిగా సుమతిదేవమ్మ, మరో 11 మంది కార్యవర్గ సభ్యులతో కొత్త వర్గం ఎన్నికైంది.

28 మంది అరెస్టు

ఇల్లెందు తాలూకాలో భూపోరాటం సందర్భంగా

ఇల్లెందు, అక్టోబరు 14

ఇల్లెందు తాలూకా రేపల్లెవాడలో భూఆక్రమణ పోరాటం సందర్భంగా ఈ నెల 8 వ తేదీన 28 మందిని అరెస్టుచేశారు.

మామిడిగూడెం, మిట్టపల్లి గ్రామాలలో పేద కోయలు శ్రీ ఈసం వీరయ్య నాయకత్వాన గత నెల 30 న అడవి బంజరు ఆక్రమించారు.

పూనపల్లెలో కోయలు, హరిజనులు, శ్రీ కె. రాములు నాయకత్వాన 200 ఎకరాలు అడవిబంజరు ఆక్రమించి పొదలు కొట్టివేసుకొంటున్నారు.

శ్రీ ఈసం వీరయ్య నాయకత్వాన పెటాను చెలక, లింగన్నగూడెం, మొక్కపాడు, ఎర్రాయిగూడెం, తండా మద్దిరాల గ్రామాలలో సుమారు 4000 ఎకరాల అడవిబంజరు ఆక్రమించి వున్నారు.

ఎర్రబాలెం పేదల ప్రదర్శన

మంగళగిరి, అక్టోబరు 13

గుంటూరు జిల్లా ఎర్రబాలెంనుండి సుమారు 100 మంది పేదలు ఊరేగింపుగా వచ్చి, తమకు ఇళ్ళ స్థలాలు ఇవ్వవలసిందిగా కోరుతూ మంగళగిరి డిప్యూటీతహశీల్దారుకు మెమొరాండం ఇచ్చారు.

ఊరేగింపుకు శ్రీయుతులు గుజ్జులపూడి కోటేశ్వరరావు (తాలూకా భూపోరాట కమిటీ సభ్యుడు), ఆకుల కృష్ణమూర్తి, తోట వెంకటేశ్వర్లు, కొసూరి భవనారుషి నాయకత్వం వహించారు. (వి. వి.)

యువకునిపై దాడి

పెద్దాపురం తాలూకా కొండపల్లిలో

పెద్దాపురం, అక్టోబరు 14

పెద్దాపురం తాలూకా కొండపల్లి గ్రామకాపురస్తుడు శ్రీ కోటమరెడ్డి రామకృష్ణ (18 సంవత్సరాలు) నిద్రిస్తుండగా ఏదో పని వుందని తీసుకువెళ్ళి శ్రీ అరుగుల చక్రయ్య శ్రీ తోకనాటి కొండయ్య అనువారలు కర్రలతో చితకగొట్టారు, స్పృహ లేకుండా వుండగా కొందరు అతన్ని ఇంటికి తీసుకెళ్ళి అప్పచెప్పారు.

ఈ విషయమై పెద్దాపురం పోలీసులకు రిపోర్టు ఇవ్వబడింది.

దెబ్బలుతిన్న శ్రీరామకృష్ణను పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పటం జరిగింది కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రామచంద్రపురంలో ప్రెస్ కార్మికుని మృతి

రామచంద్రపురం, అక్టోబరు 14

తూర్పుగోదావరిజిల్లారామచంద్రపురంలో ప్రెస్ కార్మికుడు శ్రీ వాసపల్లి గడ్డియ్య ఈ నెల 5 వ తేదీన మృతిచెందారు. శ్రీ గడ్డియ్య కమ్యూనిస్టుపార్టీ అంటే అమితమైన అభిమానం కలిగి వుండేవారు,

పట్టణ కమ్యూనిస్టుపార్టీ తరఫున ఆయన కుటుంబానికి సానుభూతి తెలియచేయడమైనది.

తూర్పు గోదావరి జిల్లాలో కుటుంబ నియంత్రణ శిబిరాలు

పెద్దాపురం, అక్టోబరు 14

తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి, వూబలంక, పెద్దాపురం, అనపర్తి వగైరా గ్రామాలలో జిల్లా కుటుంబ నియంత్రణాధికారి కుటుంబ నియంత్రణ శిబిరాలు ఏర్పాటు చేశారు. వీరుప్రతి కేంద్రానికి వెళ్ళి విధిగా పరిశీలనచేస్తున్నారు, ఇప్పటికిమొత్తం 2500 ఆపరేషన్లు శిబిరాల్లో చేసినారు.

భారీ వర్షాలతో విపరీత నష్టం

—పెద్దాపురంలో

(విశాలాంధ్ర విలేకరి)

పెద్దాపురం, అక్టోబరు 14

ఈ నెల 10 వ తేదీన కురిసిన భారీ వర్షాలవలన పెద్దాపురంలో తీవ్ర నష్టం సంభవించింది. చెరువులకు గండ్లు పడ్డాయి.

భారీ వర్షాల వలన గోరికోనేరు, కాసిరాజు చెరువు, కొత్త కాలువకు గండ్లు పడినందున నాగమ్మ పేట, ఏ.రాజాపేట, తిమ్మరాజుపేట వగైరాచోట్ల ఇళ్లు జలమయమైనవి. దాదాపు 10 ఇళ్ళు కూలిపోయినవి.

పెద్దాపురం ఆర్, డి వో. తహసిల్దారు ముంపునకుగురైన ప్రాంతాన్ని పరిశీలనచేసి గండ్లు పూడ్చుటకు వెంటనే చర్యలు తీసుకొన్నారు. చెరువు గండి పడుటవలన మెయిన్‌రోడ్డు పైవున్న శ్రీ సుబ్బారావు అద్దెకు కొట్టులో నీరు ప్రవేశించి 4 వేల రూపాయల ఖరీదుచేయు బట్టలు తడిసిపోయినవి. కొత్త కాలువకు ఎర్నంటి కూడా పూడిపించారు. మున్సిపల్ ఛైర్మన్ జలమయమైన ప్రాంతాన్ని పరిశీలించారు. వరద ముంపునకు గురైన వారికి ఒక్కొక్కరికి ఆర్. డి. వో. గారు రు. 20 ఇప్పటుకు లిస్టు తయారుచేసి పంచారు.

భూమిలేని పేదలకే ప్రభుత్వ బంజర్లన్నిటినీ పంచాలి

ఎ. ఐ. సి. సి లో శ్రీకృష్ణకాంత్ సవరణ

రాజేంద్రనగర్, అక్టోబర్ 13

భూమిలేని పేదలకు ప్రభుత్వ బంజరుభూములన్నింటినీ పంచాలని- ఎ.ఐ.సి.సి.కి సమర్పించిన ఆర్థికతీర్మానానికి నేడు యంగ్‌టర్క్ నాయకుడు శ్రీ కృష్ణకాంత్ సవరణ ప్రతిపాదించారు. ఇది జరిగినపుడే సస్యవిప్లవం సాధ్యపడుతుందని ఆయన స్పష్టపరిచారు.

దున్నేవాడికే భూమిపై హక్కు అనే సూత్రం న్యాయశాస్త్రరీత్యా అంగీకరించబడలేదని. అక్రమంగా ఆక్రమించుకున్న భూస్వాములకు చెందిన భూములను సాగు చేస్తున్న లక్షలాది భూమి లేని పేదలకు యివ్వడం మినహా జీవన భృతికి మరో గత్యంతరం లేదని ఆయన అన్నారు.

తీర్మానాలను ఆమోదించడం ఒక ఎత్తు, వాటిని అమలుపరచటం మరో ఎత్తు. తీర్మానాలలోని హామీలు ప్రోత్సాహకరంగా వున్నప్పటికీ వాటికి అనుగుణంగా ప్రజల నుంచి ఒత్తిడి రాకపోతే అవి నిరర్థకంగా వుండిపోతాయని ఆయన అన్నారు.

పెట్టుబడిదారీవిధానాన్ని, ఇంకా మత, కుల, అభివృద్ధి నిరోధక శక్తులను అంతమొందించే నిమిత్తం పట్టుదలతో పోరాటం సాగించటానికీ, ప్రగతిశీల శక్తులన్నింటితో అర్థవంతమైన చర్చలను జరపవలసిన సమయం కాంగ్రెసుకు ఆసన్నమైందని ఆయన అన్నారు.

దేశంలో పెట్టుబడిదారులు, వ్యాపారస్తులు దాచిపెట్టిన గుప్తధనాన్ని బయటికి లాగటానికి పెద్దనోట్లను చలామణీనుండి తొలగించాలని ఆయన సూచించారు.

ప్రజాస్వామ్య సోషలిస్టు స్థాపనకు పార్టీ చాలా చర్యలు తీసుకొన్నప్పటికీ, ఇతర కార్యక్రమాలను సాధ్యమైనంత త్వరలో అమలు పెట్టేందుకు చాలా చర్యలు తీసుకోవలసి వున్నదని ఆయన అన్నారు.

బిహారీ లక్రా విమర్శ

బీహారుకు చెందిన ప్రతినిధి శ్రీ బిహారీ లక్రా గిరిజనుల సమస్యలపై మాట్లాడుతూ గిరిజనుల భూములను ఆక్రమించినపుడు ఎవరూ నిరసన తెలియజేయలేదనీ. ఇపుడు భూస్వాముల భూములను, భూమి కొరకు తహతహలాడే పేద కర్షకులు ఆక్రమిస్తున్న సమయంలో, స్వార్థపరులు శాంతిభద్రతల బూచిలేవనెత్తుతున్నారని విమర్శించారు.

ఐ. రా. స. లో ఫిజీకి సభ్యత్వం

ఐ రా స, అక్టోబరు 13

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఫిజీ దేశాన్ని, ఐక్యరాజ్య సమితిలోని 127వ సభ్య దేశంగా నేడు ఐ రా స జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

ఎ.యస్.సి. కాంట్రాక్టర్లుగా రిజిస్ట్రేషన్

ట్రిముల్‌ఘెరి గోల్కొండ, మొహమ్మదాబాద్ బీదర్ మరియు సూర్యలంక బాపట్ల తాలూకాల లోని డిఫెన్స్ సర్వీసులకు తాజామాంసము, కోళ్లు, తాజా చేపలు, తాజాకూరగాయలు, తాజాపళ్లు, తాజాబంగాళా దుంపలు, నీరుల్లి, వెల్లుల్లి, సోడా నీరు, జిస్ (M M) తాజాగ్రుడ్లు కాల్చినరొట్టె, సామాన్యమైన బొగ్గు, కాల్చినసున్నం, వంట చెరుకు అద్దెకు తీసుకున్న వాహనాల ద్వారా సరఫరా చేయుటకు అనుమతి పొందిన ఎ. యస్. సి. కాంట్రాక్టర్లుగా రిజిస్ట్రేషన్ పొందుటకు కాంట్రాక్టు వ్యాపారములో అభిలాషగల నమ్మకమైన వ్యక్తుల నుండి/ సంస్థల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి ఈ క్రింది వివరాలు తెలుపుతూ దరఖాస్తులు డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సప్లయిస్ అండ్ ట్రాన్స్‌పోర్ట్, హెడ్‌క్వార్టర్స్, ఆంధ్ర(INDEP) సబ్‌ఏరియా, సికింద్రాబాదు. 10 వారికి వెంటనే చేరునట్లు పంపాలి.

(a) దరఖాస్తుదారుని పేరు పూర్తి అడ్రసు
(b) రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు అభిలాష గల వస్తువులు మరియు స్టేషన్లు.
(c) గత అనుభవము.
(d) ఇదివరకే పన్ను విధింపబడిందా మరియు ఇన్‌కంటాక్సు కడుతున్నారా?

దరఖాస్తుదారులు [illegible] వారి ఆర్థికస్తోమతు వివరాలు మరియు లోగడ ఖచ్చితంగా కట్టినట్లు చూపే ఇన్‌కంటాక్సు సర్టిఫికేట్ చూపించగలిగి వుండాలి.

కాంట్రాక్టులు మామూలుగా ఈ క్రింది విధంగా ఉండును.

(a) అర్ధ సంవత్సరం: ఎప్పు, తాజా కూరగాయాలు, మరియు నీరుల్లి/ వెల్లుల్లి లాంటి అన్ని సీజనల్ అయిటములు
(b) సంవత్సరానికి: పైన (a) లో పేర్కొన్నవితప్ప మిగిలిన అయిటములన్నీ.

ఇతర వివరాలు ఏవైనా పై ఆఫీసరు వద్దనుండి పొందవచ్చును.

davp 683 (644) 170

శ్రీ డాంగే లేఖకు చంద్రశేఖర్ సమాధానం

రాజేంద్రనగర్, అక్టోబరు 13

ప్రస్తుత సమయంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులకు, కాంగ్రెసుకు మధ్య పొత్తు సాధ్యంకాదని కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ డాంగే యంగ్‌టర్క్‌లకు రాసిన లేఖ అప్రస్తుతమూ దురదృష్టకరమైనదని యంగ్‌టర్క్‌ల నాయకుడు శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ పేర్కొన్నారు.

ప్రభుత్వ విధానాల్లో మౌలికమైన మార్పురానిదే శ్రామిక వర్గ, రైతు సంఘటనలలో కాంగ్రెస్‌తో పొత్తు సాధ్యం కాదని శ్రీ చంద్రశేఖర్‌కు రాసిన లేఖలో శ్రీ డాంగే పేర్కొన్న విషయం పాఠకులకు విదితమే.

శ్రీ డాంగే లేఖకు సమాధానమిస్తూ ప్రస్తుత రాజకీయాలు అభివృద్ధి నిరోధకుల ముఠాకు వ్యతిరేకంగా పోరాడేందుకు సోషలిస్టు శక్తుల ఐక్యత, సహకారం కావాలని యంగ్‌టర్క్‌లు పేర్కొనటమంటే, అది కేవలం శ్రీ డాంగే, లేక ఆయన పార్టీని ప్రత్యేకించి చెప్పినట్లు కాదని అన్నారు. రాజకీయపార్టీలతో సంబంధంవున్న వ్యక్తులకు, సంబంధం లేని వ్యక్తులకు అందరికీ కలిపి ఇచ్చిన పిలుపు మాత్రమే అది - అని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

ప్రస్తుతం మితవాద అభివృద్ధి నిరోధక శక్తులనుండి ఏర్పడిన సవాలును ఎదుర్కొనేందుకు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన శక్తులు కలిసి నిలబడతాయని మేము ఆశిస్తాం.

మితవాద అభివృద్ధి నిరోధక ముఠా ధోరణులను ఖండించాలని మనం భావిస్తున్నప్పుడు, అటువంటి ప్రకటన అనవసరమైన దురభిప్రాయాలను కలిగిస్తుందన్నారు.

నవ్వు పుట్టించే ఆర్థిక తీర్మానం

— శ్రీ విభూతిమిశ్రా విమర్శ

రాజేంద్రనగర్, అక్టోబరు 13

ఐదు సంవత్సరాల్లోగా, ప్రతి కుటుంబానికి, నెలకు కనీసం రు. 100 సంపాదించే స్తోమత కల్పిస్తామని ఆర్థిక తీర్మానంలో గల అంశం, తనకు నవ్వు పుట్టిస్తున్నదని బీహారుకు చెందిన శ్రీ విభూతిమిశ్రా నేడు ఆర్థిక రాజకీయ తీర్మానాన్ని ఎ. ఐ. సి. సి. సమావేశంలో నిశితంగా విమర్శించారు.

మన దేశంలోని ప్రతి కుటుంబం ఇప్పుడు నెలకు రు. 100 లు సంపాదించ గలుగుతున్నదని ఆయన అన్నారు.

వ్యక్తి సంపాదనపై పరిమితి విధించాలనే సవరణను ప్రతిపాదిస్తూ ఇది జరగనంతవరకు ఆర్థిక వ్యత్యాసాలు తగ్గే అవకాశాలేవుండవని ఆయన అన్నారు.

గ్రామీణ ఆస్తులు, పట్టణాల ఆస్తులపై పరిమితి విధింపు సందర్భంగా వాటిని వేరు వేరుగా చూపటం అర్థరహితమనీ, తమ సవరణ ఆమోదించినచో దేశంలోని చెడులన్నీ తొలగిపోగలవని ఆయన అన్నారు.

నాయకులు చెప్పేదొకటి, చేసేదొకటి అనే వాస్తవాన్ని ప్రజలు బాగా గుర్తించారని అన్నారు.

మంత్రులు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులు అనుభవిస్తున్న భోగభాగ్యాలు ఆర్థిక సమానత్వానికి ఉదాహరణలు కావని ఆయన అన్నారు. ఈ వ్యత్యాసాలను తొలగించనిదే దేశంలో సోషలిజం రాదని ఆయన అన్నారు.

సమాజంలో అణగద్రొక్కబడ్డ వర్గాల సంక్షేమానికి సత్వరంగా చర్యలు తీసుకోని పక్షంలో దేశమంతటా నక్సలైటు ఉద్యమం వ్యాపించగలదని ఆయన హెచ్చరించారు.

సీతారామ కేసరి

మంత్రులు తమ హోదాను కాపాడుకునేందుకు మూర్ఖంగా పెంచుతున్న ఖర్చును తగ్గించి, మనది సోషలిస్టుపార్టీ అనే వ్యక్తిత్వాన్ని కాపాడాలని శ్రీ సీతారామ కేసరి అన్నారు.

గుత్త సంస్థల ప్రమాదం

ప్రజాస్వామ్యం, సోషలిజానికి వాస్తవమైన ప్రమాదం పెట్టుబడిదారుల చేతుల్లో గల గుత్తసంస్థల నుండి వున్నదని శ్రీ ఆర్. కె. సిన్హా (యు. పి.) అన్నారు.

రాజ్యాంగం అనే గొడుగు క్రింద అభివృద్ధి నిరోధక శక్తులు ఆశ్రయం తీసుకుంటున్నాయనీ, రాజ్యాంగానికి ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఈ శక్తులు నోరు నెత్తిన పెట్టుకొని అరుస్తున్నాయనీ. రాజ్యాంగంఅర్థం ప్రజలకు సేవ చేయటమనే విషయాన్ని ఈ శక్తులు కావాలని దాటవేస్తున్నాయని శ్రీ భగారియా (యు. పి.) అన్నారు.

శ్రీ పాండే

మార్క్సిస్టుపార్టీ, నక్సలైట్ పార్టీ, మతతత్వపార్టీలు, దేశానికి శత్రువులని తీర్మానంలో స్పష్టంగా వుండాలని బొంబాయికి చెందిన శ్రీ ఆర్. ఎస్. పాండే అన్నారు.

కాంగ్రెస్ భావిస్తున్న సోషలిజం అంటే ఏమిటో స్పష్టంగా నిర్వచించాలని శ్రీ రామసేవక్ యాదవ్ (బీహార్) అన్నారు. సోషలిజానికి వివిధ సోషలిస్టుపార్టీలు యిస్తున్న నిర్వచనంవల్ల గందరగోళంగా వుందనీ, అందువల్ల కాంగ్రెసుపార్టీ నిర్వచనం కూడా అవసరమని ఆయన అన్నారు. సోషలిస్టు సూత్రాలను కాంగ్రెస్ మంత్రులు పాటించకపోవటం విచారకరమని ఆయన అన్నారు.

దున్నేవాడికే భూమిఅనే సూత్రం పాటించాలని కొందరు సభ్యులు సూచించారు. ఆర్థిక తీర్మానాన్ని పూర్తిగా సవరించాలని మరికొందరు అన్నారు.

దుర్గకు నరబలి

రాజస్థాన్ లో

జైపూర్, అక్టోబరు 13

అక్టోబరు 8 వ తేదీన (నవరాత్రి) బికనీర్ వద్ద వున్న దుర్గగుడిలో ఒక వ్యక్తిని బలి ఇచ్చిన ఉదంతం నేడిక్కడికి తెలియవచ్చింది.

ఈ దుర్ఘటన విషయమై ప్రత్యేక రిపోర్టును అందచేయవలసిందిగా హోం కమిషనర్ శ్రీ ఖురానా, పోలీసుఅధికారులను కోరారు.

బలి ఇవ్వబడిన వ్యక్తి పేరు మంగ్లారాం వ్యాస్ అని. అతడి వయస్సు 21 సంవత్సరాలు అని, ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడని పోలీసు రిపోర్టులు తెలిపాయి.

బలి ఇవ్వబడిన ఆ యువకుని మెడపైన 7 అంగుళాల వెడల్పు, 2 అంగుళాల లోతుగల గాయం వుంది. గాయం నుంచి వెలువడిన రక్తాన్ని ఒక పాత్రలోకి తీసుకుని కాళికా దేవతకు అర్పించినట్లు అక్కడ వున్న గుర్తులనుబట్టి తెలుస్తున్నది. కాళికా విగ్రహం ప్రక్కన రక్తం మరకలు ఉన్నాయి.

శివసేనకు శశిభూషణ్ హెచ్చరిక

బొంబాయి, అక్టోబరు 13

బొంబాయిలోని పరేల్ ప్రాంతంలో శివసేన సాగిస్తున్న దుండగ కృత్యాలను వెంటనే ఆపుచేయకపోతే, ఆ దుండగ శక్తులను ఎదుర్కొనడానికి బయట నుంచి మా బలాన్ని తీసుకొచ్చి పోరాడగలమని సోషలిస్టు ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ అధ్యక్షుడు శ్రీ శశిభూషణ్ (కాంగ్రెసు. యం. పి.) నేడిక్కడ హెచ్చరించారు.

పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

పరేల్ నియోజకవర్గంలో పోటీచేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థిని శ్రీమతి సరోజినీ దేశాయ్‌ని బలపరుస్తూ శ్రీ శశిభూషణ్ గత నాలుగు రోజులుగా ఈ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు.

మా బలం అంటే అర్థం, ఫాసిస్టుశక్తులను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్న తమ పార్టీ వలంటీర్లు అని ఆయన వివరించారు.

అవసరమైతే మా వాలంటీర్లు సత్యాగ్రహం చేయడానికికూడా సంసిద్ధులుగా ఉంటారని శ్రీ శశిభూషణ్ తెలియచేశారు.

శివసేన సాగిస్తున్న హింసాయుత చర్యలను ఖండిస్తూ జరగబోయే ఎన్నికల్లో ప్రజాతంత్రశక్తుల విజయానికి పి. యస్. పి. లాంటి పార్టీలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులసమావేశం

పాట్నా, అక్టోబరు 13

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు రేపు ఇక్కడ సంస్థా నిర్మాణ సమస్యల గూర్చి చర్చించడానికి సమావేశమవుతారు.

ఈ సమావేశంలో పార్టీకి అన్ని స్థాయిలలో జరిగే ఎన్నికల గూర్చి చర్చిస్తారని తెలుస్తున్నది.

హంగరీ రాజధాని బుడాపెస్టులో ఇటీవల రవీంద్రనాథ్ టాగూర్ విగ్రహానికి రాష్ట్రపతి గిరి పుష్పాంజలి ఘటించారు.

ప్రగతిశీల, వామపక్ష శక్తులతో పొత్తు

అవసరమని శ్రీ భగవత్ ఝా ఆజాద్ ప్రతిపాదన

రాజేంద్రనగర్, అక్టోబరు 13

అభివృద్ధి నిరోధకులు, అతివాద దుందుడుకు శక్తులను ఎదుర్కొనేందుకు వామపక్ష, ప్రగతిశీల శక్తులతో పొత్తు అవసరమని రాజకీయ తీర్మానానికి కేంద్ర కార్మికశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్‌ఝా ఆజాద్ సవరణను ప్రతిపాదించారు.

నిన్న కాంగ్రెస్ కార్యవర్గం ఈ సవరణను అంగీకరించని విషయం పాఠకులకు విదితమే.

కాంగ్రెస్ ఆమోదించిన సమూలమార్పులు గల ఆర్థిక కార్యక్రమం అమలు పరచటానికి ఇటువంటి పొత్తు అవసరమని ఇటువంటి పొత్తు, కొత్త పరిణామం ఏమీ కాదని ఆయన అన్నారు.

అధికారాన్ని కైవసం చేసుకునేందుకు అభివృద్ధి నిరోధకులు చేసిన ప్రయత్నాలను బీహార్, కేరళ రాష్ట్రంలో వామపక్ష, ప్రగతిశీల శక్తుల సహకారంతో కాంగ్రెస్ త్రిప్పికొట్టిందని ఇపుడు ఉత్తరప్రదేశ్‌లో అదే జరుగుతున్నదని ఆయన అన్నారు.

పార్టీ తలపెట్టిన సోషలిస్టు లక్ష్యాన్ని త్వరగా చేరుకునేందుకు ఆదాయాలు, భూమిపై పరిమితి విధించాలి. పార్టీలో అభివృద్ధి నిరోధకులు వున్నందువల్ల లోగడ ఇది సాధ్యపడలేదు. ఈ సంస్కరణలను యిప్పుడు ఏమాత్రం ఆపలేము, అని ఆయన స్పష్టపరిచారు.

గాంధీజీపేరుతో సిండికేట్ అన్ని ప్రగతిశీల చర్యలను అడ్డుకొంటున్నది. ధనవంతులు సమాజం విశ్వాసాన్ని కోల్పోయిన పక్షంలో, వారి సంపదను స్వాధీనం చేసుకునే హక్కు ప్రజలకు వుంటుందని గాంధీజీ చెప్పారు. సాంఘిక ప్రయోజనాల కొరకు మెహర్బానీగా ధనవంతులనుండి కానుకలను పొందటం ఒక నేరమని కూడా చెప్పారు అని శ్రీ ఆజాద్ వివరించారు.

శ్రీ భగత్

పార్టీ చీలిపోయిన అనంతరం రెండు సవాళ్లు నెదుర్కొంటున్నది. ఒకటి అతివాద దుందుడుకుతనం, రెండవది సమీకృతమౌతున్న మితవాదుల ప్రమాదం. ఈరెంటిని తుదముట్టించాలని మంత్రి శ్రీ భగత్ అన్నారు.

సోషలిస్టు సమాజ స్థాపనకు అనుగుణంగా పార్టీ వ్యవస్థను సమూలంగా మార్చివేయాలని శ్రీ మాలవ్యా చేసిన సూచనను శ్రీభగత్ బలపరిచారు.

కమ్యూనిస్టుపార్టీ, ఇతర వామపక్ష పార్టీల సహకారంతో కేరళలో కాంగ్రెస్ సాధించిన ఫలితాలను ప్రస్తావిస్తూ, మితవాద పార్టీల కేంద్రీకరణను త్రిప్పికొట్టేందుకు వామపక్షశక్తుల రాజకీయ విభజనకు పార్టీ పనిచేయాలని, కేరళకు చెందిన యువజన నాయకుడు శ్రీ వి. రవి సవరణ ప్రతిపాదించారు.

జాతీయ ఇంధన విధానం కల్పనకై ఉన్నత కమిటీ

న్యూఢిల్లీ, అక్టోబరు 13

జాతీయ ఇంధన విధానాన్ని రూపొందించేందుకుగాను ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు నేడు ప్రభుత్వం ప్రకటించింది.

15 మంది సభ్యులువుండే ఈ ఉన్నతస్థాయి కమిటీకి ప్రణాళికాసంఘంసభ్యుడు శ్రీ వెంకటరామన్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

ఈ కమిటీ, ప్రస్తుతం వినియోగిస్తున్న ఇంధనం వనరులను స్వభావాన్ని పరిశీలించి, సంవత్సరంలోగా తన నివేదిక సమర్పిస్తుంది.

ప్రస్తుతం దేశంలోని ఇంధనం వనరులను పసతీ విధానం, ఉత్పత్తి విధానాలపై కూడా ఈ కమిటీ సర్వే జరుపుతుంది.

ఇంధనం వనరులను, పూర్తిగా వినియోగించేందుకు తీసుకోవలసిన చర్యలను గూర్చి, ఎంపికీ విధానం గూర్చి ఈ కమిటీ సరియైన సూచన అందచేస్తుంది.

దేశంలో ఇంధనం వనరులు చాలినన్ని మాత్రమే వున్నాయి కానీ, మరీ ఎక్కువగా లేవని 1965లో ఏర్పాటైన ఎనర్జీ సర్వే కమిటీ తన నివేదికలో వెల్లడించింది.

యస్.వి.డి. నాయకుల ఆశాభావం

లక్నో, అక్టోబరు 13

సంయుక్త విధాయక్ దళ్‌లోని 6 పార్టీల నాయకులు నేడు గవర్నర్ శ్రీ గోపాలరెడ్డితో గంటసేపు చర్చలు జరిపిన అనంతరం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గాను శ్రీ టి. ఎన్. సింగ్‌ను గవర్నర్ అతి త్వరలోనే ఆహ్వానిస్తారన్న ఆశాభావాన్ని ఆ నాయకులు వ్యక్తం చేశారు.

గవర్నర్‌ను కలిసిన నాయకులలో సిండికేట్‌కు చెందిన నాయకులు శ్రీ కృష్ణేంద్ర రాయ్ కూడా వున్నారు.

ప్రస్తుతం యస్. వి. డి. కి వున్న మెజారిటీ ఎట్ల గవర్నర్ సంతృప్తి చెందారనీ సిండికేట్ లెజిస్లేచర్ పార్టీ నాయకులు శ్రీ కృష్ణేంద్రరాయ్ విలేకరులతో అన్నారు.

రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామం గూర్చి వివరిస్తూ, రాష్ట్ర గవర్నర్ శ్రీ రెడ్డి త్వరలోనే రాష్ట్రపతికి నివేదిక పంపుతారని ఆయన తెల్పారు.

యస్. వి. డి కి చెందిన శ్రీ చరణ్ సింగ్, శ్రీ సి. బి. గుప్తా, రాజ్‌నారాయణ్, మాధవ్‌ప్రసాద్, భానుప్రతాప్‌సింగ్ ప్రభృతులు ఈరోజు సాయంత్రం 4.30 గంటలకు గవర్నర్‌ను కలిశారు.

కెనడాతో

చైనా దౌత్య సంబంధాలు: తైపే తెగతెంపులు

హాంగ్‌కాంగ్, అక్టోబరు 13

కెనడాతో చైనా దౌత్యస్థాయి సంబంధాలను ఏర్పరచుకున్నట్లు నేడిక్కడ చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

కెనడాతో సంబంధాలను తెగతెంపులు చేసుకోవడానికి నిర్ణయించామని నేడిచ్చట తైవాన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఉభయ దేశాలమధ్య దౌత్యస్థాయి సంబంధాలను ఏర్పాటు చేయడానికి తాము అంగీకరించామని చైనా, కెనడా దేశాలు ప్రకటించిన వెంటనే, కొమింటాంగ్ చైనా ప్రభుత్వం పై విధంగా ప్రకటించింది. చైనా ప్రభుత్వాన్ని చైనాప్రజల ఏకైక న్యాయమైన ప్రభుత్వంగా కెనడా ప్రభుత్వం గుర్తిస్తున్నదని, మరో చైనా (తైవాన్) ఉనికిని దేనినీ తాము గుర్తించడంలేదని సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

పంజాబులో పట్టణ ఆస్తులపై పరిమితి

పరిశీలనకు కమిటీ ఏర్పాటు

చండీఘర్, అక్టోబరు 13

పట్టణ ఆస్తులపై పరిమితి విధించే అవకాశాలను పరిశీలించేందుకు పంజాబ్ ప్రభుత్వం ఉన్నతాధికార కమిటీని నియమించిందని రాష్ట్రఆర్థికమంత్రి శ్రీ బల్వంత్ సింగ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలియచేశారు.

పట్టణ ఆస్తుల పరిమితిపై కేంద్రప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిందనీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల మధ్య వ్యత్యాసాలను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన స్వంత చర్య తీసుకోవాలని భావిస్తున్నదని శ్రీ బల్వంత్‌సింగ్ అన్నారు.

ఉన్నతాధికార కమిటీలో దిగువ సభ్యులు రెవెన్యూశాఖ కమిషనరు, ఆర్థికశాఖ కమిషనర్ (పన్నుల విభాగం) న్యాయశాఖ కార్యదర్శి, మున్సిపల్‌శాఖ డైరెక్టర్, కార్యదర్శి సభ్యులుగా వుండే ఈ కమిటీకి ఒక నెల రోజులలో నివేదిక అందించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

కమిటీ తన నివేదికను సమర్పించిన తర్వాత శాసనాన్ని చేసే విషయమై మంత్రివర్గం నిర్ణయం చేస్తుందని తెలియచేశారు.

విదేశీ యాత్రికులకు మరికొన్ని హోటళ్లు

హైదరాబాదు, అక్టోబరు 13

వచ్చే శనివారంనుంచి మూడురోజుల పాటు మదురైలో రాష్ట్ర వినోదయాత్రశాఖ మంత్రుల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో అనేక ఇతర సమస్యలతో బాటు విదేశాలనుంచి వచ్చే యాత్రికులకు మరికొన్నిహోటళ్లు నిర్మించే సమస్యను కూడా చర్చిస్తారు.

ఆంధ్రప్రదేశ్ వినోదయాత్రలశాఖ మంత్రి శ్రీమతి రోడామిస్త్రీ విలేకరులతో మాట్లాడుతూ, విదేశీ యాత్రికులకోసం రాష్ట్రంలో కనీసం మరో ఐదు హోటళ్ళ నిర్మాణం అవసరమనీ, అలాంటి హోటళ్ళు నిర్మించేవారికి ప్రభుత్వం సహాయం అందచేస్తుందనీ ఆమె చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలో వినోదయాత్రికుల కొరకు 9,600 గదులున్నాయని, మరో 5,600 గదులు ఎక్కువ చెయ్యడం జరుగుతుందని ఆమె చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ అభిమాని హత్య

కలకత్తా, అక్టోబరు 13

కమ్యూనిస్టుపార్టీ అభిమాని శ్రీ నాజిల్ దీని నిన్న బారానగర్‌లో బాంబు పేల్చి చంపినట్టు తెలుస్తున్నది.

స్థానిక మార్క్సిస్టుపార్టీ ఆఫీసు ముందు నుంచి నాజిల్ దీని వస్తుండగా మార్క్సిస్టుపార్టీ సానుభూతిపరులని చెప్పబడుతున్నవారు. బాంబులతో దాడి చేసినట్టు పోలీసులు వెల్లడించారు. నాజిల్ దీని హాస్పిటల్‌కు తీసుకెళ్ళారు. అక్కడ అతను మరణించాడు.

ఈ సందర్భంగా పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. ఇదే సమయంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలలో అర్ధరాత్రి దాడి చేసి మరో ముగ్గురు నక్సలైట్లనుకూడా అరెస్టు చేశారు. అరెస్టు కాబడిన నక్సలైట్లకు అక్టోబరు 2 న జరిగిన పోలీసు కానిస్టేబుల్ హత్యతో సంబంధముందని అనుమానిస్తున్నారు.

లక్నో, అక్టోబరు 13

చక్కెర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనేందుకూ, ప్రత్యేకంగా పరిశోధన కార్యక్రమాన్ని అంచనా వేసేందుకూ చెరకు ఉత్పత్తిదారులు, మిలు యజమానులు, శాస్త్రవేత్తల సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది. ఈ సమావేశం 3 రోజులపాటు కొనసాగుతుంది.

పాక్ కు అమెరికా ఆయుధ సప్లైపై

ఐ. రా. స. లో భారత్ విమర్శ

ఐ. రా. స, అక్టోబరు 13

పాకిస్తాన్‌కు ఆయుధాల అమ్మకాన్ని కొనసాగిస్తున్న అమెరికా వైఖరిని నేడు ఐ. రా. స. లో భారత్ తీవ్రంగా ఖండించింది.

అంతర్జాతీయ భద్రతను పటిష్ఠం చేసే విషయమై జరిగిన జనరల్ అసెంబ్లీలో జరిగిన చర్చలో పాల్గొంటూ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ అమెరికా వైఖరిని ఖండించారు.

దక్షిణాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న ఈ తరుణంలో, పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయడానికి అమెరికా నిర్ణయించడం అత్యంత విచారకరమని, శ్రీ సింగ్ అన్నారు.

బాంబర్లను, జెట్ విమానాలను, ఇంకా తదితర యుద్ధ పరికరాలను భారత్ ఉపఖండంలోనికి జొప్పించాలని అమెరికా ప్రభుత్వం తలపెట్టడం నిజంగా చాలా విచారకరమైన విషయమని ఆయన అన్నారు.

పన్నులు వసూలు పూర్తి

రామచంద్రపురం, అక్టోబరు 15

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా పసలపూడి పంచాయతి పన్నులు 1970-71 సంవత్సరంలో నూరు శాతం వసూలు అయినవి. ఈ వసూళ్ళు సెప్టెంబరు 30 వ తేదీ నాటికి పూర్తయినవి.

తలనొప్పా?
AMRUTANJAN
Pain Balm
Amrutanjan Ltd.

అమృతాంజనం

చప్పున పోగొడుతుంది!

తలనొప్పి, జలుబులు, బెణుకులు, కండరాలనొప్పి— వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 76 సంవత్సరాలకుపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

జమ్మీవారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

పిల్లల లివర్ వ్యాధులకు ఆధార పడదగినది
జమ్మీవారి లివర్ క్యూర్
సింపుల్ లివర్‌క్యూర్ బిళ్ళలు - కాంప్లెక్స్ లివర్‌క్యూర్ బిళ్ళలు - కాంప్లెక్స్ ఫర్టీ లివర్‌క్యూర్ బిళ్ళల రూపంలో లభించును - పిల్లల లివర్ వ్యాధులకు ఇన్‌ఫెక్టివ్ హెపెటైటిస్ లివర్ వ్యాధులకు బాలత్వరగా పనిచేస్తుంది,
దయచేసి వివరములకు వ్రాయండి:
సోల్ కన్సెషనైర్స్: మెస్సర్స్. జమ్మి వెంకట రమణయ్య అండ్ సన్స్,
1-8-522/18-ఏ చిక్కడపల్లి (స్వరాజ్య హోటల్ వెనుక),
ముషీరాబాద్ (P.o.), హైదరాబాద్-20. (ఆం.ప్ర.)

ఉపయోగించండి: జమ్మీవారి "మిల్క్ ఆఫ్ మెగ్నీషియా"-ఆమ్లహారిణి. మరియు మృదు విరేచనకారి హా "" కోరింత దగ్గుకు, "న్యూట్రిటోన్" ఆకలి పుట్టించి, శక్తిని పెంపొందించు టానిక్.
తయారుచేయువారు: జమ్మీ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీ, మద్రాసు - 26.



బ్రహ్మాండమైన దసరా-దీపావళి బహుమానం

మైసూరు రాష్ట్రం లాటరీ

త్వరపడండి!

మీ అదృష్టం బయటపడే రోజుకు వేచి వుండండి

మొదటి గొప్ప బహుమానం
రు. 10 లక్షలు
(అన్ని సీరిస్‌కు కలిపి)

రెండవ గొప్ప బహుమానం
రు. 5 లక్షలు
(అన్ని సీరిస్‌కు కలిపి)

వేలాది ఇతర బహుమతులు, ఎక్కడాలేని కన్సొలేషన్ బహుమతులు

1 మొదటి బహుమానం రు. 1,00,000 లు ప్రతి ఒక్క సీరిస్‌కు
1 ద్వితీయ బహుమానం రు. 50,000 లు ప్రతి ఒక్క సీరిస్‌కు
1 తృతీయ బహుమానం రు. 10,000 లు ప్రతి ఒక్క సీరిస్‌కు
2 చతుర్థ బహుమానం రు. 5,000 లు ప్రతి ఒక్క సీరిస్‌కు
10 పంచమ బహుమానం రు. 1,000 లు ప్రతి ఒక్క సీరిస్‌కు
50 ఆరవ బహుమానం రు. 500 లు ప్రతి ఒక్క సీరిస్‌కు
1000 నవమ బహుమానం రు. 100 లు ప్రతి ఒక్క సీరిస్‌కు

ప్రతి ఒక్క టిక్కెట్టు
1 రూపాయి మాత్రమే

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,
(లాటరీ డివిజన్) 'హరినివాస్', 38, కన్నింగ్‌హామ్ రోడ్,
బెంగుళూరు-1-బి. టెలిఫోను : 26713

అక్టోబర్
18
ఆదివారం
మైసూరు లాటరీ
డ్రా తేదీ

mas/MSI/8077

ప్రపంచంలోకెల్లా అత్యాశ్చర్యకరమైన
ఇంట్లోనే సినిమా ఆనందాన్ని పొందండి
శృంగార, హాస్య, భయానక, వ్యంగ్య చిత్రాలను మీరు చూచి, ఇతరులకు చూపించి ఆనందించండి 6'×5' సైజు తెరపైన ఎలక్ట్రిక్ లైటు ద్వారా సహాయంతో ఎక్కడయినా ప్రదర్శించవచ్చు. ఇంటిలోపలనే ప్రదర్శించి బంధుమిత్రులను ఆనందపరిచేలా చేయవచ్చు. స్పెషల్ ప్రొజెక్టర్ వెల రూ. 45/- దీనితో 100 అడుగుల ఫిలిమ్ స్పూలు, ఫిలిముల జాబితా ఉచితం. పోస్టేజి, ప్యాకింగ్ ఖర్చులు రూ. 4-50 ప్రత్యేకం. ఇంకా అదనపు ఫిలిమ్ కావలెను 100 అడుగులు వెల రూ. 10/- వ్రాయండి. అర్జెంటుగా AMERICAN HOME CINEMA, CHITLA GATE CHAWRI BAZAR DELHI 6

చైనాలో సోవియట్ కొత్త రాయబారి

మాస్కో, అక్టోబరు 13

చైనాలో కొత్తగా నియమింపబడిన సోవియట్ రాయబారి వాసిలీతొలిస్తికోవ్ నేడు తమ నియామక పత్రాలను పెకింగ్‌లో సమర్పించారని నేడు టాస్ ప్రకటించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులూ, వైస్ చైర్మన్ అయిన టుంగ్‌పి-వూకు, సోవియట్ రాయబారి తమ నియామక పత్రాలను అందచేశారు.

దక్షిణాఫ్రికాకు

ఆయుధాల అమ్మకంపై ఐ. రా. స. ఆంక్షలు

సభ్యదేశాలు పాటించాలని ఆదేశం

ఐ. రా. స, అక్టోబరు 14

దక్షిణాఫ్రికాకు ఆయుధాలు అమ్మరాదని ఐ.రా.స. సర్వ ప్రతినిధి సభ, తన సభ్య దేశాలను ఆదేశించింది.

దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరాలపై ఆంక్షవిధిస్తూ భద్రతా సంఘం చేసిన సిఫారసులను అమలుజరపడానికి సత్వరచర్యలు గైకొనాలని - ఐ. రా. స సభ్యులందరికీ పిలుపునిచ్చే తీర్మానాన్ని ఐ. రా. స సర్వ ప్రతినిధి సభ నిన్న ఆమోదించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 99 దేశాలు, వ్యతిరేకంగా రెండు దేశాలు ఓటు చేశాయి.

ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేసిన దేశాలు దక్షిణాఫ్రికా, పోర్చుగల్ మాత్రమే. బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలతోసహా 9 దేశాలు ఓటింగుకు గైరుహాజరైనాయి.

ఈ తీర్మానాన్ని గత వారంలోనే ఐరాస ప్రత్యేక రాజకీయ కమిటీ ఆమోదించింది. రాజకీయ కమిటీలో ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేసిన మలావీ ఈ పర్యాయం ఓటింగ్‌కు గైరుహాజరైంది.

ఈతీర్మానంపై ఓటింగ్‌కు గైరుహాజరైన దేశాలు తమ బాధ్యతలను నిర్లక్ష్యం చేసినట్లుగనూ, ఓటింగ్‌కు అనుకూలంగాఉన్న దేశాలు మానవతావాదానికిఓటుచేసినట్లుగాను ఆఫ్రికా దేశాలు పరిగణిస్తాయని ఐ. రా. స. ప్రత్యేక రాజకీయ కమిటీ చైర్మన్, సోమాలియా ప్రతినిధి అయిన అబ్దుల్ రహీమ్ అబ్బీఫారా హెచ్చరించినప్పటికీ, గతవారంలో రాజకీయ కమిటీ సమావేశంలో ఓటింగ్‌కు గైరుహాజరైన దేశాలు తిరిగి నేడు సైతం గైరుహాజరైనాయి.

మధ్యప్రదేశ్ వార్షిక ప్రణాళిక ఆమోదం

భోపాల్, అక్టోబరు 13

1971-72 సంవత్సరానికి 84 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళికను ప్రణాళికా సంఘం ఆమోదించింది.

ఈ సంవత్సరం రాష్ట్ర వార్షిక ప్రణాళిక 78 కోట్ల రూపాయలు, ఇది గత సంవత్సరం కన్నా 19 కోట్ల రూపాయలు హెచ్చు.

మధ్యప్రదేశ్‌లో 4వ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి 382 కోట్ల రూపాయల నుంచి 450 కోట్ల రూపాయలకు పెరిగింది.

ప్రజాస్వామ్యం పరివర్తన దశలో మిశ్రమ ప్రభుత్వాలు

ఉప రాష్ట్రపతి వివరణ

సిమ్లా, అక్టోబరు 13

భారతదేశంలో ప్రజాస్వామ్యం పరివర్తన దశలో వున్నప్పుడు, మిశ్రమ ప్రభుత్వాలు ఇక అవసరమని ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్ పాఠక్ నేడిక్కడ అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం వివిధ వైరుధ్యాలతో కూడుకుని వున్నదన్నారు

అనేక పార్టీలున్న వ్యవస్థనుండి రెండు పార్టీల వ్యవస్థగా మారేందుకు క్రమంలో మిశ్రమ ప్రభుత్వాలు ఒక సహజ సిద్ధమైన చర్యగా వుంటుందని శ్రీ పాఠక్ పేర్కొన్నారు.

"భారతదేశంలోని మిశ్రమ ప్రభుత్వాలు, వాటి సమస్యలు - అవకాశాలు" అన్న అంశంపై వారంరోజులపాటు జరిగే గోష్ఠిని శ్రీ పాఠక్ ప్రారంభించారు.

కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించుకుని, చిత్తశుద్ధితో అమలు పరిచినట్లయితే మిశ్రమ ప్రభుత్వం విచ్ఛిన్నాన్ని కొంతమేరకు తగ్గించవచ్చునని అన్నారు. పటిష్టవంతమైన సమన్వయ కమిటీ ద్వారా కార్యక్రమాన్ని అమలుపరిచినట్లయితే పార్టీలమధ్య వైషమ్యాలను తగ్గించవచ్చని సూచించారు. మిశ్రమ ప్రభుత్వాల సుస్థిరత అందులో వుండే వ్యక్తుల విజ్ఞతపై ఆధారపడి వుంటుందని పేర్కొన్నారు.

పార్టీల పిరాయింపు పట్ల విచారాన్ని వ్యక్తంచేస్తూ, అవి ప్రజాజీవితాన్ని కలుషితం చేసి, రాజకీయ అస్థిరత్వానికి దారి తీస్తుందని అన్నారు.

గోష్ఠికి అధ్యక్షత వహించిన పంజాబ్ గవర్నరు శ్రీ పావతే మాట్లాడుతూ [illegible] కేంద్రములోకాని, రాష్ట్రాలలోకాని మిశ్రమ ప్రభుత్వాలు [illegible] అన్నారు.

రాజకీయ, సామాజిక జీవితంలో యింకా ఫ్యూడల్ వ్యవస్థ ప్రభావం వున్నందువల్ల సిద్ధాంతాలు, విధానాలకన్నా వ్యక్తుల ప్రాధాన్యత యివ్వటం జరుగుతున్నదని పేర్కొన్నారు.

"క్యూబాలో సోవియట్ స్థావరాన్ని నిర్మించలేదు"

టాస్ వార్తా సంస్థ స్పష్టీకరణ

మాస్కో, అక్టోబరు 14

క్యూబాలో సైనిక స్థావరాన్ని నిర్మించలేదని, ఇకముందు నిర్మించేదిలేదని సోవియట్ యూనియన్ స్పష్టం చేసింది.

1962 లో కరీబియన్ సంక్షోభకాలంలో సోవియట్ - అమెరికాల మధ్య వచ్చిన అవగాహనకు సోవియట్ యూనియన్ కట్టుబడి వుంటుందని టాస్ వార్తాసంస్థ విడుదల చేసిన ప్రకటన స్పష్టీకరించింది.

"1962 అవగాహనకు సోవియట్ యూనియన్ స్థిరంగా కట్టుబడివుంది. భవిష్యత్‌లో సైతం కట్టుబడి ఉంటుంది. ఈ అవగాహనకు అమెరికా సైతం కట్టుబడివుంటుందని భావిస్తూవుంది" అని టాస్ ప్రకటన పేర్కొన్నది.

ఈ అవగాహనను సోవియట్ యూనియన్ ఉల్లంఘిస్తున్నదన్న వార్తలు కేవలం కట్టు కథలు మాత్రమేనని ఈ ప్రకటన తెలిపింది.

క్యూబాలో సోవియట్ యూనియన్ తన అణుజలాంతర్గాములకోసం శాశ్వతనౌకాస్థావరాన్ని నిర్మిస్తూ వుందని, అమెరికా పత్రికలు ప్రచురించిన వార్తలను ఖండించడానికే సోవియట్ యూనియన్ ఈ ప్రకటన చేసినట్లుగా భావించబడుతూ వుంది.

అమెరికా పత్రికలో ప్రచురించిన తప్పుడు వార్తలను అమెరికా ప్రభుత్వం అధికారికంగా ప్రోత్సహించిందని టాస్ సూచించింది.

విదేశీ భూభాగాలపై సైనిక స్థావరాలకు సోవియట్ యూనియన్ వ్యతిరేకం. ఇలాంటి స్థావరాలు రద్దుకావాలని అది పిలుపునిచ్చింది. ఇది సోవియట్ విధానం - అని టాస్ స్పష్టం చేసింది.

ప్రపంచ సముద్రాలను ఉపయోగించుకొనడానికి, విదేశాల రేవుల్లో సాధికారికంగా ప్రవేశించడానికి, ఆయా దేశ ప్రభుత్వాల అనుమతితో వాణిజ్యం కోసం విదేశాల రేవులకు వెళ్ళడానికి సోవియట్ నౌకలకు హక్కు వున్నదని కూడా విదితం చేసింది.

అమెరికా రక్షణశాఖ ప్రకటన

సోవియట్ జలాంతర్గామి క్యూబాలోని సీన్‌ఫ్యూగోస్ రేవునువదలి వెళ్ళిందని దీనితో సోవియట్ ఆ రేవును మిస్సైల్స్ మోసుకు వెళ్ళే జలాంతర్గామి స్థావరంగా ఉపయోగించుకొనే అవకాశం తగ్గిందని అమెరికా రక్షణశాఖ నిన్న వాషింగ్టన్‌లో ప్రకటించింది

రష్యన్ ప్రొఫెసర్‌కు వీడ్కోలు

హైదరాబాద్, అక్టోబరు 14

ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని రష్యన్ ప్రొఫెసర్లకు స్థానిక ఇస్కస్ స్వాగతము, వీడ్కోలు సభ ఏర్పాటు చేసింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రష్యన్ భాషాచార్యులు ప్రొఫెసర్ వి. డి. బురాయ్ తిరిగితనదేశం వెళ్ళిపోతున్నారు. వీరిస్థానంలో పని చేయడానికి మరొకరు వచ్చారు. వీరు ఉభయుల గౌరవార్థం హిమాయత్‌నగర్‌లోని ఇస్కస్ కార్యాలయంలో రేపు సాయంత్రం 6.45 గంటలకు సభ జరుగుతుంది.

ఇస్కస్ ప్రతినిధివర్గంతో రేపు రష్యా వెళుతున్న స్థానిక ఇస్కస్ కార్యదర్శి శ్రీ మార్కండేయులకు కూడా వీడ్కోలు యివ్వబడుతుంది.

EDUCATIONAL
Account Test (Andhra Pradesh) for Special & Departmental Tests - Summaries - Previous years Questions / Answers Available
Prospectus Rs. Apply
ACCOUNT TEST INSTITUTE
Egmore, Madras-8.

ఆర్జించండి
5%
పన్నులేని వడ్డీని
7-సంవత్సరాల జాతీయ పొదుపు
సర్టిఫికెట్లు (2 మరియు 3 ఇష్యూలు)
పెట్టుబడికి అత్యుత్తమమైనవి. ఇందులో పన్ను లేని వడ్డీ 5% లభిస్తుంది. కాని మీరు అధిక ఆదాయపు తరగతికి చెందిన వారైతే (క్రింద చూపించిన ప్రకారం), మీకు ప్రాప్తించే వడ్డీ రేటు...

మీ ఆదాయము	మీకు లభించేది
రూ. 20,000	6.37%
రూ. 30,000	7.89%
రూ. 40,000	9.39%
రూ. 50,000	14.71%

వివరాలకై, మీ పోస్టు ఆఫీసును దర్శించండి.
జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ
davp 70/365

అందరి మన్ననలు పొందిన......
5వ వారం
మహావిష్ణుపిక్చర్స్
శ్రీదేవి
స్క్రీన్‌ప్లే,దర్శకత్వం:బి.యస్. నారాయణ
నిర్మాత: ఆర్.యస్. నారాయణ
ఆంధ్ర: కుమారస్వామి పిక్చర్స్
సీడెడ్: అనూరాధా పిక్చర్స్ (త్రూ) బలరామ్ అండ్ కో
నైజాం: నేషనల్ ఆర్ట్ పిక్చర్స్
SUVARNA

ICMA

నిజాన్ని అంగీకరిద్దాం...

ఎగుమతుల్లో
మనది
ఘోర వైఫల్యం

భారతదేశం సాలీనా రు. 2 లక్షల విలువగల సిగరెట్లను మాత్రమే ఎగుమతి చేస్తున్నది......ఇది నగ్నసత్యం....... రెండే రెండు లక్షల రూపాయలు !

ఏటా రు. 250 కోట్ల విలువగల సిగరెట్లను ఉత్పత్తిచేసే దేశపు ఎగుమతి సుమా....

ప్రపంచం మొత్తంమీద పొగాకు ఉత్పత్తిలో తృతీయ స్థానం ఆక్రమించిన దేశం ఎగుమతిసుమా !

ఇది మాకు బాధాకరమైన విషయం.

సిగరెట్ ఉత్పత్తిదార్లు ప్రజల్ని, ప్రభుత్వాన్ని, చివరికి తమనుతాము వంచించుకోరాదని నిర్ణయించుకోవాలి.

సిగరెట్ ఎగుమతులద్వారా ఆర్జించే అత్యల్ప మొత్తం - రు. 2 లక్షలను, ముడిపొగాకు ఎగుమతిద్వారా ఆర్జించిన రు. 35 కోట్లతో కలిపి మొత్తం రు. 35 కోట్లుపైగా విదేశీద్రవ్యం ఆర్జించుతున్నట్లు చెప్పుకోవటానికి అతి తెలివితేటల్తో ఉద్యమిస్తున్నాం.

ఇది పొరపాటు.........ముడి పొగాకు సాంప్రదాయంగా ఏనాటినుంచో ఎగుమతవుతున్న వస్తువు. దానిని సిగరెట్ పరిశ్రమ తన ఘనతగా చెప్పుకోరాదు.

సిగరెట్ల ఎగుమతులను పెంచుదాం.

ఇండియన్ సిగరెట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్.

విశాలాంధ్ర [illegible] విజయవాడ-4